Vol. VII
No. 5

1st August, 1959
(Saturday)

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers.

★

CONTENTS

	Pages
Business of the House	303—304
Papers laid on the Table of the House :	
Amendments to Andhra Pradesh General Sales Tax Rules, 1957 ...	304—305
Presentation of the Demands for Grants for excess expenditure for 1953-54 (Second Half Year) and 1954-55 relating to Andhra State .	305—307
Motion on Address by the Governor	307—405

Note :- * at the commencement of the speech denotes confirmation not received in time from the Member

PRINTED BY SHIVAJI PRESS, SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[PART II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Fifth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 1st August, 1959.

The House met at Half Past Eight of the Clock.

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

Business of the House

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం-రిజర్వ్డ్): అధ్యక్షా! సోమవారమునుంచి పంచాయితీసమితుల బిల్లు తీసుకొని డిస్కషన్ జరుపుతామని తెలిపిచ్చారు. ఇంగ్లీషు కాపీలు అందరికీ యిచ్చారు. తెలుగు చదువుకునే వారికి తెలుగు కాపీలు యిస్తే చదువుకొని అభిప్రాయములు తెలియజేసుకొనుటకు వీలుంటుంది. తెలుగు కాపీలు సప్లైచేయించవలసినదని మనవి చేస్తున్నాను

శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్): అధ్యక్షా! సెలెక్టుకమిటీరిపోర్టు అనువాదము చేసి యివ్వలేదు అసలుబిల్లుకు, సెలెక్టుకమిటీ రిపోర్టుకు ఏమి తేడాఉన్నదో తెలుసు కొనుటకు, మా సలహాలు యివ్వడానికి అవకాశము ఉండదు. కాబట్టి తెలుగులో యిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : సెలెక్టు కమిటీ రిపోర్టుకూడ తెలుగులో యివ్వాలి. ఇంగ్లీషు రాని మెంబర్సుకు తెలియాలి.

ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : మొదట బిల్లు ప్రవేశపెట్టినప్పుడు తెలుగులోనికి తర్జుమాచేసి యిచ్చాము. సెలెక్టు కమిటీ చేసిన మార్పులు యిప్పుడు తెలుగులో యివ్వడం కష్టము.

మిస్టర్ స్పీకర్ : లిస్ట్ అయినా తెలుగులో యిస్తే చదువు కొంటారు ఫలానావి మార్చినట్లు యిస్తే బాగుంటుంది.

Sri K. Brahmananda Reddy : Yes, Sir.

మిస్టర్ స్పీకర్. అప్పలదాసుగారు 74వ నిబంధన క్రింద నోటీసు యిచ్చారు. to call the attention of the Hon. Minister for Irrigation and Power regarding non-supply of water for irrigating about 2000 acres of land. దీనికి ఇరిగేషన్ మంత్రిగారు యీ పూట జవాబు చెప్పడానికి సిద్ధముగా ఉన్నారా? పాతపట్నం తాలూకాలో జగన్నాథపురం, లక్ష్మీపురంలో రెండు వేల ఎకరాలకు నీరు యివ్వలేదనే విషయంగురించి.

శ్రీ వె. వి. నరసింగరావు : Information అక్కడ నుంచి తెప్పించాలి. వారం రోజులు పడుతుంది.

మిస్టర్ స్పీకర్ : అయితే వారం రోజులు కావాలంటారు. మెంబర్సు నోటీసు యిచ్చినవి యింకా కొన్ని ఉన్నవి సోమవారం తీసుకొందాము. (Interruption) మెంబర్సు లేకపోతే పోయేవి కాదు. ఇంకా నేను హౌసు ముందు పెట్టలేదు.

PAPERS LAID ON THE TABLE

Amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957.

Sri K. Brahmananda Reddy: I beg to lay on the Table, under Sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendments issued to the Andhra Pradesh General Sales Tax Rules, 1957, published at page 433 of Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 16-7-1959.

Mr. Speaker : Paper laid on the Table.

Sri K. Brahmananda Reddy: I beg to lay on the Table, under sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 issued in G. O. Ms. No. 1329, Revenue dated 6-7-1959 and published at page 433 of Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 16-7-1959.

Mr. Speaker : Paper laid on the Table.

Sri K. Brahmananda Reddy: I beg to lay on the Table, under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 published at pages 433–434 of Rules Supplement to Part-1 of the Andhra Pradesh Gazette dated 16–7–1959.

Mr. Speaker: Paper laid on the Table

PRESENTATION OF THE DEMANDS FOR GRANTS FOR EXCESS EXPENDITURE FOR 1953-54 (SECOND HALF YEAR) AND 1954-55 RELATING TO ANDHRA STATE

Sri K. Brahmananda Reddy: I beg to present the Demands for Grants for Excess Expenditure in the Second half of the year 1953–54 and in the year 1954–55.

Mr. Speaker: Motion moved.

Sri K. Brahmananda Reddy: Mr. Speaker, Sir, I rise to present the Demands for grants for excess expenditure for 1953–54 (Second Half year) and 1954–55 relating to Andhra State. The Budget Estimates for a financial year provide for all items of expenditure for that year as far as they can be foreseen subject to the limit of funds available. When the amount authorised to be expended for a particular service in the course of a financial year is not sufficient, or when a need arises for supplementary or additional expenditure, supplementary estimates are presented to the legislature. It often happens that money is spent on a service during a financial year in excess of the amount granted for that service and for that year. In such cases demands for grants for excess expenditure are presented to the Legislative Assembly.

2. In the Andra State certain excesses occured over voted grants and charged appropriations during 1953–54 (Second half year) and 1954–55. The position in regard to the excess expenditure is as follows:

1953-54 (Second Half year)

The grants voted by the Legislative Assembly exceeded in 7 cases totalling a sum of Rs. 32.31 lakhs. In respect of charged appropriations also, there were excesses in 7 cases amounting to Rs. 27.05 lakhs. There were also savings on voted grants and charged appropriations. Taking the voted section as a whole, there was a saving of Rs. 889.80 lakhs and taking the charged section as a whole, there was a saving of Rs. 5.77 lakhs.

1954-55

In eleven cases the grants voted by the Legislative Assembly were exceeded and the total amount involved is Rs. 611.45 lakhs. In the case of charged appropriations there were excesses in 6 cases amounting to Rs. 495.57 lakhs.

3. The appropriations originally provided for in the Budget Estimates can never be expected to tally entirely with the actuals and excesses under some grants are inevitable. The circumstances of 1953-54 were exceptional on account of the difficulties the new Andhra State had to face in its early stages. The Budget Estimates of the new State could not be framed accurately due to want of adequate data in the newly constituted offices. During 1954-55 the Administration of the State was taken over by the President from the 15th November, 1954 by a Proclamation and the Proclamation was revoked on the 28th March, 1955. The second batch of supplementary estimates had to be finalised by the Departments of Secretariat by the end of January, 1955 for presentation to Parliament and the full year's requirements could not be properly estimated by that time.

4. The Andhra Pradesh Public Accounts Committee which examined the Appropriation Accounts, 1953-54 (Second half year) and the Audit Report, 1955 and the Appropriation Accounts, 1954-55 and the Audit Report, 1956 of the Government of Andhra has recommended

that the excess expenditure may be regularised by presenting demands for grants for excess expenditure to the Legislative Assembly under Article 205 (1) (b) of the Constitution of India.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ ఎం. ఆర్. అప్పారావు (ఉయ్యూరు): అధ్యక్షా! గవర్నర్ గారి ఉపన్యాసమునకు వందనసమర్పణ తీర్మానమును బలపరుస్తూమాట్లాడుతున్నాను. మనప్రభుత్వమువారుచేసినటువంటి పనులన్నిటిలో పెద్దఇరిగేషన్ ప్రాజెక్టులలో చాలా కార్యక్రమం నడిచింది. ఈ కార్యక్రమములవల్ల, మనకు చాలా ముఖ్యమైనటువంటి ఆహార ధాన్యాలు పండించటములో మనము అన్ని రాష్ట్రాలకంటె ముందు వెడుతున్నాము. ఇతర రాష్ట్రాలకుకూడ మనమే ధాన్యం పండించటము జరుగుతున్నది. భారతదేశములో ఉన్నటువంటి ఆహారధాన్యాలలోటు తీరాలంటే, ఆంధ్ర రాష్ట్రం ముందంజ వేయాలనే సంగతి భారత ప్రభుత్వము గ్రహించి ఉన్నది. మన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని విషయాలు పత్రికలలో వచ్చాయి. కొన్ని స్టేట్ మెంట్సు ప్రెస్ లో వచ్చాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలవ తెలంగాణా ప్రాంతంలోని నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు, కృష్ణా జిల్లాలో తిరువూరు, నూజివీడు తాలూకాలకు, పశ్చిమ గోదావరిజిల్లాలోని చింతలపూడి తాలుకాలకు రావాలని అక్కడి రైతులు ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళనను మన ముఖ్యమంత్రి శ్రీసంజీవ రెడ్డిగారు, మన ఆర్థిక మంత్రిగారు, బలపరుస్తూ వచ్చారు. ఈ మధ్య ప్రెస్ లో వచ్చిన స్టేట్ మెంటులో "నాగార్జునసాగర్ ఎత్తును తగ్గించాలని, శ్రీశైలం డామ్ ను ఎత్తుచేయాలని" కేంద్ర ప్రభుత్వంవారి కమిటీ రికమెండ్ చేసినట్లు చూశాము. దానికి మన చీఫ్ మినిస్టర్ గారు ఇచ్చిన స్టేట్ మెంట్ కూడ చూచి మేము సంతోషించాము. మన ప్రభుత్వం అన్ని విషయాలు చూచి, ఇంజనీర్స్ సలహాలు తీసుకొని "ఏది ఎంత ఎత్తు ఉండాలనేది" నిర్ణయం చేసిఉన్నారు. అందుచేత నాగార్జునసాగర్ ఎడమ కాలవను మూడవదశతో పూర్తి చేసి, మాకు కావలసినటువంటి 15 వేల క్యూసెక్కుల నీరు ఇచ్చినట్లయితే, వెనకబడిన ప్రాంతాలయిన నూజివీడు, తిరువూరు, చింతలపూడి తాలుకాలలో ఐదారు లక్షల ఎకరాలు సాగుచేసి ధాన్యం పండించటానికి వీలుగా ఉంటుంది. కాబట్టి, నూజివీడు తిరువూరు చింతలపూడి తాలుకాలకు కూడ నీరు అందించటానికి నాగార్జునసాగర్ ఎడమ కాలవను త్రవ్వటానికి ఏర్పాటు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాలు కురిసినందువల్ల కృష్ణా జిల్లాలో వరదలవల్ల చాలా నష్టంవచ్చింది. ఈ నష్టమును మన ప్రభుత్వమువారు వెంటనే గ్రహించి అందుకు చర్యలు తీసుకొంటున్నారు. నూజివీడు తిరువూరు తాలుకాలలో చెరువులన్నీ తెగిపోయినవి. వాటికి పెద్ద రిపేర్స్ వేసవికాలంలో

చేసినప్పటికీ, యీ సంవత్సరం పంటలు పండించటానికి వీలుగా, తెగిపోయిన చెరువులకు వెంటనే మైనర్ రిపేర్స్ చేయించి, నీరు సరఫరా చేయకపోతే, అక్కడ పంటలు నష్టమై ప్రజలు బాధపడటం జరుగుతుంది ఆ చెరువుల రిపేర్స్ విషయంలో ఇంజనీర్స్ వచ్చి చూశారు. ఆ చెరువులను తొందరగా రిపేర్ చేయించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ సంవత్సరం నూజివీడు టౌన్‌లో గవర్నమెంటు హాస్పటల్ పెట్టి, చాలా అభివృద్ధికరమైన పని చేశారు. ఆ హాస్పటల్‌లో 25 బెడ్స్ ఏర్పాటు చేశారు. అక్కడ బిల్డింగ్ కూడ పూర్తి అయినది. ఇంకో బిల్డింగ్ కూడ పూర్తి అవుతున్నది. అందుకు, అక్కడి ప్రజల తరఫున నేను యీ ప్రభుత్వానికి అభినందనలు సమర్పిస్తున్నాను. ప్రభుత్వంవారు ఈ సంవత్సరం మా ఊళ్లో గరల్స్ హైస్కూల్ ఒకటి పెట్టి ఉన్నారు. ఎక్కువ శ్రద్ధతీసుకొని, మా వెనకబడిన తాలూకాలో ఈ గరల్స్ హైస్కూల్ పెట్టి అక్కడి ఆడపిల్లలు చదువుకోటానికి అవకాశం కల్పించినందులకు మన విద్యాశాఖా మంత్రిగారికి నా అభినందనలు సమర్పిస్తున్నాను. ఈ రెండు అభివృద్ధికరమైన పనులు చేసినందుకు నేను ప్రభుత్వం వారిని అభినందిస్తున్నాను. కృష్ణాజిల్లాలో వెనుకబడిన ప్రాంతాలలో నూతులు త్రవ్వించవలసి ఉన్నది. మా ప్రాంతంలో అమెరికానుండి వచ్చిన ఇంజనీర్స్ రెండు పెద్ద నూతులు త్రవ్వారు. ఒక్కొక్క నూతిక్రింద 150 ఎకరాలు సాగు చేయటానికి వీలుంటుంది. ఒక్కొక్క నూతినుండి గంటకు 40 వేల గ్యాలన్ల నీరు సప్లయి చేయవచ్చునంటున్నారు. కాని, సంవత్సరంనుండి ఆ రెండు నూతులకు నీలు వేసి ఉంచటంవలన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆ విషయం నేను చీఫ్ ఇంజనీర్ గారితో చెప్పాను. ఒక్కొక్క నూతికి లక్షరూపాయలు ఖర్చు అయినదని, ఆ నూతులకు ఇంకా పూర్తి చేసుకోవలసిన లోట్లు ఉన్నవని, ఆ లోట్లు పూర్తిచేయకుండానే అమెరికా వాళ్ళు వెళ్లిపోయారని వారన్నారు. ఆ లోట్లను పూర్తి చేయక, నీలు వేసినందున ఒక్కొక్క నూతిక్రింద 200 ఎకరాలు సాగుచేసుకొనే అవకాశం లేకుండా పోయింది. ఆ నూతులు త్రవ్వటానికి కావలసిన పనిముట్లు అన్నీ మనకు ఇస్తారని చెబుతున్నారు. అవి మనకు ఇచ్చినట్లయితే, ఆ నూతులను 30, 40 వేల రూపాయలతో పూర్తి చేయవచ్చునని నాతో చీఫ్ ఇంజనీర్ గారు చెప్పి ఉన్నారు. నీటి ఆధారాలులేని మా తాలూకావంటి ప్రాంతాలలో అటువంటి నూతులవల్ల చాలా ఉపయోగం ఉన్నది. ఆ నూతులను ఏదారువందల అడుగులు లోతు త్రవ్వటంవలన, ఆ నూతుల క్రింద 150 ఎకరాలు సాగు చేసుకొనే అవకాశం ఉన్నది. ఆ నూతులు ఒక ప్రాజెక్టుగా తయారయ్యే పరిస్థితి ఉన్నది. కాబట్టి మన ప్రభుత్వం ఇతర నీటి వసరులు లేని ప్రాంతాలలో అటువంటి నూతులను త్రవ్వించ వలసిందిగా కోరుతూ, గవర్నర్ గారి ఉపన్యాసమును అభినందించు తీర్మానమును నేను పూర్తిగా బలపరుస్తున్నాను.

Sri R. B. Ramakrishna Raju (Vadamalpet): Mr. Speaker, Sir, I am inclined to speak in English to-day and I hope you will permit me to do so, Sir.

Mr. Speaker: Why, Sir ?

Sri R. B. Ramakrishna Raju: I do not know. I got that feeling to-day and I hope you will allow me to do so.

Mr. Speaker: You have a right to do so.

Sri R. B. Ramakrishna Raju: It is well known, Sir, that though the speech from the Governor comes from him, it is practically a speech prepared on behalf of the Government and it is, therefore, natural that some criticism should be levelled at a speech which deals with the achievements and failures of the Government. So, one need not be very much concerned about the criticism which is levelled under those circumstances. I would only submit, Sir, that it is impossible for any Government to be perfect; all Governments are imperfect. It is only an endeavour of the Government to do all it can to improve the lot of the people. It cannot be that such an endeavour can come to fruition in any particular period of time and so all that the Government does must be viewed from that point of view. We must try to see whether what has been done has been beneficial and as regards what remains to be done we must try to inform the Government that they ought to do something more. From that point of view, Sir, if we look at the Governor's address, we find that a great deal of improvement has been effected in various departments.

In this connection, Sir, I would like to bring to your notice one passage from the speech of Lord Baldwin which makes very interesting reading. His speeches have been collected in a book and I find what Lord Baldwin says while dealing with Civil service, applies to all Governments for all times. This is what he says:

"There is not to-day, and there never has been, a competent and adequate Government capable of satisfying

all its critics; nor do I ever expect to see one in this country, so long as free speech is left to us—

(At this stage, some loud talk was heard in the Visitors' Gallery)

Mr. Speaker: What are they talking? లెక్చర్లు ఇవ్వ కూడదు, మాట్లాడకుండా కూర్చోండి లేకపోతే వెళ్ళిపొండి.

Sri R. B. Ramakrishna Raju: "Perfect Governments are only to be found where the prisons are full."

So, Sir, our Government does not believe in making our prisons full and as long as free speech is left to us, freedom of criticism will also be there. But the only point to be considered, Sir, is, all criticism is welcome, provided it is *bona fide* and constructive. The only thing to be deplored is attribution of motives or personal reflections upon any member of the Government. Provided these two things are avoided, all criticisms are welcome and I hope, Sir, the Government will take the criticisms in the spirit in which they are offered.

Now, Sir, coming to the speech of the Governor, though, as I said, it is practically a speech prepared under the advice of the Government, I find one or two instances which will go to show that it is not merely a speech given at the dictation of the Government, but that our Governor also seems to have had a hand in it. One fact which I would like to refer to you is this, Sir. While we were in Kurnool also, I referred to this one instance in the speech of the Governor. While referring to the Government, the Governor used to refer the Government as 'my Government.' I then said, Sir, that it is not quite correct and it ought to be changed to 'our Government.', but the then Chief Minister, Dr. Gopala Reddi, did not agree with me, and the Governor continued to refer the Government as only 'my Government.' I, however, find, Sir, that not only in this speech but also in the previous speech of the Governor, reference to the Government is only made as

'our Government'. It is a very welcome change, Sir, from my point of view and, I think, it raises the prestige of our Government as well as of the Governor, because all of them are ours, and we are viewing the Government not from that feudal idea of the King and Government. Whatever justification might be for such a nomenclature in England where the fiction of the King and the Crown is maintained, it does not apply to present conditions in our country and I, therefore, heartily congratulate the Government for having effected this welcome change. Also, Sir, the Governor has been very popular with us and he has been anxious to cut down unncesary expenditure.

Mr. Speaker: How does 'our Government' improve? 'Our Government' means whose Government?

Sri R. B. Ramakrishna Raju: The Government of the country, of the State. 'Our' means 'Our State', the Government of the State.

Mr. Speaker: All right.

Sri R. B. Ramakrishna Raju: He has also been anxious to cut down his expenditure, Sir, and we know that his Military Secretary and all that paraphernalia has gone. I, therefore, heartily congratulate the Government for having introduced these necessary reforms.

Then, looking at the past achievements of the Government, Sir, we find that in three or four important departments, remarkable improvements have been done. One is Irrigation, the second is Electricity and the third Education, both general and professional. In all these spheres, not to speak of the other things—I do not mean to say that there is no improvement in other departments also, but the improvements in these departments are very conspicuous-great achievements have been made. We all know, Sir, that irrigation is making great strides in our State and when all these projects which are now under construction are finished, I am sure, the country will have

plenty of food and other conveniences. Similarly, Sir, Electricity is also making very great strides and, I am sure, in course of 10 years, the entire State will be electrified and the ryots who depend mostly upon electricity, especially, in uplands will be greatly benefitted. Similarly, Sir, Education also is making very great strides in our State and I may only refer to the various professional and other colleges that are being started in our State all over. Medical Colleges, Engineering Colleges, Secondary Schools and Middle Schools are being started wherever people are coming forth with ample donations. I, especially, refer to the attitude of the Education Minister. He has been very free in giving secondary education in high schools and middle schools wherever people came forward with donations. Similarly, in my District also, Sir, a number of middle schools have been started and just the other day I appealed to him to start one middle school in an area in the Tiruttani taluk, which is remaining with us. The conditions there are very peculiar. The high schools where all boys are studying are going away to Madras and there the emphasis will be on Tamil and not on Telugu. So, most of the boys who are now reading in these schoos are Telugu boys and their position will be very irksome. So, Sir, I have made a special appeal to the Minister to start one other school for the benefit of these boys who are now left with us, in Venkatrajukuppam, near Ramakrishnarajupet, and I hope he will kindly consider that request, and see that it is granted. The villagers are ready; they have got the buidings and they are ready to deposit Rs. 3,000. They are ready to come forward with all that the Government requires. So, there is absolutely no difficulty to start this school and I hope the Government will do it.

So far as the food problem is concerned, Sir, it is rather a pity that the Government is satisfied with opening fair price shops only in urban areas and especially in the twin cities of Hyderabad and Secunderabad. The need for such fair price shops is felt all over the State and I hope, Sir, that at least in every District Headquarters, fair

price-shops will be opened. Particularly, in places where there are lot of labour, they find it very difficult to purchase foodgrains, as prices are soaring day in and day out, and I hope, Sir, that the Government will think over this matter and see that fair price shops are opened wherever it is found necessary.

Then, as regards Co-operation, Sir, it is suffering from too much of control and all the rules that are being enforced now, are not conducive to the progress of co-operation, but stand as a great hurdle to its advancement. I may also refer, in this connection, Sir, to a speech made by our Prime Minister Nehru some time back, namely, that rules relating to co-operation are very antiquated and that there is a great demand for liberalising them. I, therefore, suggest, Sir, that this matter be taken up very seriously and the rules relating to co-operation liberalised, so that the benefits of co-operation might be freely available to all people, especially, poor people.

Then, one of the two important omissions which I find in the Governor's Address is that no reference has been made to the impending loss which this State is going to suffer on account of the Pataskar Award. Just the other day, we passed the Bill based upon the Pataskar Award by which a large tract of our territory is going away from us. It is a very important tract. It contains a very fertile tract belonging to Chittoor District and a great temple, and all this is going away. I am sorry, Sir, that no mention has been made about that in the Governor's Address. I do not know if the Government did not want to make any reference to that. I mean, where problems arise on account of the Pataskar Award, Government will kindly consider the various arrangements necessary in consultation with the other Government and see that all the troubles that arise out of the Pataskar Award are minimised as far as possible. Then, the other notable omission is that no reference has been made to Land Reforms which are contemplated by the Government. What the Government is anxious to do in relation

to Land Reforms and when they are going to come into operation etc., are not referred to in the Address and I hope that our Chief Minister will tell us something about them in his reply.

Then, one other fact which I would like to impress upon the House is this. I have great faith in the Panchayat Samithi Bill. All that the Government does must be reflected in the villages. I am sure that if the Panchyat Samithi Bill comes into opeartion, the rural population will feel that the Government is theirs. They must have some power in their hands. It is only then, Sir, that they can feel that power is really with them. I have great faith and hopes in the Samithis and I hope, Sir, that the Government will put them into operation as soon as possible. Various doubts have been expressed that this kind of large transition of power from the Government to the people may result in corruption, lot of difficulties and factions in the villages. I submit, Sir, that we ought not to be deterred by such ideas. The sooner we transfer power to the people the better for us Because some kind of troubles may arise in the villages, we are not going to invite the foreigners to come and administer this country. We must trust our own people. It is quite possible that we may commit mistakes, but we are here to correct them. Let us trust our people, give them power, give them money and I am sure the Government and the people will be very happy for such kind of transition of power. In this connection, Sir, I would like to refer to another remark made by Lord Baldwin:

> "Maitland was intensely anxious that responisbility should not be shifted to the Centre. He knew there might be Jobbery and corruption, incompetence and extravagence, but he was all for self-government; no compromise between old and new, no half-measures, no spoon-feeding.
>
> 'The Local Bodies should left to flounder and blunder towards better things......There is no good in

> half-trusting men; they should be trusted fully or not at all......Give the Local 'Authorities' a large room in which, if they can do no better, they can at least make fools of themselves upon a very considerable and striking scale."

These are very pregnant words. I, therefore, submit, let us trust our people and give them all that they need so that they may at least improve as time goes on.

One other matter which I would like to bring to your notice is that we are losing a very important member of this House. As a result of Pataskar Award, Mr. Ranganatha Mudaliar is going away from us. Though he is a Tamilian, Sir, he has mixed very well with all of us and I do not think I am exaggerating when I say that every one of the 301 members of this Assembly have been very friendly with him and admired his character and capacity and the way in which he conducted himself in these 2½ years. I, therefore, on behalf of the House, wish him godspeed and I hope he will find himself, perhaps, in a more congenial atmosphere. If he finds himself in a more congenial atmosphere in Tamilian Madras, we will be equally glad. I wish him health and happiness in future life and hope, Sir, that he will be as useful there, as he has been here.

Mr. Speaker : He has been very helpful to me.

మిస్టర్ స్పీకర్ : సభలో సభ్యులు ఎక్కువమంది లేకపోయినట్లయితే నేను సభాకార్యక్రమమును త్వరగా ముగిస్తాను. అందువలన సభ్యులు ఎవరూ వెళ్ళిపోకుండా కూర్చోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే - ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం వున్నది. చాలా ముఖ్యమైనది. అందువలన ఎవరూ వెళ్ళిపోవద్దని, అంతా సభలో కూర్చోవలసిందని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఆర్. లక్ష్మినరసింహాందొర (శ్రీకాకుళం) : అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం మామూలుగా 12 గం॥లకే వుంటుందా; లేక యింకను ముందుగానే వస్తుందా? ఎందుకంటే ప్రతిపక్ష సభ్యులు ఎవరూ లేరు గదా!

మిస్టర్ స్పీకర్ : అదేమీ లేదు. మామూలుగా 12 గంటలకే వారి ఉపన్యాసము వుంటుంది.

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహందొర : అధ్యక్షా ! గవర్నరుగారి ఉపన్యాసముపై ప్రతిపాదింపబడిన అభినందన తీర్మానమును అవకాశముగా తీసుకొని ఒకటి, రెండు విషయాలు మనవి చేస్తాను.

గవర్నరుగారి ఉపన్యాసములో తెలిపిన విధముగా రాష్ట్రములో అన్ని రంగాలలోను అభివృద్ధి కార్యక్రమములు చక్కగా సాగుతున్నందుకు చాలా సంతోషముగా నున్నది.

ఇర్రిగేషన్ కార్యక్రమములలో మనం achievement సాధించినాము. కాని శ్రీకాకుళం జిల్లానుండి వచ్చిన వారికి మాత్రం కొంత అసంతృప్తి కలగక పోలేదు. వంశధార ప్రాజెక్టు యింత వరకు నిర్మాణమయినా, కాకపోయినా బడ్జెటు ఉపన్యాసములలోను, గవర్నరుగారి ఉపన్యాసములోను దానిప్రసక్తి వస్తూ వుండేది. అందు వలన ఏనాటికైనా అది నిర్మింపబడుతుందనే ఆశ ప్రజలకు కలుగుతుండేది. ఈనాడు అది విడిచిపెట్టేశారు. ఇంక దానికి నీళ్ళ ధార యిచ్చేశారని అనుకోవలసివస్తున్నది.

వంశధార విషయంలో ఉన్న సమస్యను మేము గుర్తించకపోలేదు. ఇతర రాష్ట్రములతో సంబంధముండడం వలన,నిర్వాసం, పునర్నిర్వాసం ఏర్పడడం మొదలైన పెద్ద పెద్ద చిక్కులున్నాయి. ఏనాటికైనా యీ ప్రాజెక్టును సాధించగలుగుతాము. దీనివల్ల రెండు మూడు లక్షల ఎకరాల భూమికి జలాధారం కలిగి డెల్టా జిల్లాగా ఏర్పడుతుందని మా జిల్లా వారమంతా ఆశిస్తున్నాము. మా జిల్లాలో జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉన్నది. కృష్ణా, గోదావరి జిల్లాలతో సమానమైన జనాభా ఒత్తిడిగల మా జిల్లాకు వంశధార ప్రాజెక్టు ద్వారా శరణ్యం కలుగుతుందని ఆశించాము. కాని ఆ ఆశ నిరాశ అయిపోయే టట్లుగా కనిపిస్తోంది. వంశధార ప్రాజెక్టు రాలేదనే చింతలేకుండా ఏదైనా alternative ఉంటే ఆలోచించవలసినది. ఇదివరకు ముఖ్యమంత్రిగారికి, ఇర్రిగేషన్ మంత్రిగారికికూడ మనవిచేశాను. బారేజ్‌లు నిర్మించి వంశధార నీటిని ఉపయోగించుకొనేటట్లు చేసినట్లయితే, దీనికి reservoir కు ఖర్చు పెట్ట వలసినంతగా ఖర్చు పెట్టనక్కరలేదని, పునర్నిర్వాసము, నిర్వాసము మొదలగు చిక్కులు ఉండవని నేను మనవి చేశాను. కాని వారేమీ ఆలోచించినట్లు కనబడదు. ఆలోచించినట్లయితే గవర్నరుగారి ఉపన్యాసంలోనే చెప్పి ఉండేవారు. బారేజి లేకుండాకూడ వంశధార నీటిని ఉపయోగించుకోడానికి ఇతర మార్గాలు అన్వేషించవలసినదని నేను ప్రార్థిస్తున్నాను. ఈ మధ్య అనేకచోట్ల pumping schemes అమలు చేస్తున్నారు. గోదావరి డెల్టా జిల్లాలలో pumping schemes అమలులో ఉన్నాయి. దేశంలో పెద్ద ఎత్తున Co-operatives ఏర్పరచాలని ఆలోచిస్తున్నాము కనుక Co-operative serviceగా ఎంచి, నదీతీరాలలో 5, 10 చోట్ల ప్రభుత్వ పెట్టుబడితో

pumping schemes అమలుచేసి ప్రజలకు ఉపకారం చేయుటకు తగిన అవకాశం ఉన్నది దీనిని ప్రభుత్వంవారు పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

మా శ్రీకాకుళం జిల్లాలో 4, 5 small scale irrigation schemes ను 4, 5 ఏళ్ళ క్రిందట take up చేశారు వాటి పని చాల మందంగా సాగుతున్నది. 4, 5 నెలలలో పూర్తి చేయ వలసిన స్కీములు కూడ 4,5 ఏళ్ళు గడచినా, ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ మధ్య ఒకటో, రెండో పూర్తి అయినాయనుకొంటాను. ఇంకా కొన్ని పూర్తి కాలేదు. Small Scale Irrigation Schemes లో చేరిన వాటిలో నారాయణపురం ఒకటున్నది. దానిని ఆరంభించి 4 సంవత్సరము అయినది. ఈ మధ్య పని కొంతవరకు చురుకుగానే సాగుతున్నట్లు గమనిస్తున్నాము. అందుకు సంతోషిస్తున్నాము. దానిని యీ సంవత్సరంలోపున పూర్తి చేయవలసిందనీ, ఏ స్కీము ప్రారంభించినా కూడ maximum utility సంపాదించడానికి కూడ ఆలోచించవలసినదని మనవి చేస్తున్నాను. "నారాయణ పురం" స్కీమును design చేసిన ప్రకారం openhead channels ద్వారా ఏ ప్రాంతానికి ప్రవహిస్తుందేదో ఆ ప్రాంతానికి మాత్రమే పరిమితమైనట్లు కనబడుతోంది మరికొంచెం, right bank లోని ప్రదేశానికి ఇస్తున్నట్లు కనబడుతుంది. Left bank వైపు higher level లో ఉన్నటువంటి చాలా ప్రదేశానికి యీ నీటిని ఉపయోగించడానికి అవకాశం ఉంది. ఈ అవకాశమును వినియోగించుకోడానికి పరిశీలించవలసినదని ఇదివరకు రెండు, మూడుసార్లు ప్రభుత్వానికి మనవి చేశాను. మంత్రులు వచ్చినప్పుడు చెప్పాను. ఇంజనీరింగ్ శాఖవారికి కూడ యీ విషయం వ్రాశాను. 40 లేక 50 లక్షల రూపాయలు కిమ్మతు కలిగిన యీ పని 2nd phase అని 3rd phase అని ఆలోచిస్తున్నా మన్నారు. ఇలాంటి చిన్న స్కీములకు కూడ, ఎక్కువగా Phases వేసి, 4, 5 ఏళ్ళ వరకు నిర్మాణంలోనే పని నడవడం వాటిని ఉపయోగించడానికి 5, 6, 10 ఏళ్లుపట్టడం ఇదంతా బాగుండలేదు. ఈ విధంగా ఇన్ని Phases వేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. నిర్మాణం అయ్యేటప్పుడు maximum utility ని పొందడానికి ప్రభుత్వం ఇంజనీరింగుశాఖ ద్వారా కృషి చేయాలి. స్కీము పూర్తి అయ్యేసరికి ఎంత ప్రదేశానికి నీరు ప్రవహించగలదో అంత ప్రదేశానికి సరఫరా అయ్యేటట్లుగా కాలువలు మున్నగునవి త్రవ్వించవలసినదని కోరుతున్నాను.

మా జిల్లా Eastern Ghats సమీపంలో ఉన్నది. 8 మైళ్ళకు ఒకచోట hill streams ఉంటాయి. ఈ మధ్య ఇండియా గవర్నమెంటువారు కూడ minor schemes కు ప్రోత్సాహమిస్తున్నారు. సద్యః ఫలితాలిచ్చేవి మైనరు స్కీములే. ఏ నాగార్జున సాగర్ వంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులో తీసుకొని పని ప్రారంభిస్తే 10, 20 ఏళ్లవరకు రూ. 200 కోట్లో, రూ. 150 కోట్లో ఖర్చు చేయ

డము జరుగుతుంది. అవి ఆ తరువాతనే ప్రజలకు ఉపయోగంలోకి వస్తాయి. అందువల్ల ముందుగా ప్రభుత్వానికి ప్రజలకుకూడ ఉపయోగించే మైనరు స్కీము లను తీసుకొంటే ఉపయోగం ఉంటుంది. ప్రభుత్వ పెట్టుబడికి తగిన return వస్తుందనే ఉద్దేశంతో ఇతర ప్రాంతాలలో చిన్న స్కీములను తీసుకొంటున్నట్లు కనిపిస్తోంది. ఇటువంటి చిన్న స్కీములను ప్రారంభించడానికి మా జిల్లాలో అవ కాశము ఉన్నది. ప్రతి 7, 8 మైళ్ళకు ఒక చిన్ననది ఉండడంచేత సన్నకారు ఆన కట్టలు, డాములు, రిజర్వాయరులు నిర్మించుకోడానికి అవకాశం ఉన్నది. ప్రభుత్వ Investigation Department సంతృప్తికరంగా పనిచేస్తున్నట్లులేదు. అది resources అన్నింటినీ ఉపయోగించుకోడానికి తగు reports ఇస్తున్నట్లు కనబడదు. మంత్రిగారికి ఈ చిన్ననదుల సంగతి బాగా తెలుసు. వారు పర్యటనలో 10, 12 సారులైనా చిన్న చిన్న నదులను cross చేసి ఉంటారు. వాటన్నింటినీ ఉపయోగపరచుకొనుటకు ఆలోచించాలని కోరుతున్నాను.

మనం విద్యారంగంలో చాల అభివృద్ధిని సాధిస్తున్నందుకు సంతోషమే. High schools చాల అభివృద్ధి అవుతున్నాయి. High Schools అభివృద్ధి అయితే దేశానికి ఎంతో ఉపయోగం అని నేను ఇదివరకు అనుకొనేవాడను. రాను రాను, మనస్సు మార్చుకోవలసి వచ్చింది. High Schools విపరీతంగా ఉన్నందువల్ల చాలమంది బాలురు school final pass అయ్యో fail అయ్యో ఒక certificate చేత బట్టుకొని గ్రామాలలో వారికి ఉద్యోగావకాశాలు లేకపోవడంవల్ల పట్ట ణాలకు వచ్చి "ఉద్యోగాల" కోసం వెతుకుతున్నారు. మా శ్రీకాకుళంలో రోజుకు అధమం ఇద్దరు, ముగ్గురు వచ్చి మాకు ఎక్కడైనా ఉద్యోగం చూపించవయ్యా, అని అడుగుతూ ఉంటారు. ఇది ఒక పెద్ద problemగా పరిణమిస్తోందని నేను అను కొంటున్నాను. మా జిల్లాలో ప్రతి ఏటా 4, 5 వేలమంది school final pass అయి రావడం జరుగుతోంది. అందులో ఏ10,20% మాత్రం కాలేజీలలో చేరడం మిగతా వారంతా ఉద్యోగం, ఉద్యోగం అంటూ తిరగడం జరుగుతున్నది. కొంత కాలము పోతే దేశానికి ఇది ఒక ఉపద్రవకరమైన పరిస్థితిగా పరిణమిస్తుంది. ఇట్లా 4, 5 సంవత్సరాలు గడచితే, జనాభా ఎక్కువగా పెరగడం, నిరుద్యోగం ఒక పెద్ద Problem అవడం సంభవిస్తే మనం solution కనుక్కోలేక పోవడం జరుగుతుంది. దీనినుంచి తప్పించుకోడానికి మార్గాలేమిటో ఇప్పటినుంచీ ఆలోచించాలి. ఈ సంవ త్సరము మొత్తం రాష్ట్రంలో ఎన్ని higher secondary schools నెలకొల్ప డానికి అవకాశం కల్పిస్తున్నారని అడిగితే మంత్రిగారి దగ్గర సరైన లెక్కలు లేనట్లుగా ఉన్నది. ఏదో సందేహంతో చెప్పారు. ఇప్పుడు high schools వలన ప్రయోజనం లేదు. కాలేజీలలో చేరుటకు మాత్రం ఆ చదువులు ఉపయోగిస్తు న్నాయి. కాలేజీలలోకి తీసుకోవడమనేది చాల limited గా ఉన్నది. అసలు కాలేజీ లలో చదువుకొనేవారు తక్కువ.

Elementary education విషయంలో కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించింది. చాల సంతోషం. పూర్వం పెద్ద చదువులు చదివినవారు కూడ Higher elementary schools teachers అయ్యేవారు. మా కమిటీ సిఫార్సులను ప్రభుత్వం అమలులో పెట్టడంవల్ల కొన్ని వందల మంది teachers గా పనిచేసే అవకాశము కలిగింది. అయినా, ఇంకా కొన్ని వేలమంది మిగిలిఉన్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి రాకపోదు. Employment Exchanges ప్రతి జిల్లాలోను ఉన్నాయి కనుక statistics ఉంటాయి. అందరికీ ఉద్యోగాలు రావాలంటే ఎట్లా! అసలు విద్యా విధానంలోనే మార్పు రావాలి. Schools కాలేజీ చదువులకు పనికి వచ్చే వారినే తయారు చేసి, కాలేజీలలో అవకాశము లేకుండా చేసి ఎందుకూ పనికి రాకుండా చేయడం మంచిదికాదు. పట్టణాలలో, ప్రభుత్వ ఆఫీసులలో కర్మాగారాలలోనే వీరందరికీ employment ఇవ్వాలంటే సాధ్యంకాదు వీరందరినీ consume చేయలేము Unemployment problem ను solve చేయడం కష్టమై పోతోంది. విలేజి లెవెల్‌లోనే చాల మందికి ఉద్యోగాలు లభించేటట్లు చేయడానికి ప్రభుత్వం తగు మార్గాలను పరిశీలించాలని నేను కోరుతున్నాను. మా గ్రామంలో 400, 500 మందితో ఉండే ఒక High School ఇప్పుడు 2000 మంది students తో ఉన్నది. ప్రభుత్వం కూడ కరుణతో రెండవ school sanction చేశారు. కనుక వారికి కృతజ్ఞత తెలియచేస్తున్నాను. ఈ school ను ఊరి ప్రజల సహాకారంతో (గ్రాంటు అడగకుండానే) నిర్మించుకుంటున్నాము. కొంత పని జరిగిన తరువాత తప్పకుండా grant claim చేస్తాము, ప్రభుత్వం ఇస్తుంది. శ్రీకాకుళం పట్టణంలో ఒక Girls High Schools పెట్టారు. Girls education గురించి చాల మంది చెప్పడం, ప్రభుత్వం కూడ ఎంతో శ్రద్ధతో ప్రోత్సాహ మివ్వడం జరుగుతోంది. మా ఊరిలో girls school పెట్టి 10 సంవత్సరాలయింది. Accommodation చాలక చాల బాధ పడుతున్నారు. ప్రతిఏటా school కు ఇల్లు మార్చుకోవలసి వస్తోంది. 10 ఏళ్ళు అయినా స్థిరమైన accommodation ఏర్పడ లేదు. ఇదిచాల విచారకరమైన సంగతని ప్రభుత్వం గుర్తించాలి. Boy's Schools వలెనే వీటిని కూడ improve చేయాలని కోరుతున్నాను. Girls High Schools ఎన్నో పట్టణాలలో లేవు. స్వల్పంగా మాత్రమే ఉన్నాయి. అందరికీ అందుబాటులో ఉండేటట్లుగా girls schools ను నెలకొల్పాలి. మిగతా schools కంటె girls schools కు ప్రాముఖ్యం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

Elementary education విపరీతంగా పెరిగిపోతోంది. single teachers ను విద్యాబోధనకు appoint చేస్తున్నారో లేక నిరుద్యోగ సమస్య solve అవుతుందని appoint చేస్తున్నారో నేను ఆలోచించుకోలేక పోతున్నాను. Elementary Education Committee తో వీటిని గురించి బాగా పరిశీలనచేసి కొన్ని సూచనల నిచ్చాము. Schools ను ఆకర్షణీయంగా చేయాలి. ప్రతి స్కూలు

కొరకు 2, 3 ఎకరముల భూమిని acquire చేసి రమణీయమైన ప్రదేశములలో schools ను నిర్మించాలి. లేకపోతే పోరంబోకు భూములను ఉపయోగించుకో వచ్చును. పెద్ద విలువైన బిల్డింగులను కట్టనక్కరలేదు. Village surroundings కు పనికివచ్చేటట్లుగా sheds వేసి అయినా schools నడిపించవచ్చును. పిల్లలను ఆకర్షించేటట్లుగా విశాలంగా తోటలు ఆటస్థలం ఉంటే బాగుంటుందని మనవి చేశాము. దానిని గురించి ఆలోచన చేయలేదు. బ్లాకులలో ప్రాథమిక పాఠశాల లకు ప్రాధాన్యం ఇవ్వండి అని అంటారు. ఇంజనీరుకు ఉత్తరం వ్రాస్తారు; ఇంజనీరుగారు ఆ పనిని 'ఏ' క్లాసుక్రింద కాకుండా 'బి' క్లాసు క్రింద కాకుండా ఏ 'ఎఫ్' క్లాసు పని క్రిందనో పరిగణిస్తారు; ఎస్టిమేట్సు రావు, పాఠశాలలు తయారుకావు. ఆ విధంగా మాజిల్లాలో పాఠశాలలు నిర్మాణమైనట్లు నేనువినలేదు. ఈ పది సంవత్సరాలలో. హైస్కూల్సులోను కాలేజీలలో మాదిరి ప్రాథమిక పాఠశాలల్లో అయిదు గంటలసేపు పాఠం చెప్పవలసిన జరూరు లేదని నా అభి ప్రాయం మూడవ ప్రణాళికా కాలంలో ఇపుడున్న పాఠశాలలను ఇంకా విస్తృతం చేయాలనుకుంటున్నాము. 6-11 సంవత్సరాల వయస్సు గలిగిన పిల్ల లందరికి నిర్బంధంగా విద్య నేర్పించే ఏర్పాట్లు చేయాలని అనుకుంటున్నాము. ఇది పెద్ద సమస్య; చిన్న సమస్యకాదు. నిన్ననే మాకు ఒక paper ఇచ్చారు. అందులో ఇందు నిమిత్తమై అదనంగా 25 కోట్ల రూపాయలో - ఎంతో - ఖర్చు పెట్టాలని ఆలోచిస్తున్నట్లున్నది. ఈ సందర్భంలో నేను ఒక చిన్న సూచన చేయదలచినాను. ప్రాథమిక విద్యాదశలో, అంటే 1 నుంచి 5వ తరగతి వరకు పిల్లలు 5, 6 గంటలు చదువ వలసిన అవసరంలేదు. ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులు ఇంటి దగ్గర prepare చేసుకునివచ్చి చెప్పవలసింది అంతగా ఉండదు. వారం వారం papers దిద్దడం వంటి పనులు కూడా ఏమీ ఉండవు. పాడినపాట పాడరా అన్నట్లే కాని రోజూ క్రొత్తగా తయారు కావలసిన దేమీ ఉండదు. వారికి పాఠం చెప్పడానికి ఉపాధ్యాయులు పెద్ద ప్రయత్నం చేయ వలసిన జరూరు లేదు ఉపాధ్యాయులకు ఎట్లాగూ జీతాలు పెంచాము కాబట్టి వారు పని చేయవలసిన కాల పరిమితిని పెంచవచ్చును. ఇతర రంగాలలో అందరూ 8 గంటలు పని చేస్తున్నారు. శ్రామికులు, రైల్వే ఉద్యోగులు 8 గంటలు పని చేస్తున్నారు. మన ఆఫీసులలో మాత్రం ఇంకా 8 గంటల పరిమితిని తీసుకురాలేదు. ఆ విధంగా తీసుకురావడం అవసరమేమోనని తలుస్తాను నేను. ప్రాథమిక పాఠ శాలలలోని ఉపాధ్యాయులు 7 గంటలో 8 గంటలో పని చేసినట్లయితే రెండు shifts పెట్టి పనిచేయించవచ్చును. రెండుమూడు గంటలసేపు పాఠం చెబితేచాలు. విశాలమైన ఆట స్థలం, రమణీయమైన తోట ఉంటాయి కాబట్టి పిల్లలు మిగతా కాలాన్ని అక్కడే ఆకర్షణీయమైన ఆట పాటలతో గడుపుతారు ఇటువలనే మనకు

ఆలోచించాము— మధ్యాహ్నం పాఠశాలలోనే పిల్లలందరికి భోజనాలుపెట్టాలని. పొద్దుట 7, 8 గంటలకు వచ్చిన పిల్లవాడు రోజంతా అక్కడే ఉండి సాయంత్రం 6, 7 గంటలకు ఇంటికి పోతాడు. మధ్యకాలంలో ఉపాధ్యాయుడు చదువు చెబితే నేర్చుకుంటాడు; లేని సమయంలో ఆ పాఠశాల ప్రాంగణంలో—ఆ atmosphere లో— ఉన్నా విద్య వస్తూనే ఉంటుంది. పాఠం చదివితేనే విద్యకాదు. There are several methods by which a child could be educated. రెండు shifts పెట్టి 7, 8 గంటలు ఉపాధ్యాయుల చేత పని చేయించినట్లయితే ఇంచు మించు ఉన్న సిబ్బందితోనే యావత్తు దేశంలోను నిర్బంధ విద్యను అమలు చేయడానికి అవకాశం ఉంటుందేమో ఆలోచించాలి మా జిల్లాలో ఈ పాఠశాలలేవీ బాగాలేవు. ఇదివరకు ప్రైవేటు మానేజిమెంటులో ఉండేవి కనుక ప్రభుత్వం బాధ్యత తీసుకునేది కాదు. ఇప్పుడు వాటిని ప్రభుత్వం తీసుకున్నది. ఇంకా ఆ చింకి కొంపలలోను sheds లోను కంపు స్థలాలలోను ఆ స్కూల్సు నడిపిస్తామంటే ప్రజలు హర్షించరు. పాఠశాలలను తీసుకున్నారంటే వాటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం హెచ్చు శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మరొక్క విషయం చెప్పి ముగిస్తాను. శ్రీకాకుళంజిల్లా జనాభా వత్తిడి హెచ్చుగా ఉన్న జిల్లా. Administrative report ను బట్టి చూస్తే ఆ జిల్లాలో 21 లక్షల మంది ఉన్నారు. చదరపు మైలుకు 500 వరకు pressure of population ఉన్నది. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో తప్ప అంత preassure of population రాష్ట్రంలో ఎక్కడా లేదు. అన్ని జిల్లాలలో కంటె గుంటూరు జిల్లాలో హెచ్చు జనాభాఉంది. తరువాత తూర్పు గోదావరి జిల్లా తరువాత మా జిల్లా వస్తాయి. ఇంత జనాభాగల జిల్లా అయినప్పటికిని, వారికి ముఖ్య జీవనాధారం వ్యవసాయమే మరొకటేదీ కనబడుటలేదు. చెప్పుకోతగ్గ పరిశ్రమ లేదు. పరిశ్రమాభి వృద్ధికి తగిన అభిలాష ప్రజలలో లేదు. Technological education కు తగిన వీలు ప్రభుత్వం కల్పించకపోయినా, అభిలాష ఉంటే ప్రజలనే ప్రోత్సహించ వచ్చును. జనాభా వత్తిడిగల ఇటువంటి ప్రదేశాలలో సాంకేతిక విద్యను ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను. మొన్న మొన్నటి వరకు మాకు స్కూల్సు లేవు. మొన్న మొన్ననే వచ్చాయి. ఎన్నాళ్లో అర్థిస్తే ఒక కాలేజీ నిచ్చినారు. అందుకు ధన్యవాదా లర్పిస్తున్నాను. అయినా దానితో తృప్తి లేదు. మెడికల్ కాలేజి అని, ఇంజనీరింగు కాలేజీ అని అందరూ అన్ని విధాలా అడుగుతున్నారు. మా శ్రీకాకుళం జిల్లా ముఖం చూచిన వారెవరూ లేరు. మాకు అంతంత పెద్ద వ్యవస్థలను కోరడానికి అర్హత లేకపోవచ్చును. ఒక పోలీ టెక్నిక్ నైనా అక్కడ పెట్టినట్లయితే ఏ అయిదు వందల మందికో వెయ్యి మందికో శిక్షణ ఇవ్వకలుగుతుంది. వారు— ఈ మధ్యనే క్రొత్తగా రంగంలోనికి వచ్చింది ఈ మాట, ఆ మాటనే వాడతాను— self employment కు అర్హు

ఒవుతారు కో ఆపరేటివ్స్ పెట్టుకుని కాని, చిన్న గిల్డ్సుగా ఏర్పడి కాని వృత్తులు కల్పించుకో గలుగుతారు అపుడు ఆ ప్రాంతపు ప్రజలు కొంత సంతృప్తి చెంద గలరు. మాకు పెద్ద ఇరిగేషన్ సదుపాయాలు లేవనుకోండి. విద్యుచ్ఛక్తిని దూరం నుంచి తెచ్చుకుని ఉపయోగించు కుంటున్నాము. పరిశ్రమల కుపయోగించుకునే శక్తి లేదు దీపాలకు మాత్రమే ఉపయోగించు కుంటున్నాము విద్యుచ్ఛక్తి ఉపయోగాలలో lighting worst purpose గా చెప్పుకోవలసి ఉంటుంది. విద్యుచ్ఛక్తిని దీపాలకు మాత్రమే ఉపయోగించే దేశం ఎప్పటికీ అభివృద్ధి చెందదు. What is the saving? కొంచెం కిరసనాయిలు save చేసుకుంటున్నామన్న మాట విద్యుచ్ఛక్తిని పరిశ్రమలకు ఉపయోగించే అవకాశాలు లేవు, దానికి కావలసిన skill, అభిలాష, ఉత్సాహం ప్రజలలో లేదు. అందుకే ముందుకు సాగ లేక పోతున్నాము. శ్రీకాకుళం జిల్లాను backward area గా పరిగణించి ఆ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. కోదండరామిరెడ్డి : అధ్యక్షా గవర్నరుగారి ప్రసంగానికి అభివందనములు తెలుపుతూ కొన్ని సూచనలను ప్రభుత్వానికి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలలో చాలా అభివృద్ధి చెందినదనే విషయంలో వేరే అభిప్రాయాలు లేవు. ద్వితీయ ప్రణాళికలో నిర్ణయించుకున్న కార్యక్రమాలన్నీ అనుకున్న వ్యవధిలో చురుకుగా జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇరిగేషనుకు సంబంధించి నెల్లూరు జిల్లాలో ప్రోత్సాహకరమైన రెండు స్కీములున్నాయి. అవి సోమశిల ప్రాజెక్టు, కావలి—కనుపూరు కాలువ. వీటి విషయమై ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రి శ్రీ నరసింగరావుగారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను కాని కార్యరూపంలో ఇంతవరకు ఏ దారి కనబడలేదు. నాగార్జునసాగర్ నిర్మాణం కారణంగా రాష్ట్రంలోని చిన్న చిన్న ప్రాజెక్టులకు అవకాశం లేకపోయిన సంగతి అందరికి తెలిసినదే సోమశిల ఎపుడు వస్తుందో నెల్లూరు జిల్లా వారికి నమ్మకం లేదు. దానిని గురించి ప్రభుత్వాన్ని ఎక్కువ వత్తిడి చేసి లాభం లేదని నాకు తెలుసును. కనుపూరు—కావలి కాలువ అనే చిన్న ప్రాజెక్టు గురించి ప్రభుత్వానికి మేము అప్పుడప్పుడు తెలియజేస్తూనే ఉన్నాము. గవర్నరుగారు నెల్లూరులో పర్యటన చేసినప్పుడు ప్రతి గ్రామంలో కూడ వారికి విన్నపములు చేశారు. వారు కూడా దాన్ని గురించి చాలా సానుభూతి చూపించారు మన రాష్ట్రము యొక్క ప్రణాళికలు రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎన్ని ఉన్నప్పటికీ వాటికి కావలసిన ద్రవ్యవనరులని కేంద్ర ప్రభుత్వము దగ్గరనుంచి తీసుకుని వచ్చే శక్తి మన ముఖ్యమంత్రిగారి కున్నది. తుంగభద్ర ఎగువ కాలువకు ప్లానింగు కమీషను వారు కొంత వ్యతిరేకతను చూపి

నప్పటికీ దానిని వారు సాధించుకుని వచ్చినారు. అందుచేత వారు పట్టుదల పడితే సాధించే సమర్థత వారికి ఉన్నదని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. అదే విధముగా కావలి—కనుపూరు కాలువకు రెండవ పంచవర్ష ప్రణాళికలలో token grant అయినా కొంత యిచ్చి ప్లానింగు కమీషను వారి అనుమతిని తెస్తే వారికి మా జిల్లావారి తరఫున అభినందనలు తెలుపవలసి ఉంటుంది. కావలి—కనుపూరు కాలువకు ఒక కోటి, పది లక్షల రూపాయలు కావచ్చు. ఈ రెండు స్కీములు ఒకేదఫా చేయడానికి అవకాశం లేదని మాకు తెలుసును. రెండవ పంచవర్ష ప్రణాళికలో irrigation కిచ్చిన మొత్తం అంతా నాగార్జునసాగర్‌కి పోతుంది కనుక మరొకటి చేయడానికి వసతి లేదని కూడా తెలుసును. అందువల్ల కనుపూరు కాలువనైనా రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసినదిగా వారికి మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి విషయములో కూడా మన రాష్ట్రం చాలా అభివృద్ధి చెందుతున్నది. దానిలో కూడా పెద్ద స్కీములవల్ల చిన్న స్కీములకు ఆటంకం కలుగుతున్నది. Rural Electrification లో అనుకున్నంత చురుకుగా పని జరగడము లేదు. మన ఇరిగేషను మంత్రిగారు rural electrification కు యీ సంవత్సరం బడ్జెటులో కొంత డబ్బును కేటాయించినారు. ఆ మొత్తము చాలదని నా అభిప్రాయము. మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యిందాక శ్రీ దొరగారు చెప్పినట్లు కేవలం లైట్లవల్లనే కాదు. Rural electrification కు యింకా ఎక్కువ మొత్తం నిర్ణయించాలని ప్రభుత్వము వారిని కోరుతున్నాను. సహకార వ్యవసాయముగురించి ప్రజలలో చాలా ఆందోళన సాగుతున్న విషయం అందరికీ తెలిసినదే. సహకార వ్యవసాయం అంటే యేమిటో తెలియకుండా criticism బయలు దేరుతున్నది. ఇది vested interests వల్ల వస్తున్నదా లేక ప్రజలకు తెలియక వస్తున్నదా అని యోచన చేయవలసి ఉన్నది. Compulsion అనేది లేదని శ్రీ నెహ్రూగారు పదే పదే చెబుతున్నారు. అందరూ కలిసి చేసుకుంటేనే సహకార వ్యవసాయం అవుతుందిగాని దానిలో నిర్బంధం యేమీ లేదని వారు చెబుతున్నారు. కాని critics "ప్రారంభంలో యిట్లానే పెడతారు, తరువాత నిర్బంధం వస్తుంది" అని ప్రచారం చేస్తున్నారు. అందువల్ల సహకార వ్యవసాయం వల్ల కలిగే సౌకర్యములను గురించి నచ్చ చెప్పడానికి గ్రామాలలో ఎక్కువగా publicity చేయడం అవసరముగా కనబడుతున్నది. దేశంలో జరుగుతున్న ఆందోళనను ప్రారంభంలోనే ఖండించకపోతే ఉత్తరోత్తరా దేనికి దారి తీస్తుందో భయముగా ఉన్నది. దానిని గురించి ప్రభుత్వము తీవ్రముగా యోచించవలసినదని ప్రార్థిస్తున్నాను. విద్య విషయములో జరుగుతున్న ఒక చిన్న పొరపాటును వారి దృష్టికి తెస్తున్నాను. ఆంధ్ర, తెలంగాణములు కలిసి పెద్ద రాష్ట్రము ఏర్పడినప్పుడు హైదరాబాదు మనకు వస్తున్నది, అభివృద్ధి పొందవచ్చును అని సంతోషించాము. తెలంగాణా ప్రాంతీయ సంఘమును ఏర్పాటుచేయాలన్న వారి కోరికను

సమ్మతించాము. ఆంధ్ర విశ్వ విద్యాలయమూ శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయము, ఉస్మానియా విశ్వ విద్యాలయము మన కున్నవి. మొదటి రెండింటిలో merits ను బట్టి seats యిస్తున్నారు. కాని ఉస్మానియా విశ్వ విద్యాలయములో మాత్రము ముందు తెలంగాణా వారికి preference యిచ్చి unfilled seats ఉంటే ఆంధ్రకు యివ్వమని నిర్ణయం ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఇది నా అనుభవములో తెలుసుకున్న విషయం. నేను దీనినిగురించి తెలంగాణా నాయకులు శ్రీ అచ్యుతరెడ్డిగారిని అడిగినాను. వారు ఆ మాదిరి నిర్ణయం లేదని అది యే విధముగా జరుగుతున్నదో నాకు తెలియదని వారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : అయితే, ఆంధ్రకు కొన్నిజిల్లాల నుంచి, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాలకు కొన్ని జిల్లాల నుంచి రావాలని ఏదయినా నిర్ణయం ఉందా ?

శ్రీ వి. కోదండరామిరెడ్డి : ఆ నిర్ణయం ఏమీ లేదు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయములో విశాఖ పట్టణము నుంచి వచ్చిన వారిని చేర్చుకుంటారు. అట్లాగే తిరుపతి నుంచి పోయినవారు వాల్తేరు యూనివర్సిటీలో చేరవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, హైదరాబాదులో చదువుకుందామని మా పిల్లకాయలు మమ్ములను శ్రమ పెడుతున్నారు. ఇక్కడి వారు ఆంధ్ర ప్రాంతానికి chance లేదంటున్నారు. Unfilled seats యిస్తామంటున్నారు. కాని యీ రోజులలో unfilled seats ఉండవు. ఇది తెలంగాణా వారి మీద ద్వేషముతో చెబుతున్నది కాదు. అందరికీ సమానత్వం చేయండి అంటున్నాము. తరువాత కనుపూరు కాలువ గురించి ముఖ్య మంత్రిగారు శ్రద్ధ వహించి దానిని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : అధ్యక్షా, మీరు యూనివర్సిటీ సంగతి చెప్పారు. అది కాదు. ఈ యూనివర్సిటీలో pass అయినా తెలంగాణా domicile గా 10 ఏళ్లుండాలంటున్నారు. ఇక్కడ pass అయిన మనపిల్లలు తెలంగాణా వాళ్ళు కాకపోతే seats లేవన్నమాట.

మిస్టర్ స్పీకర్ : శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి ఆ ప్రాంతం జిల్లాల నుంచే రావాలని ఉందా? విశాఖపట్టణంలో ఉన్న యూనివర్సిటీకి ఆ ప్రాంతం వారే రావాలని ఉందా? అట్లా ఉంటేయిది కూడా Reasonable అనే చెప్పాలి. అది ఉన్నదో లేదో మీకు తెలుసునా ? విశాఖపట్టణం Engeneering College లో seats కొన్ని జిల్లాలకే restrict అయినవా ?

శ్రీమతి సి. అమ్మన్నరాజా : విశాఖపట్టణం Engineering Collge లో restriction లేనేలేదు.

మిస్టర్ స్పీకర్ : కాకినాడకి ఉన్నదా?

శ్రీమతి సి. అమ్మన్నరాజా : లేదు.

మిస్టర్ స్పీకర్ : లేకపోతేవారు ఆలోచించాలి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : Domicile question ఉన్నది. యూనివర్సిటీ question కాదు.

మిస్టర్ స్పీకర్ : దానిని బట్టి domicial question విశాఖపట్టణం వారు అక్కడ తహసీల్దారునుంచి certificats తెచ్చుకోవాలి. అదే విధముగా నెల్లూరుజిల్లా వారు తెచ్చుకోవాలి. ఎక్కడ నుంచి వచ్చినా చేర్చుకుంటారు అనేది ఒక సిద్ధాంతము, కొన్ని ప్రాంతాలకు ఒక యూనివర్సిటీ మరి కొన్ని ప్రాంతాలకు మరొక యూనివర్సిటీ అనేది మరొక సిద్ధాంతం, అందరూ హైదరాబాదు రావాలనుకుంటారు. అదంతా వారువారు ఆలోచించాలి.

*శ్రీ యస్. పి వెంగళ్రాయనాయుడు : అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగముపైన Thanks Motion బలపరుస్తూ మాట్లాడుతున్నాను. ఆంధ్ర రాష్ట్రము ఆంధ్ర ప్రదేశ్ అయిన తరువాత కూడా చాలా అభివృద్ధి చెందుతున్నది. మన ముఖ్యమంత్రిగారు ధైర్యముతో అన్ని రంగాలలోనూ అభివృద్ధిని తెచ్చేందుకై ప్రయత్నిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు. ముఖ్యముగా P. W. D. విద్యుచ్ఛక్తి, విద్య, వ్యవసాయములలో మనం చాలా ముందంజ వేస్తున్నామని నా అభిప్రాయము. ఎక్కడ చూసినా, మనకు ధాన్యం కొరత లేకుండా అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడుతున్నారు. అవి పూర్తయితే మన రాష్ట్రానికే కాకుండా బయటి రాష్ట్రాలకు కూడా మనము ధాన్యము సరఫరా చేయడానికి వీలుంటుంది. మన ప్రభుత్వము చిన్న రకము ప్రాజెక్టులను నిర్మిస్తున్నది. అందుకు మన P. W. D. మంత్రిగారైన శ్రీ నరసింహారావుగారిని అభినందిస్తున్నాను. వారు యింకా పట్టుదలలో ధైర్యముగా ఈ కృషిలో ముందుకు పోగలరని ఇంకా అధికముగా పనులు ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను. చాలా గ్రామాలకు electricity ని కూడ సరఫరాచేయుచున్నారు. ఎంత సరఫరాచేసినా ఇంకా రాష్ట్రములోని అనేక ప్రాంతాలనుంచి electricity వారి వారి గ్రామాలకు కావలెనని కోరుచున్నారు. దేశము అభివృద్ధి చెందవలెనన్న ఈ electricity వ్యాప్తి నొందాలి. వ్యవసాయమునకే కాకుండా industries లో కూడ దీనియొక్క

ఉపయోగించుకొనుచున్నవి. చిత్తూరు తాలూకా చాల వెనుకబడిన ప్రాంతము. ఇదివరకు అనంతపురముజిల్లాలో కరువులు వచ్చేవి. అక్కడ Famine కు సంబంధించిన ఒక డిపార్టుమెంటువుండేది. చిత్తూరుజిల్లాలో అప్పుడు బాగా సకాలములో వర్షాలు కురిసి పంటలు బాగా పండేడివి కాని ఇప్పుడు అనంతపూర జిల్లాలో వర్షాలు కురుస్తున్నవి ఆ పాము పరిస్థితి మా చిత్తూరు జిల్లాకు సంభవించినది. సకాలములో వర్షాలు కురవకపోవుటచే పైరులు పండించుకొనుటకు వీలుండుట లేదు. చాల యిబ్బందులు పడుతున్నాము. ఆ ప్రాంతానికి పెద్ద ప్రాజెక్టులు వచ్చే సూచన లేమీలేవు. బావులలోని నీరు తోడుకొని వ్యవసాయము చేసుకొనవలెను. ఈ electricity ని గ్రామాలకు సరఫరా చేస్తే వ్యవసాయమునకు ఉపయోగించుకొనవచ్చును. చిత్తూరుజిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఈ electricity ని యిస్తున్నారు. ఈ అదృష్టము కొందరి శాసనసభ్యులకు మాత్రమే వుంది. చిత్తూరు తాలూకా పెద్ద తాలూకా నా నియోజకవర్గము వెనుకబడిన ప్రాంతము, మెట్ట ప్రాంతము. నా నియోజకవర్గములో ఏమైనా స్కీములు అమలు చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. వారు చేస్తామని చెపుతున్నారు. కాని ఇంత వరకు సాధ్యపడలేదు. ఇప్పుడు electricity Board ఏర్పడింది. ఇది వరకు ప్రభుత్వమే చూస్తున్నది. ప్రభుత్వము చూసేటప్పుడు అన్యాయము జరుగకుండావుండేది. ఈ Electricity Board లో శాసనసభ్యులు సభ్యులుగా వుండకూడదని ఆంక్ష పెట్టారు ఎందుకు పెట్టారో నాకు అర్థము కావడములేదు వీరు దేశ పురోభివృద్ధికి తోడ్పడు వారేకదా. ఈ Electricity Board కి ఆ శాఖామంత్రిగారు Chairman గా వుండాలి ఒకరిద్దరు సభ్యులకు అవకాశము కల్పించాలి. అప్పుడు పని సక్రమముగా జరుగుతుంది. ఉద్యోగులలో ఏర్పాటుచేస్తే పని సక్రమముగా ఎన్నటికి సాగదు. విద్యావిషయికముగా చాల ముందుకువచ్చినాము. మన ముఖ్యమంత్రిగారు దయతో universities స్థాపించారు. కాలేజీలు ఎక్కువగా స్థాపిస్తున్నారు. సాంకేతిక విద్యకు సంబంధించిన కాలేజీలు ఏర్పాటుచేస్తున్నారు. Medical Colleges ఏర్పాటు చేయుటచేత మన దేశములో డాక్టరు కొరత కొద్ది కాలములోనే తీరిపోతుంది. అన్ని కాలేజీలు తిరుపతిలోనే పెట్టుచున్నారు. ఏ కాలేజి ప్రారంభించినా శ్రీ వేంకటేశ్వరస్వామివారి డబ్బును యిస్తున్నారు. వేంకటేశ్వర్లు వారికి ఒక్క తిరుపతివారే డబ్బును యిచ్చుట లేదుగా? ఒక్క చంద్రగిరి తాలూకా వారేయిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ : లాహోరునుంచి కూడ ప్రజలు వచ్చి డబ్బుయిస్తారు.

శ్రీ [illegible] వెంగళ్వాలాయనాయుడు : భారతదేశము యొక్క నలుమూలలనుంచి భక్తులు వచ్చి, దేవుడికి డబ్బు యిస్తూవుంటారు. ఆ దేవునికి వచ్చే

డబ్బును ఆ ఒక్క తిరుపతిలోనే కాలేజీలు పెట్టి డబ్బుఖర్చుపెట్టవలయునా చిత్తూరులో కూడ కొన్ని కాలేజీలు పెట్టకూడదా? అందుచేత వారుఆలోచించి చిత్తూరు పట్టణమును దృష్టిలో పెట్టుకొని అక్కడ కూడ ఒక కాలేజీని పెట్టడానికి ప్రయత్నిస్తారని సవినయముగా మనవి చేయుచున్నాను. ఒక్క తిరుపతిలోనే కాలేజీలు అన్నీవుంటే రద్దీ ఎక్కువయిపోయి పిల్లలు చెడిపోవడానికి కారణాలు వున్నవి. దానివలన strikes మొదలగునవి చేయడానికి అవకాశము వుంటుంది. చిత్తూరులో 14 హైస్కూల్సు వున్నవి. ఎవరైనా కాలేజీకి పోయి చదువుకోవాలంటే 140 మైళ్ళ దూరము పోయి చదువుకోవాలి. అధమము అక్కడ ఒక్క పోలిటెక్నిక్ కళాశాలను అయినా ఏర్పాటు చేయగలరని కోరుచున్నాను. High schools ప్రాథమిక పాఠశాలలు పిరివిగా స్థాపిస్తున్నారు. దీనికి విద్యామంత్రిగారిని అభినందిస్తున్నాను. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో ఇంకొకయిబ్బందివుంది. మద్రాసు యూనివర్శిటీలో 14క్క సంవత్సరములు పూర్తి అయితేగాని కాలేజీలో ప్రవేశము దొరకదు. S. S. L. C. pass చేసే విద్యార్థులు యింత వయస్సు కలిగివుండాలంటున్నది. అదే మాదిరిగా శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ వైస్ చాన్సలర్‌గారు పెట్టినారు. అటువంటప్పుడు S. S L. C కి ఆ అంతను పెడితే బాగుంటుంది. అప్పుడు పరీక్షకు పొమ్మంటారా. పరీక్ష ప్యాసు అయితే మద్రాసు ప్రభుత్వములో S. S. L. C. register ఇస్తారు ఎక్కడయినా ఇంకొక కాలేజీలో చేరి చదువుకో వచ్చు. అంతే కాని వీరికి eligibility లేదనడము లేదు. ఇప్పుడు ఆంధ్రాయూనివర్శిటీలో age ristiction లేదు. అక్కడకు పోయి చదువుకొన వచ్చును. అదే విధంగా మైసూరు యూనివర్శిటీలో కూడ లేదు. కాని శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీలో వారు ఎలిజిబిలిటి స్టాంప్ రిజిష్టరులో వేయకుండ వుండటం, ఆంధ్రాయూనివర్శిటీలోగాని, మైసూరుయూనివర్శిటీలోగాని చేరకుండా వుండేందుకు 14క్క సం॥లు వచ్చే వరకు మీకు ఎలిజిబిలిటి సర్టిఫికేట్లు ఇవ్వము, అంత వరకు మీరు ఇక్కడే వుండాలని బిడ్డలను నిర్బంధిస్తున్నారు. ఒకటి రెండు సంవత్సరాలు వూరికే వుండటంవల్ల పిల్లలకు విద్యయందు ఆసక్తి పోయి చెడిపోటానికి అవకాశము వుంది. ఈ విషయా లన్నిటిని ఆలోచించి విద్యామంత్రిగారు విశ్వవిద్యాలయం వారితో మాట్లాడి, పిల్లలకు ఏటువంటి అంతలు విధించకుండా వుండాలని, ఏదైనా అంత పెట్టదలచుకొంటే S. S. L. C. పరీక్షలకి పోయేముందు పెట్టాలి కాని పరీక్ష pass అయిన తరువాత వారికి ఎలిజిబిలిటి ఇవ్వక పోవటం అన్యాయంగా వుందని వారికి చెప్పాలని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందినా industries లో అభివృద్ధి చెందకుండా వుంది. తెలంగాణాలో చెప్పుకోతగ్గ industries కొన్ని,

వున్నాయి కాని ఆంధ్రాలో లేవు. కేవలం వ్యవసాయం మీద ఆధారపడిన ప్రదేశమూ బాగుపడలేదు. వ్యవసాయంతోపాటు Industries కూడ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధిలోనికి రావటానికి అవకాశం వుంది. వ్యవసాయానికి కొన్ని లక్షలను కేటాయించామని, బెజవాడలోగాని, సింగరేణి కాలరీస్ దగ్గరగాని ఒక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పుతామని ముఖ్యమంత్రిగారు గత బడ్జెటు సమావేశంలో సెలవిచ్చారు. అన్ని రంగాలలో అభివృద్ధిలోనికి పోవటానికి మన ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనటానికి ఇదే నిదర్శనము. ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేస్తున్నా కొంత మంది సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించటం చూస్తుంటే నాకు ఆశ్చర్యం కల్గుతున్నది. బడ్జెటులో రూ. 100 లు కేటాయించినప్పటికీ కొన్ని లక్షల రూపాయలను ఖర్చు పెట్టటానికి వీలుంది. అదే విధముగా కొన్ని లక్షలను కేటాయించినప్పటికీ కొన్ని కోట్లను ఖర్చుచేయటానికి వీలుంటుంది. ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనను ముఖ్యమంత్రిగారు ఖచ్చితముగా సాధిస్తారని, త్వరలోనే పని ప్రారంభింపచేస్తారని ఆశిస్తున్నాను.

జిల్లా పరిషత్ బిల్లు ఈ సమావేశంలోనే చర్చకు రాబోతున్నది. ఇది చాలా సంతోషించవలసిన విషయము. ఎచ్చటనో మారుమూలనున్న చిత్తూరు జిల్లా వారు ఒక చిన్న పాఠశాలను పెట్టుకోవాలన్నా, చిన్న రోడ్డు వేసుకోవాలన్నా హైదరాబాదులో వున్న ప్రభుత్వానికి అర్జీపెట్టుకొని పని జరిపించుకోవటం కష్టం. అందుచేత ముఖ్యమైన చిన్నచిన్న పనులను అక్కడ ప్రజలే చేసుకొనటానికి వీలుగా ఈ జిల్లా పరిషత్‌లను ఏర్పరచినందుకు సంతోషము. దానికి అధ్యక్షుడుగా ఒక non official వుండాలని సెలక్టు కమిటి సిఫార్సుచేసినందుకు కూడ చాలా సంతోషము. మునుపు జిల్లా బోర్డులలో పనులు సక్రమంగా జరిగేవి. ప్రభుత్వము చేసే దానిలో కంటే జిల్లా బోర్డులు చేసే పనులలోనే ఆనాటి ప్రజలకు ఎక్కువ నమ్మకం వుండేది. ఇప్పుడు కూడ ప్రజలకు అటువంటి నమ్మకాన్ని కల్గించటానికి ఆ పరిషత్‌లోని సభ్యులు ఉత్సాహంతో సక్రమంగా పనులు సాధిస్తారని ఆశిస్తున్నాను.

3

P. W. D. విద్యుచ్ఛక్తికి సంబంధించిన కార్యక్రమాలలో ప్రభుత్వము యింకా ఎక్కువ శ్రద్ధ తీసికోవాలని మనవి చేస్తున్నాను. నా నియోజక వర్గం అయిన వేపంచేరి, ఆ చుట్టు ప్రక్కల గ్రామాలలో విద్యుచ్ఛక్తి పనులు, లోకల్ డెవలప్‌మెంట్ పనులు చేస్తారని ఆశిస్తున్నాను. అన్ని ముఖ్యమైన పట్టణాలలో పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మన ఆర్థిక మంత్రిగారైన బ్రహ్మానందరెడ్డిగారికి ఇతర మంత్రులకు అటువంటి మంచి పనులు చేయటానికి అవకాశం ఇవ్వాలని, వారి కళ్ళెంను గట్టిగా పట్టుకోకుండా, కొద్ది వదులుగా పట్టుకోవాలని, కోరుతూ ఇంతటితో సెలవు తీసు

شری میر احمد علی خان (ملک پیٹھ)

جناب صدر - جناب گورنر صاحب نے دونوں ایوانوں کے سامنے جو ایڈریس پیش کیا ہے اوس پر جو اظہار تشکر کی قرارداد پیش ہوئی ہے میں اوسکی تائید کرتا ہوں جناب گورنر صاحب کا اڈریس اون ترقیات کے کاموں کی ایک تفصیل ہے جو ہماری حکومت نے انجام دئے ہیں۔ اس میں ترقیاتی کاموں کے مختلف پہلووں پر جو روشنی ڈالی گئی ہے اوس کا مطالعہ ہم سب کے لئے باعث امتنان و مسرت ہے۔ اس وجہ سے کہ ایک بڑا اسٹیٹ بناتے وقت جو توقعات ہم نے قائم کی تھیں۔ وشال آندھرا سے جو امیدیں وابستہ کی گئی تھیں کہ پہلا اسٹیٹ ہندوستان کا ایک بڑا اسٹیٹ بن جائے گا وہ آہستہ آہستہ پوری ہو رہی ہیں سب سے اہم چیز جس کی طرف انہوں نے پہلے توجہ دلائی ہے وہ یہ کہ ہمارے اسٹیٹ میں امن و امان کی صورت حال بہت ہی اچھی ہے۔ آج اگر ہم اپنے اسٹیٹ کا دوسرے اسٹیٹ سے مقابلہ کریں تو ہم کو معلوم ہوگا کہ ہم کس قدر پر امن زندگی آندھرا پردیش میں گزار رہے ہیں۔ اس میں شبہ نہیں کہ اس میں بہت بڑا دخل خود آندھرا پردیش کے شہریوں کا بھی ہے اون کی فطرت ۔ اون کی طبیعت روادار واقع ہوئی ہے۔ نہ صرف مذہبی بنیادوں پر۔ نہ صرف لسانی بنیادوں پر بلکہ سیاسی اختلافات کے سلسلہ میں بھی وہ ایک دوسرے سے اسی طرح رواداری برتتے ہیں۔ ایک دوسرے کا لحاظ رکھتے ہیں۔ ایک دوسرے کے ساتھ مروت کے ساتھ پیش آتے ہیں۔ اسٹیٹ میں امن و امان قائم کرنا ایک بڑی ضرورت ہے اس کو پورا کرنے کی امید ہم اس لئے کرتے ہیں کہ امن و امان ہی ایسی چیز ہے جس کی وجہ سے ترقیات کی طرف قدم اٹھتا چلا جاتا ہے لینڈ ریفارمس ۔ معاشی ترقی مختلف بڑے بڑے پراجکٹس کی تکمیل۔ تعلیمی ترقی کے لئے امن و امان کی صورت حال اہمیت رکھتی ہے۔ جس کی وجہ سے ہم ان تمام چیزوں میں ترقی کرتے چلے جا رہے ہیں۔ چنانچہ اگر جناب والا لینڈ ریفارمس کے مسئلہ کو ملاحظہ فرمائینگے تو معلوم ہوگا کہ اس سلسلہ میں آندھرا پردیش کی گورنمنٹ نے جو قدم اٹھایا ہے وہ بعض دوسری

سلسلہ میں میں یہ گذارش کروں گا کہ تلنگانہ کے طلباء کے لئے عام طور پر یہ دقت ہے کہ وہ اپنے کوالیفکیشنس کی بنا پر یا اپنے ہی قابلیت کی بنا پر ممکن ہے کہ آندھرا کے اڈوانس طلباء کے معیار پر نہ اتر سکیں۔ چونکہ نمبروں کے لحاظ سے داخلہ ہوتا ہے اسلئے اگر اس کو اوپن (open) کر دیا جائے تو ممکن ہے تلنگانہ کے طلباء کو محروم ہونا پڑے۔ اس کو اس طرح رفع کیا جاسکتا ہے کہ موجودہ تعداد کو گھٹائے بغیر طلباء کی تعداد کا اضافہ کیا جائے۔ اور آندھرا کے طلباء کے لئے اس میں ایک ریزرویشن ایسا ہونا چاہیئے کہ اتنے پرسنٹ داخلہ آندھرا کے طلباء کو جامعہ عثمانیہ میں دیا جائے۔ یہ اس لئے ضروری ہے کہ شہر حیدرآباد صرف تلنگانہ کی راجدھانی نہیں ہے بلکہ پورے آندھرا پردیش کی راجدھانی ہے۔ اسلئے بہت سے لوگ کو یہاں اپنے بچوں کو تعلیم دلانے کی ضرورت ہوتی ہے جو لوگ یہاں کے ملازم ہیں۔ کاروبار یا وکالت وغیرہ کے سلسلہ میں یہاں پر قیام کر چکے ہیں اگر ان کے بچوں کو یہاں کی پیدائش نہ ہونے کی وجہ سے یا مقررہ سالوں کی سکونت نہ ہونے کی وجہ سے شرکت سے محروم کر دیں تو یہ چیز ان کے لئے نقصان کا باعث ہوگی۔ اس سلسلہ میں میری تجویز ہے کہ ایک تعداد مثلاً دو سو یا تین سو کی مقرر کی جائے کہ آندھرا سے اتنے طلباء جامعہ عثمانیہ میں لئے جائینگے لیکن اس کے ساتھ ہی موجودہ تعداد میں جو تلنگانہ کے طلباء ہیں [illegible] بڑھائی جائے اور [illegible] اضافہ کیا جائے۔ اس سلسلہ میں خرچ کا اضافہ ہوگا لیکن اس کو برداشت کیا جاسکتا ہے۔ [illegible] ہزاروں [illegible] انجینیروں۔ ڈاکٹروں [illegible] کاروباری لوگوں کی سہولت کے لئے جو [illegible] کے علاقے سے آئے ہیں اور راجدھانی ہونے کی وجہ سے یہاں قیام رکھتے ہیں یا آئندہ بھی رکھینگے ان اخراجات میں اضافہ کے لئے تیار رہنا چاہیئے۔ یہ یونیورسٹی جو کہ راجدھانی کی یونیورسٹی ہے دوسری یونیورسٹیز کے مقابلہ میں اس میں فرق ہے۔ راجدھانی کی یونیورسٹی ہونے کی وجہ سے سب کو سہولت ملنا چاہیئے اور سب کو اس میں شرکت کا موقع ملنا چاہیئے۔ اس کا دوسرا فائدہ یہ ہوگا کہ تلنگانہ اور آندھرا کے طلباء میں یگانگت بڑھے گی اور آپس میں ملنے جلنے کا موقع بھی جامعہ عثمانیہ میں ان دونوں کو ملے گا۔ ہمارے آپسی تعلقات بڑھانے کے لئے یہ اتحاد ضروری ہے۔ ہمارے طلباء ہمارے آئندہ کے مستقبل کے کاروبار چلانے والے لوگ ہیں۔ اگر اسٹوڈنٹ لائف (Student life) کے زمانے میں ان کا آپس میں زیادہ میل جول رہے گا تو یہ ہمارے لئے بہت ہی کارآمد ہوگا۔ یہ چیز ہمارے مختلف علاقوں کی یگانگت کے لئے کارآمد ہوگی۔ اس لحاظ سے خرچ کے سوال پر غور کئے بغیر اور تلنگانہ کے طلباء کی موجودہ تعداد کو متاثر کئے بغیر اس ریزرویشن کے ساتھ

Mr. Speaker. Government servants are already having . ...

Sri Mir Ahammad Ali Khan: What I say that it must be extended so that the other students also who are in some way or other connected with the capital may get a chance and we must be prepared to bear the expenditure for extension of buildings, if there be need to do so, since this is the University which is situated in the Capital.

میں جناب والا کی توجہ مسئلہ پر بھی منعطف کرانا چاہتا ہوں کہ آج ہمارے اسٹیٹ میں ہماری حکومت کی جانب سے جو ترقیاتی کام تعمیرات کے سلسلہ میں روڈس کے سلسلہ میں آبپاشی کے سلسلہ میں برقی کے سلسلہ میں ہو رہے ہیں وہ

خوش آئند ہیں۔ اس سلسلہ میں جو مزید توجہ کی جارہی ہے وہ بھی لائق مبارکباد ہے۔ مجھے امید ہے کہ ہمارے نوجوان منسٹر صاحب جن کی ذمہ داریاں بعض محکمہ جات کی شمولیت کی وجہہ سے اور بھی بڑھ گئی ہیں اسمیں زیادہ سے زیادہ دلچسپی لیکر ہمارے اسٹیٹ کو پبلک ورکس کے سلسلہ میں پورے ہندوستان میں ایک اچھے نمونہ کا اسٹیٹ بنائینگے۔ اس خصوص میں مجھے امید ہے کہ اونکی مزید دلچسپیوں کی وجہہ سے اور مزید نمایاں صرف کرنیکی وجہہ سے ہم کو مائنر اریگیشن (Minor irrigation projects) اور دوسرے امور میں بھی زیادہ سے زیادہ کامیابی ہوگی۔

طبابت کے سلسلہ میں بھی ہماری ریاست میں کافی ترقی ہوئی ہے۔ میڈیسن کے سلسلہ میں خصوصاً تلنگانہ میں اچھے انتظامات دن بدن ہوتے جارہے ہیں۔ میں اس سلسلہ میں ایک گزارش کرنا چاہتا ہوں کہ تلنگانہ میں یونانی سسٹم میں کافی ترقی ہوئی ہے۔ اس پر سابق میں لاکھوں کروڑوں روپیہ صرف ہوئے ہیں۔ اوس کو مینٹین کرنیکی ضرورت ہے۔ اوسکے اسٹینڈرڈ کو گرنے نہیں دینا چاہیے کیونکہ جنوبی ہند میں بھی ایک ایسا مقام ہے جہاں طبابت میں کافی ترقی ہوئی ہے اسلئے جہاں تک ہوسکے اسی اسٹینڈرڈ کو مینٹین کرنا چاہیئے اور اس کے انتظامی کاروبار میں مدد دے کر اس کو آگے بڑھانا چاہیئے کیونکہ آیورویدک اور یونانی میڈیسن یہ دونوں ڈاکٹری سسٹم کو سہولت کرتے ہیں اس کی وجہہ سے عوام کو خصوصاً دیہاتی عوام کو سہولتیں پہونچتی ہیں۔ مجھے امید ہے کہ حکومت اسکے لئے مزید کوششیں کریگی اور اب تک جو کام ہوتا رہا ہے اس میں مزید اضافہ کیا جائیگا۔

آخر میں یہ عرض کروں گا کہ چونکہ میں حیدرآباد شہر کی ایک کانسٹی ٹیونسی سے منتخب ہوکر آیا ہوں اس لئے یہاں کے شہریوں کی توقعات کو حکومت کے سامنے لانا چاہتا ہوں۔ اون کے جو مسائل ہیں بیروزگاری کے مہنگائی کے اور اس سلسلہ میں وہ لوگ جو تکلیف برداشت کر رہے ہیں اوسکی طرف توجہ دلاکر میں اپنی تقریر ختم کرنا چاہتا ہوں۔ جناب فینانس منسٹر صاحب نے گزشتہ بجٹ سشن کے وقت یہ فرمایا تھا کہ شہر حیدرآباد کی بیروزگاری اور یہاں کی مصیبت کو دور کیا جائیگا خصوصاً پرانے شہر کے جو حالات ہیں اونکا احساس حکومت رکھتی ہے اور اس کے لئے کسی بھی رقم سے دریغ نہیں کرے گی۔ میں اونھیں یاد دلانا چاہتا ہوں کہ وہ اس سلسلہ میں جلد کوئی قدم اٹھائیں اور کوئی پریکٹیکل اسکیم شروع کریں تو ٹھیک ہے میں سمجھتا ہوں کہ چھوٹی اسکیمات کو جلد روبہ عمل لاکر عوام کو فوری فائدہ پہونچانا بہتر ہوگا بہ مقابل اون بڑی بڑی اسکیموں کے جن کے نتائج کئی سالوں میں نکلینگے۔ اس لئے میری گذارش یہ ہے کہ جو لوگ اس وقت مصیبت میں مبتلا ہیں اون کو فوری فائدہ پہونچانا بہتر ہوگا بہ نسبت اسکے کہ ایک بڑا فائدہ اونکو آگے پہونچایا جائے۔ میں اونھیں یاد دہانی کرنا چاہتا ہوں کہ اسکی طرف جلد قدم اٹھایا جائے۔

بہت خوشی کی بات ہے کہ حکومت نے سستے غلے کے سلسلہ میں دوکانوں کا آغاز کیا ہے۔ مجھے امید ہے کہ ان دوکانوں کو ایک مقررہ مدت تک نہیں بلکہ جب تک اسکی ضرورت ہے باقی رکھا جائیگا۔ اسکی وجہہ سے تھوڑا بہت فائدہ غریب لوگوں کو پہونچ سکتا ہے۔ یہ جو قدم اٹھایا گیا ہے بہت اچھا قدم ہے۔

میں شکریہ ادا کرتا ہوں کہ اسپیکر صاحب نے مجھے ان خیالات کے اظہار کا موقع عطا فرمایا۔

*శ్రీ మహమ్మద్ రహమ్‌తుల్లా షేక్ (కదిరి): అధ్యక్షా, సమయాభావంవల్ల, గవర్నరు గారి ప్రసంగాన్ని గురించిన అభినందన తీర్మానాన్ని బలపరుస్తూ ఒకటి రెండు సూచనలు మాత్రము చేయదలచుకున్నాను. వ్యవసాయక ఆహారోత్పత్తి గురించి రెండు మాటలు చెప్పదలచినాను. ఇంతకుముందు మాట్లాడిన కొందరు సోదర సభ్యులు అధిక ఆహారోత్పత్తికిగాను చెరువులు పెద్దసంఖ్యలో వేయవలెనని అవి యిప్పుడు రైతులకు సరిగా ఉపయోగపడుటలేదని చెప్పినారు. అయితే నేను మాత్రం ఒక కొత్త సూచన చేస్తున్నాను. ఇటు తెలంగాణాలోను అటు ఆంధ్రలోను వేలాదిచిన్న చెరువులు శిథిలావస్థలో చాలా ఉన్నాయి. 50, 60 సంవత్సరముల క్రిందట యీ చెరువులను రిపేరు చేసి ఆస్తీకాలు, ఆయకట్టు నిర్ణయించి టాంక్ రెస్టొరేషన్ డిపార్టుమెంట్ వారు ఒక మెమోరాండమ్ తయారు చేయించారు. అయితే ప్రతి సంవత్సరం అంగుళమో పావంగుళమో సిల్టు వేయడంవల్ల చాలా చెరువులు యిప్పుడు పూడిపోయినవి. సిల్టు తీయవలెనంటే చాలా ఖర్చు అవుతుందని చెబుతున్నారు. సిల్టు క్లియరెన్స్ జరిగినట్లయితే వెంటనే ఎంతో భూమి సాగుకు లాయక్ అవుతుంది. కొన్ని చెరువులకు పై భాగములలో అడవులు దిగువభాగములలో సాగుభూములున్నాయి. వాటి అలుగులను రెండు మూడంగుళములు ఎక్కువ చేసినట్లయితే హెచ్చు భూమి సాగవుతుందని ప్రభుత్వము వారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను. 50, 60 సం.ల క్రిందట టాంక్ రెస్టొరేషన్ డిపార్టుమెంటువారు నిర్ణయించిన ప్రకారం అంత ఆయకట్టుకు నీరు సప్లయి అవునట్లుచూడవలసి వున్నది. ఇందువల్ల వెంటనే ఫలితములు కనపడతా యని అధిక ఆహారోత్పత్తి సాధ్యపడుతుందని మనవి చేస్తున్నాను.

బావులు త్రవ్వటకు గాను 750 రూపాయల చొప్పున సబ్‌సిడీ యిస్తున్నారు. ఈ సబ్‌సిడీకిగాను మొదట రైతులు ట్రియల్ పిటర్ వేసి నాలుగైదు నిలువుల లోతు త్రవ్వుతున్నారు. నాలుగవ నిలువులోనో మరెక్కడో నీరు పడితే సంతోషించి సబ్‌సిడీ తీసుకుని బావి పూర్తి చేస్తున్నారు. తరువాత 5 వ నిలువుతో స్ప్రింగ్ లేకుండా పోతున్నది. తత్ఫలితంగా బావి ఎండిపోవడం జరుగుతున్నది. ప్రభుత్వమిచ్చిన సబ్‌సిడీకి, రైతు వెచ్చించిన డబ్బుకు, తగిన ఫలితం లేకుండా పోతున్నది. ఇట్టి నష్టములు సంభవించకుండా ప్రభుత్వమువారు ప్రతి బావికి బోరింగ్ వేయించి నీరు నిరంతరం లభ్యమవుతుందని నిర్ధారణ అయిన పిమ్మట సబ్‌సిడీ యివ్వడం బావి కట్టించడం మంచిది. ఇందువల్ల ప్రభుత్వం ఇస్తున్న సబ్‌సిడీకి తగిన ప్రతిఫలం లభిస్తుంది.

పెద్దపెద్ద ప్రాజెక్టు స్కీములు అమలు పరుస్తున్నారు. సంతోషమే. అందుకు ప్రభుత్వం వారిని అభినందిస్తున్నాను. అయితే 20 వేలు 30 వేలు 40 వేలువంటి తక్కువ మొత్తాలతోనే అయ్యే చిన్న నీటి వనరులెన్నో వున్నాయి. ఈ సంవత్సరం

డబ్బు ఖర్చు పెడితే వచ్చే సంవత్సరము ఫలితం కనిపిస్తుంది. ఇటువంటి పనుల విషయంలో కొంత అశ్రద్ధ జరుగుతున్నది. ఇరిగేషన్ మంత్రిగారు కడప వచ్చినపుడు రాయలసీమలో 1. 6 పెర్సంట్ ఆదాయంవచ్చే స్కీములను తీసుకుంటామన్నారు. అయితే 7 పెర్సంట్ 8 పెర్సెంట్ ఆదాయంవచ్చే స్కీములు వున్నవని వారికి మనవి చేశాము. తప్పెట్ల స్కీముకు 64 వేలు ఎస్టిమేటు వేశారు. దీనివల్ల నాలుగు నూర్లు ఎకరములు సాగవుతుంది. ఈ స్కీమును మంత్రిగారు ప్రారంభం చేయాలని అనుకున్నారు. టైము చాలనందున ఆ పని సాగలేదు. అది ఇంతవరకు అలాగే వున్నది. నల్లవాగు స్కీము 30, 40 వేలతో పూర్తి చేయవచ్చు. ఈ సంవత్సరం పని ప్రారంభిస్తే వచ్చే సంవత్సరానికే ఫలితం లభిస్తుంది. అందువల్ల ప్రభుత్వానికి రైతులకు కూడా మేలు కలుగుతుంది.

రాయలసీమలో మెట్ట ప్రాంతములు మిక్కుటము. నీటి వనరులు తక్కువ అచ్చటి గ్రామములకు ఎలక్ట్రిసిటీ వెంటనే సప్లయి చేయవలెను. కర్నూలులో ఆంధ్ర ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతములలో విద్యుచ్ఛక్తి సరఫరాకు స్తంభములు పాతినారు. ప్రజలు వాటిని చూచి ఎలక్ట్రిసిటీ తమకు వస్తుందని ఆశపడ్డారు. కాని ఇంతవరకు ఎలక్ట్రిసిటీ యివ్వనందువల్ల చాలా నిరుత్సాహ పడుతున్నారు. వెంటనే సబ్ స్టేషన్సు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతములకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయించవలసినదని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో పనులు ఆలస్యమవుతున్నవని చెప్పక తప్పదు. నాకు తెలిసినంతవరకు కడప టౌను మునిసిపల్ ఏరియాలో 889 లైట్లు అదనముగా ఏర్పాటు చేయుటకు మూడువేలు కట్టమన్నారు. ఆ డబ్బు యీయడం జరిగింది. కాని ఇంతవరకు పని జరుగలేదు. ఇటువంటి ఆలస్యము ఇకముందు జరుగకుండా చూడవలెనని ప్రార్థిస్తున్నాను.

అన్ని డిపార్టుమెంటులలోకి రెవెన్యూ డిపార్టుమెంటు మొదటి డిపార్టుమెంటు. రెవెన్యూ డిపార్టుమెంటులో లోయర్ డివిజన్ గుమాస్తాగా ఒక వ్యక్తి దాదాపు 25 సం. ల వయస్సువచ్చు నప్పటికి ప్రవేశిస్తాడు. మూడు నాల్గు సంవత్సరములు అయినా కాని ప్రొబేషను అవదు. తరువాత రెండు మూడు సం. లు రెవెన్యూ యినస్పెక్టరుగా పనిచేయవలసి వుంటుంది. మరికొన్నేండ్లు అయితేనే గాని అతడు అప్పర్ డివిజను క్లార్కు కాడు. అంటే దాదాపు 35 సం. ల వయస్సు వచ్చువరకుగాని అప్పర్ డివిజను గుమాస్తాకాడు. కొంతకాలం అంటే దాదాపు 5, 6 సంవత్సరాలు అప్పర్ డివిజను గుమాస్తాగా వుంటేనేగాని డిప్యూటీ తహశీల్ దారు లిస్టులో చేర్చుటానికి వీలుండదు. అంటే దాదాపు 40 సం. ల వయస్సు వచ్చేసరికి డిప్యూటీ తహశీల్ దారుగా కొద్దినెలలు పనిచేసి వుంటాడు. టెంపరరీగా. ఏటేటా ప్రతి జిల్లాలోను డిప్యూటీ తహశీల్ దారు లిస్టు తయారుచేసి జిల్లా కలెక్టరుగారు బోర్డుకు పంపుతూవుంటారు. దానిలో ఒకొక్కొక్క జిల్లాకు దాదాపు

10, 14 మంది వరకు ఉండవచ్చు. వారిలో 5, 6 గురినో బోర్డువారు సెలెక్టు చేస్తారు. తక్కినవారు. మరల బోర్డువారు లిస్టు అప్రూవ్ చేసేదాకా అప్పర్ డివిజను గుమాస్తాలుగానే వుండవలసి వస్తుంది. ఏ కారణం చేతనైనా ఒక సంవత్సరం బోర్డువారు డిప్యూటీ తహసిల్‌దారును సెలక్టు చేయకపోతే 40 సం. ల వయస్సు దాటిపోవడంవల్ల చాలా మంది అప్పర్ డివిజను గుమాస్తాలుగానే రిటైర్ కావలసివస్తుంది. ఇందువల్ల వారికి ఉత్సాహం తగ్గుతుంది. పనిలో అశ్రద్ధ ప్రబలుతుంది. ఇదేవిధంగా 45 సంవత్సరములు దాటినట్లయితే తహసిల్‌దారు కావటానికి వీలు లేదు. ఇటువంటి ఇబ్బందులు సాధ్యమైనంతగా తగ్గించుటకుగాను ఏజ్ లిమిటేషనుకు కొన్ని సదుపాయములు చేయవలెనని ప్రార్థిస్తున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాస్ (పాతపట్నం-జనరల్): అధ్యక్షా, గవర్నరుగారు చేసిన ప్రసంగానికి అభినందించుచు ప్రతిపాదించిన తీర్మానమును బలపరచుచున్నాను. కొన్ని సూచనలు మాత్రము చేయదలచుకున్నాను. మన ఆంధ్రప్రభుత్వం అన్ని రంగాలలలో అభివృద్ధి సాగిస్తున్నదని ప్రతి శాసనసభ్యుడు గుర్తించవలసిన విషయం. ఇతరరాష్ట్రములతో పోల్చుకున్నట్లయితే అనేక రంగములలో మనం ముందుకు పోతున్నాము. అయితే కొన్నివిషయములలో మనము శ్రద్ధవహించవలసివున్నది. ప్రభుత్వం ఎంత మంచి ఉద్దేశ్యముతో ఉన్నప్పటికి కొంతమంది ఉద్యోగస్తులు సక్రమంగా స్కీములు అమలు జరపక పోవడంవల్లను లేక ప్రజలయొక్క కష్టసుఖములు ప్రభుత్వానికి నివేదించక పోవడంవల్లనో ప్రజలలో అసంతృప్తి పెరుగుచున్నది. ఇందుకు కారకులైన ఉద్యోగస్తులపై చర్య తీసికొనవలసినదని నేను మనవి చేస్తున్నాను. ఈ వేళ మన బడ్జెట్ చూచుకుంటె, 60 కోట్లు మనకు రాబడి ఉంటె, దాదాపు 30 కోట్ల వరకు ఉద్యోగస్తులకే ఖర్చు పెడుతున్నట్లు తెలుస్తుంది. ఉద్యోగస్తులు ఐతే తమ కర్తవ్యం ఎంత వరకు నిర్వహించుకొంటున్నారనే విషయం మనము ఆలోచించవలసి ఉంటుంది. అందరి విషయం నేను చెప్పలేదు. కొంత మంది విషయం నేను చెప్పుతున్నాను. ఉద్యోగస్తులలో కూడా దేశాభివృద్ధి కావాలి, ఈ దేశం మనది, తప్పకుండా దేశాన్ని ముందుకు తీసుకు పోవాలి అనే వాళ్ళు లేకపోలేదు. కాని కొంతమంది ఉద్యోగస్తులు కేవలం తమ జీతాలు గురించి తమ జీవితం గురించి ఎప్పుడూ ఆందోళన చేస్తు, ప్రభుత్వ కార్య కలాపాలలోను, ప్రజల యొక్క కష్ట సుఖాలు తెలుసుకోవడంలోను, ఏ మాత్రం శ్రద్ధ చూపకుండా ఉంటున్నారు. అలాంటి instances కొన్ని చెప్పగలను. అందుకు తార్కాణంగా మా తాలూకా ఆఫీసు విషయం మనవి చేస్తాను. పాతపట్నం తాలూకా ఆఫీసుకు మొన్ననే అనగా ఏప్రియల్ 30 తేదిన మన ముఖ్యమంత్రిగారు foundation stone వేశారు. తప్పకుండా ఒక సంవత్సరంలోనే ఆ పని పూర్తి చేయాలని కూడా వారు చెప్పారు. అందుకు పాతపట్నం ప్రజానీకం తరఫున వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. కాని, మా దురదృష్టవశత్తు రేపో

మాపో ఆరు మాసాల్లో retire కాబోయేటటువంటి, ఉద్యోగం మీద ఏ మాత్రం ఆసక్తిలేకుండా ఉండేటటువంటి, ప్రభుత్వ కార్య కలాపాలకు భంగం కలిగించ డానికి పూనుకొనేటువంటి, అతను తాలూకా ఉద్యోగిగా ఉంటున్నాడు. ఆయన చేస్తున్న చర్యలు గురించి ఎప్పటి కప్పుడు నేను, ఇప్పటికి అయిదుసార్లు, కలెక్టరు గారికి అసిస్టెంట్ కలెక్టర్ గారికి తెలియ చేశాను. ప్రభుత్వము ఇస్తున్న ధనాన్ని ప్రజలకు అందకుండా అతను చేస్తున్న దానిని గురించి, అనేక instances కలెక్టరు గారికి, అసిస్టెంటు కలెక్టర్ గారికి తెలియ జేశాను. ఆ విషయంగురించి రేపు Planning Committee లో చర్చించడానికి ఒక నోటీసు కూడా ఇచ్చాను. ఆ ఉద్యోగి, నేను retire అయిపోతాను, నాకేం పరవాలేదు అనే ధైర్యంతో ఉన్నాడు. అతని మీద తగిన చర్య తీసుకోడానికి కూడా అక్కడ ప్రజానీకం పూను కొన్నది. దానిని గురించి సరియైన చర్య తీసుకొంటామని మాత్రం నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను. అందుచేతనే అటువంటి ఉద్యోగస్థులను, కేవలం retire అయిపోతామనే కారణం చేత ప్రభుత్వ కార్య కలాపాలలో ఏమీ ఆసక్తి లేనివారిని తాలూకా ఆఫీసర్సుగాను, అధికారులుగాను ఉంచడం సరియైన పని కాదని మనవి చేస్తున్నాను. అటువంటి వారు ఎక్కడ ఉన్నా, ఎటువంటి కార్యక్రమాలలో ఉన్నా, వారిని తీసివేసి,— వారికి కావలసివస్తే జీతాలు ఇస్తే ఇవ్వవచ్చు గాని,— ఆ పనులలో వారిని లేకుండా చేయాలని మాత్రం నేను మనవి చేస్తున్నాను. క్రిందటి సంవత్సరం మాకు floods వచ్చాయి. ప్రజలు చాలా నష్టపడ్డారని అక్కడి ప్రజలు వ్రాసుకొంటె, తాలూకా ఆఫీసు నుంచి, ఆఉద్యోగికి ఏమీ నష్టం లేదని ఒక report పంపించారు. Chief Minister గారు వచ్చినప్పుడు వారితో మేము మనవి చేశాము. Chief Minister గారు, ఆ కలెక్టరుగారిని, శాసన సభ్యులైన మమ్ము ఆ area ను చూడమని అన్నారు. ఆ area ను అందరు చూచిన తరువాత ప్రజలకు నష్టం కలిగిందని ప్రభుత్వము అంగీకరించింది. కలెక్టరు గారుకూడా ఒక రిపోర్టు ఇచ్చారు. ఎక్కడెక్కడైతే ఇళ్లు పోయినాయో అక్కడ ఆ ప్రజల నష్టపరిహారం కోసం దరఖాస్తులు పెట్టుకొంటె, ఆ యిళ్ళ వాళ్ళే అదే పనిగా డబ్బుకోసం పడగొట్టుకొన్నారని అన్నారు. అటువంటి instances ఎన్నో ఎప్పటికప్పుడే, కలెక్టరుగారికి, అసిస్టెంటు కలెక్టర్ గారికి ఎన్నోసార్లు రిపోర్టు చేశాను, దురదృష్టవశాత్తు రివిన్యూ డిపార్టుమెంటులో మరొక ఘోరమైన అన్యాయం జరుగుతున్నది. ఎవరిమీద నైతే ఛార్జి పెడతామో, వారినే enquiry చేయమని తాకీదులు పంపడం మాత్రం రివిన్యూ డిపార్టుమెంటులో పరిపాటి అయిపోయింది రివిన్యూ డిపార్టుమెంటు అటువంటి పద్ధతిని సవరించుకోవాలని మనవి చేస్తున్నాను జీతాల విషయంలో చూచినట్లయితే, ఇతర Departments కంటె, Revenue Department లో ఉన్న వారికి అనేక సౌకర్యాలు ఈ నాడు కలిగించాము. ఇతర రంగాలలో, అంటె సహకార ఉద్యమంలోగాని, వ్యవసాయ

రంగములోగాని ఉన్నటువంటి ఉద్యోగస్థులకు నిజంగా రివిన్యూ డిపార్టుమెంటులో ఉన్న ఉద్యోగస్తులకు చూపిన అభిమానాన్ని కూడా చూపించలేక పోయినాము. అయినప్పటికి కూడాను, ఈ నాడు ప్రజలలో ఏ మాత్రం నిరాశ, నిస్పృహా ఉన్న దంటె, అది రివిన్యూ డిపార్టుమెంటులో ఉన్న, ఇటువంటి చిన్న చిన్న ఉద్యోగస్తులు చేస్తున్న అక్రమాల వల్లనే కలుగుచున్నదని నేనుగట్టిగా మనవిచేస్తున్నాను. అందుచేత ప్రభుత్వానికి ఒక సూచన మాత్రం చెప్పుతున్నాను. ఈ ఉద్యోగస్తులు ఎటువంటి ఆటంకాలు, అత్యాచారాలు, అక్రమాలు చేస్తున్నారో పరిశీలన చేయ డానికి కావలసివస్తే ఒక Revenue Board Member ను అధికారిగానో, Chairman గానో ఉంచి ఒక కమిటీని నియమించి, ఆ కమిటీ ద్వారా ఈ రాష్ట్రములో జరుగుతున్న అన్యాయాలను సక్రమంగా తెలుసుకోవలసిందని మనవి చేస్తున్నాను. తరువాత, మా జిల్లావిషయంలో శ్రీరొక్కం లక్ష్మీనరసింహం దొరగారు అనేక విషయాలుచెప్పారు. మా జిల్లాలో నిజంగా అనేక విషయాలలో ప్రభుత్వం చేసిన సహాయానికి, మన ముఖ్యమంత్రి గారికి అభివందనలు అర్పిస్తు న్నాను. నీటి పారుదల విషయంలో అయితేనేమి, తక్కిన ఇంకా ఇతర అనేక రంగాలలో మా జిల్లాలో ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నారు. అయితే వంశధార విషయంలో మాత్రం ఏమీ జరగలేదని మా రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు చెప్పారు. ఆ విషయం గురించి మేము శాసన సభ్యులందరము క్రిందటిసారి Irrigation మంత్రిగారు వచ్చినప్పుడు వారితో చెప్పాము. ఎప్పుడో కావలసివస్తే ఒరిస్సాలో reservoir కట్టు కొంటాము. కాని గొట్ట దగ్గర regulators వెంటనే ప్రారంభిస్తే, ప్రజలలో ఈ విషయంలో అసంతృప్తి తొలగిపోతుంది. కనుక వెంటనే Regulators ప్రారంభించ వలసిందని మన ముఖ్యమంత్రి గారితో కూడా మనవి చేశాము. అందుచేతనే, రొక్కం లక్ష్మీనరసింహదొరగారు చెప్పినట్లుగా వెంటనే regulators ప్రారంభిస్తే, బాగుంటుందని ముందుకు కావలసివస్తే ఒరిస్సా area లో ఎప్పుడోReservoir కట్టుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. తరువాత pumping schemes విషయంలో కూడా నేను ముఖ్యంగా Electricity మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకొని వస్తున్నాను. మా తాలూకా మధ్యలో రెండు నదులు, వంశధార 40 మైళ్ళు, మహేంద్రతనయ 20 మైళ్ళు ప్రవహిస్తున్నాయి. ఆ నదుల ప్రక్కనే విద్యుచ్ఛక్తిని సరఫరా చేయిస్తే, ఆ నది నీటిని ఉపయోగించుకొని, ఈ pumping scheme ద్వారా ఎన్నో వందలు, వేల ఎకరాలు irrigate చేసుకోడానికి వీలుంటుంది. తరువాత, వంశధార reservoir పైన regulator కట్టుకొన్నగాని పాత పట్నం తాలూకాకు ఏమీ ఉపయోగం ఉండదు. అందుచేత, pumping scheme విషయంలో దగ్గరలోనె, టెక్కలిలో, ఉన్నటువంటి electricity ని ఆ రెండు నదుల వొడ్డు మీదుగా

తీసుకొనిపోతే, గ్రామాలకే కాకుండా అనేక కార్యక్రమాలకు నీటిని ఉపయోగించుకోడానికి అవకాశం ఉంటుంది విద్యారంగంలో కూడా మన ప్రభుత్వం చాలా ముందుకు పోయింది. వైద్య విద్య విషయంలో ఒక సూచన చేయ దలచాను ఈ నాడు ప్రభుత్వము ఎన్నో Medical Colleges స్థాపిస్తున్నది. అందుకొరకు, కొన్ని లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నది. కాని ఈ Medical Colleges లో తయారైన విద్యార్థులు పల్లెలలో పని చేయడానికి ఇష్టం లేక, పట్టణాలలో కూర్చోడం కన్పిస్తున్నది. కొంత మంది శాసన సభ్యులు సలహా ఇచ్చారు, పల్లెలలో వారు ఉండేందుకు సౌకర్యాలు కల్పిస్తే వారు తప్పక ఉంటారని, కాని అటువంటి సౌకర్యాలే పల్లెలలో స్థాపించుకో గలిగినాడు; ఇటువంటి డాక్టర్లు రాకుండా చేసుకోవచ్చు. ఈ నాడు నూటికి తొంభై మంది బీదస్థితిలో ఉన్న పల్లెలలో ఉన్నటువంటి ప్రజలు ఇస్తున్న ఈ ధనాన్ని మనం Medical Colleges కు గాని, ఇతర colleges కు గాని ఉపయోగించేటప్పుడు, అక్కడ చదువుకొన్న విద్యార్థులను కనీసం అక్కడ కొంత కాలం compulsory గా నైన work చేయిస్తేగాని అక్కడికి రారు. అందుచేత, రెండేళ్లయినాసరే పల్లెలలో పని చేస్తేనేగాని వాళ్ళకు certificates ఇవ్వమనో ఏదో condition పెట్టి, వాళ్ళతో అక్కడ పనిచేయించవలసిన అవసరమున్నది. ఇన్ని Medical Colleges మనకు ఉండి కూడా, గ్రామాలలో medical సౌకర్యాలు లేవు అంటే చాలా విచారకరము; అయినా యిప్పుడు బ్లాక్ ఏరియాస్‌లో మెడికల్ సౌకర్యాలు కొంత వరకు కల్పిస్తున్నారు, మెడికల్ విద్యార్థులను అక్కడకు తీసుకువెళ్ళే విధంగానో లేక వారికి సీటు యిచ్చేటప్పుడే యీ కండిషన్ పెట్టో చేసుకొనక పోతే మెడికల్ సదుపాయాలు పల్లె ప్రాంతాలలో కష్టసాధ్యం అవుతుంది.

గవర్నరుగారి ఉపన్యాసములో మన రాష్ట్రములో యింత వరకు జరిగిన అభివృద్ధి, ముందు జరగబోయే అభివృద్ధిని గురించి కూడ చాలవరకు బాగానే చెప్పారు. ఈ నాడు కో ఆపరేటివు ఉద్యమానికి, యిటు వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాముఖ్యత యివ్వవలసిన పరిస్థితి ఉన్నది. సహకార ఉద్యమము, వ్యవసాయము— యీ రెండూ సక్రమ మార్గంలో వెళ్ళకపోతే భారత దేశములో ఆర్థికాభివృద్ధిని సాధించలేము. ధాన్యం ధరలు పెరిగాయని పట్టణాల్లో అనుకుంటారు కాని రైతుకు వ్యవసాయానికి కావలసిన పనిముట్లు, కావలసిన ఎరువు- యిటువంటివి ఎవరైనా సరఫరా చేస్తున్నారా ? అవి ఏ విధంగా సప్లయి చేయవలెనో పట్టణాలలో ఉండి ధరలు తగ్గించాలనే మిత్రులు సూచనలు చేస్తే సంతోషిస్తాము. వ్యవసాయ రంగానికి కావలసిన వస్తువులు,— ఎరువులు, పనిముట్లు, రైతుకు కావలసిన credit— ఈ విషయములో హెచ్చు శ్రద్ధ తీసుకొని రైతాంగానికి సహాయపడిన నాడు మనదేశం అభివృద్ధి పొందడానికి వీలుంటుంది. భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్ కేవలం వ్యవసాయం మీద ఆధారపడి యున్నది.

ఎరువుల ఫ్యాక్టరీని స్థాపిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందుకు రైతాంగము కృతజ్ఞతా వందనము లర్పిస్తూ వారి పట్ల శాశ్వతంగా భక్తి విశ్వాసములతో ఉంటుందని మనవి చేస్తున్నాను. రైతులకు వ్యవసాయానికి కావలసిన వస్తు సప్లయి చేయగలిగిన నాడు ధాన్యపు ధరలు కూడా తగ్గుతవి.

సహకార వ్యవసాయము కావాలని పెద్దలు చెబుతున్నారు, అది ఎంత వరకు సాధ్యమో experiment చేయుటకు ఆంధ్ర దేశములో కొన్ని, తెలంగాణాలో కొన్ని సహకార వ్యవసాయ క్షేత్రములు ప్రారంభిస్తామని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా దేశములో ప్రచారము సాగుతున్నది. రైతాంగానికి భూములు ఉంచరని, compulsory గా సహకార వ్యవసాయము చేయిస్తారని శ్రీ రాజగోపాలాచారిగారి వంటి పెద్దలు ప్రకటించుట ఆశ్చర్యముగా ఉన్నది. యథార్థాన్ని మరుగుపుచ్చి ప్రజలకు చెప్పుట వలన అనుమానాలకు తావు కలుగుతోంది. యథార్థ విషయాలు ప్రజలలో ప్రచారము చేయవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఉన్నది. "సహకార వ్యవసాయ రంగంలోకి రావాలని compulsory లేదు, ఆ విషయములో రైతులకు స్వేచ్ఛ యున్నది, భూములు తీసుకోము" అని స్పష్టముగా ప్రజలకు తెలియజేయాలి అటువంటి పెద్దలు ఉపన్యాసాలు చేస్తుంటే ప్రజలు నమ్ముతున్నారు. "కాంగ్రెసు వారులు ఈ పరిపాలనా విధానములో జోక్యం కలుగజేసుకొనుట వల్ల సర్వనాశనము అవుతోంది, పాడై పోతోంది" అని వారు చెప్పారు. శ్రీ రాజగోపాలాచారిగారు నాకు బాగా తెలుసు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ పార్టీకి నేను whip గా ఉంటిని. ప్రభుత్వ ఉద్యోగస్థులు గాని, శాసన సభ్యులుగాని, నాయకులుగాని, ఎవరూ ప్రభుత్వ పరిపాలనా విధానము గురించి ఉపన్యాసములు చెప్పకూడదని వారు పార్టీలో చెప్పారు. వారిని పాత పట్టణం వచ్చి చూడ మంటున్నాను. అక్కడ ఉద్యోగస్థులు చేస్తున్న ధోరణిలో నేను కాంగ్రెసు పార్టీలో whip గా ఉండి కూడ, మా జోక్యం ఏమైనా యున్నదా ? కాంగ్రెసు వారి జోక్యము ఉంటే, ఆ విధముగా అక్కడి వారిల్దారు ప్రవర్తిస్తారా ? రాజాజీ వంటి పెద్దలు చేస్తున్న ఉపన్యాసాలను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెసు వారి మీదో, ఇంకొకరి మీదో నెపము పెట్టి ఉద్యోగస్థులు రాజకీయాలలో దూకడానికి ప్రయత్నం చేస్తున్నారని మనవి చేస్తున్నాను. అటువంటి పెద్దలు వేరే పార్టీలు పెట్టుకోవచ్చునుగాని యథార్థాన్ని మరుగుపరచి, మొన్నటి వరకు కాంగ్రెసులో అనేకమైన పదవులలో యుండి నిర్వహించి, ఈ నాడు కాంగ్రెసునే దూషిస్తూ, కాంగ్రెసు చాలా లోతుకు పోయిందని, ఎత్తడానికి కూడ వీలులేని పరిస్థితి వచ్చిందని అని ప్రచారము చేయుట చాల ఆశ్చర్యముగా ఉన్నది. అటువంటి ప్రచారాన్ని ఎదుర్కొనుటకు ప్రజలకు యథార్థ పరిస్థితులు తెలిపే బాధ్యత ప్రభుత్వముపై ఉన్నది. కాంగ్రెసు ప్రభుత్వాలు యీ 11 ఏండ్లలో ప్రజాస్వామ్య సిద్ధాంతముపైన యిటువంటి కార్యక్రమాలు సాధిం

చుకు వచ్చామంటే అందుకు ప్రతి భారతీయుడు, ప్రతి కాంగ్రెసు వాది గర్వించాలి. ఏ కారణాన్నో మూడు రోజులు ప్రభుత్వంలోకి వచ్చి కేరళలో యిష్టమువచ్చి నట్లు పరిపాలన చేసిన, వేల కొలది ప్రజల కోపానికి గురి అయిన ప్రభుత్వము యీ నాడు ఏమైనదో నిన్ననే చూచాము. కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యకు సంపూర్ణంగా అభివందనలు అర్పిస్తున్నాను— ఈ 11 ఏండ్ల నుంచి కాంగ్రెసు వారు ప్రభుత్వాన్ని ఉపయోగించుకొని, అధికారాన్ని దుర్వినియోగము చేశారని ఎవరూ అనలేదు. కర్నూలులో ఉన్నప్పుడు, రాష్ట్రములో కల్లు దుకాణాలు పెట్టలేదని no-confidence motion తెచ్చారు. అంతేగాని మంత్రుల మీద నేరారోపణలు లేవు. ప్రజా స్వామ్యమును అమలులో పెట్టి సక్రమ మార్గంలో తీసుకు పోవాలని జవహర్ పండితుని నాయకత్వాన కాంగ్రెసు కృషి చేస్తున్నది.

కో ఆపరేటివ్ ఫార్మింగ్ విషయంలోకూడ అనేక మంది ఊహాగానాలు చేస్తూ మాట్లాడుతున్నారు. నాగపూరు తీర్మానం యథార్థంగా చూస్తే, ఇష్టమున్న వారు సహకార వ్యవసాయములో చేరవచ్చునని ఉన్నది. Compulsory కాదు. రైతాంగానికి పెద్ద ప్రమాద పరిస్థితిని కాంగ్రెసు తీసుకు వస్తోందని చెప్పుట పొరపాటు. యథార్థ విషయాలను మభ్యపరచి ప్రజలలో లేనిపోని ఆందోళన లేవదీయడానికి దేశంలో అనేక పార్టీలు బయలుదేరుతున్నాయి. ఎందుకని? "Safe గా దేశంలో పరిపాలన చేసే శక్తి యింకొక పార్టీకి లేని కారణంచేత కాంగ్రెసు వారు 11 ఏండ్లు పరిపాలన చేయడమా? ఏ విధంగానైనా అల్లరి చేద్దాము," అని బయలుదేరారు. అటువంటి ఆందోళనను అరికట్టడానికి, మనము సాధించిన ఘన విజయాలు, కార్యక్రమాలు, అవసరమైన డబ్బు ఖర్చు పెట్టయినా ప్రజల దృష్టికి తేవాలని మనవి చేస్తున్నాను. ముందు ముందు పంచాయితీ సమితుల ద్వారా గ్రామ రాజ్యాన్ని యివ్వబోతున్నాము. ఇటువంటి ఘనకార్యాలు ప్రజా స్వామ్యంలో సాధించుకొంటున్నప్పుడు, కొందరు ఉద్యోగస్తులు ఏ పార్టీల వత్తిడి వల్లనో, ఏ కారణాల వల్లనో, ప్రభుత్వ ఉద్దేశాన్ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారని, అటువంటి ఉద్యోగస్తుల మీద కఠిన చర్య తీసుకోవలెనని మంత్రి వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అటువంటిది ఏ విధంగా జరుగుతున్నదో తెలుసుకొనుటకు వెంటనే ఒక కమిటిని— రెవిన్యూ బోర్డు మెంబరులాంటి వారిని ఛైర్‌మన్‌గా పెట్టి, నాన్ అఫిషల్ మెంబర్సును వేసి— ఏర్పాటు చేయాలని, అక్కడ జరిగే అన్యాయాలు విచారణ చేసి అక్రమాలను అరికట్టాలని మనవి చేస్తున్నాను— మారు మూలల జరిగే అక్రమాలను అరికట్టితే, కాంగ్రెసుపై మాట్లాడే హక్కు ఎవరికీ లేకుండ పోతుంది. మనము ఊరుకుంటే, ఇతరులు చేసే ప్రచారాన్ని బట్టి కాంగ్రెసు వారిమీద చెడుగా చెప్పుకో వచ్చును. అటువంటి దానికి తావులేకుండా చేయాలి. మనము సక్రమంగా ముందుకు పోవాలని, అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకోవాలని మనవి చేస్తున్నాను— ముఖ్యంగా సహకార

ఉద్యోగస్తులకు, వ్యవసాయ ఉద్యోగస్తులకు ప్రోత్సాహము యిచ్చి వారి ద్వారా యీ స్కీములు అమలు జరిపేందుకు అవకాశం యివ్వాలి.

రెవిన్యూ బోర్డును రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేసినందుకు అభి వందనలు అర్పిస్తూ చిన్న చిన్న విషయాలలో జరుగుతున్న అవకతవకలను అరి కట్టడానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని మనవి చేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): అధ్యక్షా, మనగవర్నర్‌గారు ఉభయ శాసనసభలకు ఒకేసారి తమ ముఖ్యమైన సందేశమును ఇచ్చినందుకు వారికి నాధన్య వాదములర్పించి తీర్మానమునుబలపరుస్తూ, కొన్నివిషయాలు చెప్పాలని అనుకొం టున్నాను. మన ఆంధ్రరాష్ట్రము అనేక విధాల అనేక రంగాలలో విజయము సాధిస్తూ చాలా ముందుకు పోతున్నది. సెంట్రల్ గవర్నమెంట్ కొన్ని విషయా లలో మనకు కావలసినంత సహాయము చేయకపోయినప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వమువారు ఎంతో పట్టుదలతో ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించటానికి కృషి చేయటము, అందుకు వారి సహాయము లభించటము చాలా సంతోషము. వీరి పట్టుదలలేకపోతే, అది జరిగి ఉండదు. ఇది ఆంధ్రరాష్ట్రానికి చాలా ముఖ్యమైన విషయము. ఆంధ్రరాష్ట్రము వ్యవసాయం మీద ఆధారపడిఉన్నది. ఆంధ్ర రాష్ట్రంలో ఇండస్ట్రీస్ చాలా తక్కువ. దేశమునకంతటకు ఆహారము సరఫరా చేయగల ఆంధ్రరాష్ట్రములో ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ పెట్టటము చాలా సంతోషకర మైన విషయము. మన దేశములో ఇంకా ఆహారసమస్య ఉన్నది. చాలామటుకు కొన్ని జాగ్రత్తలు తీసుకొంటే, ఈ విషయంలో ఇంకా మనము విజయము సాధించగలమని నేను అనుకొంటున్నాను. ఈనాడు కేంద్ర ప్రభుత్వమువారు, రాష్ట్ర ప్రభుత్వములవారు ఫుడ్ ప్రొడక్షనుమీద తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. ఎక్కువ ఆహారోత్పత్తి కావాలంటున్నారు. ఫ్లడ్ కంట్రోల్ గురించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకొంటే, (ప్రొడక్షను ఎక్కువైనా కాకపోయినా) ఉన్న ప్రొడక్షను అయినా నష్టం కాకుండా ఉండటానికి అవకాశము ఉంటుంది. ఈఫ్లడ్స్ వల్ల ప్రతిసంవత్సరం ఆంధ్రదేశంలో చాలా నష్టం జరుగుతున్నది. కొన్ని రెబిలి యస్ రివర్స్ ఉన్నవి. రెబిలియస్ పీపుల్‌కు ఏదోవిధంగ ఉపశమనం కలుగజేసి, ఏ విధంగా అయితే అదుపులో పెట్టుకొంటామో, అదేవిధంగా యీ రెబిలియస్ రివర్స్‌ను కూడ ఏదోవిధంగా అదుపులో పెట్టవలసిన ఆవశ్యకత ఉన్నది. ఆవిధంగా చేసినట్లయితే, కనీసం, పండించిన పంట అయినా నష్టం కాకుండా ఉండి, మన ఆహారసమస్య చాలావరకు తగ్గిపోతుంది. ఊడ్పులు ఊడ్చిన తర్వాత, పొలాలు చూస్తే, చాలా ఆనందంగా కనబడతాయి. ఊడ్పులు ఊడ్చిన తర్వాత, కొన్నాళ్లు అయిన తర్వాత చూస్తే పంట చాలా ఆనందంగా కనబడ్డది. కాని మొన్న వెళ్ళి

చూస్తే, పంట ఉసూరుమంటూఉన్నది. పంటంతా సర్వనాశనం అయిపోవటం చాలా విచారకరమైన విషయము. ఏమైనా వరద నివారణ స్కీములను అమలు జరిపి పండిన పంటను రక్షించే మార్గం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మంత్రి రంగారెడ్డిగారు ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు వెళ్ళి చూచివచ్చారు; చాలా సంతోషమని నిన్న నేను చెప్పి ఉన్నాను. ఫ్లడ్స్‌కు సంబంధించి మంత్రిగారి దగ్గర ఏదైనా ఇన్‌ఫర్మేషను ఉన్నదా అని నేను అడగగా స్పీకర్‌గారు జవాబుచెబుతూ, గౌరవసభ్యులు తమ కాన్‌స్టిట్యూయెన్సీలకు వెళ్ళి చూసిఉంటారని అందుచేత మంత్రిగారు ప్రత్యేకంగా అప్పుడు స్టేటుమెంటు ఇవ్వవలసిన అక్కరలేదని అన్నారు. "బహుశా అమ్మన్నరాజాగారు తమ నియోజకవర్గాలకు వెళ్ళి చూడలేదేమోనని" కూడ అన్నారు. మిగతా మెంబర్సు వెళ్ళారని స్పీకర్‌గారు చెప్పారు. నేను వెళ్ళలేదన్నారు. అది ప్రిజంప్షన్. నేను వెళ్ళి వచ్చాను. కాని అన్ని విషయాలు తెలియచెప్పాలనే ఉద్దేశంతో మంత్రిగారిని ఇన్‌ఫర్మేషను అడిగాను. మూర్తిరాజు గారు చెప్పారు. గవర్నమెంటునుండి ఇన్‌ఫర్మేషన్ అడిగినప్పుడు, వారు వారి దగ్గర ఉన్నటువంటి ఇన్‌ఫర్మేషన్ ఇస్తే బాగుంటుంది. అలాంటి అవకాశాలు కలుగజేయాలని స్పీకర్‌గారితో మనవి చేస్తున్నాను. డ్రయినేజ్ కెనాల్స్ విషయంలో ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకోవలసిన అవసరము ఉన్నది. డ్రయినేజ్ కెనాల్స్‌లో ఓవర్‌ఫ్లో అవుతున్న నీరు పోవటానికి మార్గం ఉంటే, పంటలు నష్టంకాకుండా ఉండే అవకాశం ఉన్నది. ఆ కాల్వలను త్రవ్వించకుండా, వెడల్పు చేయించకుండా పోవటంవల్ల, నీరు ఓవర్‌ఫ్లో అయి, పంటలు మునగటం జరుగుతున్నది. కాబట్టి యీ డ్రయినేజ్ కెనాల్స్‌ను సరైన పరిస్థితులలో పెట్టటానికి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

విద్యా విషయంలో మన విద్యాశాఖమంత్రిగారు (వారి స్కీములనుచూస్తే) చాలా శ్రద్ధ తీసుకొనుచున్నట్లు కనబడుతున్నది. వారికి నా ధన్యవాదాలు. ముఖ్యంగా వారు గరల్స్ ఎడ్యుకేషను విషయంలో చాలా శ్రద్ధ తీసుకొంటున్నారు. ఇంకా వారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రత్యేకంగా గరల్స్‌స్కూల్స్ చాలా తక్కువ ఉన్నవి. కో-ఎడ్యుకేషన్ మీద అభిమానం ఉన్నవాళ్ళు, ఫరవాలేదనుకొనేవాళ్ళు తమ అమ్మాయిలను మగపిల్లల స్కూల్స్‌తో చేర్పిస్తారు. కొందరు ఇష్టంఉన్నా లేకపోయినా విధిలేక పంపిస్తూఉంటారు. కాని, గ్రామాలలో జరుగుతున్నదేమిటంటే,—అమ్మాయిలు స్కూల్‌కు పంపించటం ఇష్టంలేక, తమ అమ్మాయిల చదువు మానిపిస్తూ ఉంటారు. కాబట్టి ఎక్కడెక్కడ వీలవుతుందో, అక్కడ గరల్స్ హైస్కూల్స్ పెడితే, ఆడవాళ్ళు చదువుకోటానికి అవకాశం ఉంటుంది. వాళ్ళు చదువుకోటానికి ప్రోత్సహించినవారము అవుతాము. మొన్న పన్నెండేళ్ళ అమ్మాయిని అడిగితే "మా-

వాళ్ళను మగపిల్లల స్కూల్‌కు పంపించడం ఇష్టంలేక చదువు మానిపించారు" అని చెప్పటం జరిగింది. ఆ విధంగా చిన్న పిల్లలకే పెళ్ళిళ్ళు చేయటం జరుగుతోంది కాబట్టి గరల్స్ స్కూల్స్ ఎక్కువ పెట్టటానికి శ్రద్ధతీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గరల్స్‌కు వీలైనవి-వారు ఉద్యోగముద్వారా దేశానికి సేవచేయ తగినవి, రెండు ఉద్యోగములు ఉన్నవి ఒకటి-టీచింగ్ రెండు-మెడికల్. స్త్రీలు మిగిలిన ఉద్యోగాలకు పోటీ వెళ్ళటమును మనం సరుత్సాహపర్చాలి. ఈ రెండు ప్రొఫెషన్స్ ద్వారా స్త్రీలు దేశానికి సేవచేస్తే బాగుంటుందని నా అభిప్రాయము. అందుచేత మెడికల్ కాలేజీలలో 50 పర్సెంటు సీట్లు స్త్రీలకు ప్రత్యేకించాలని కోరుతున్నాను. దీనికి కౌంటర్ ఆర్గ్యుమెంట్ ఉంటుందని నాకు తెలుసు. గవర్నమెంట్ చాలా ఖర్చుపెట్టి మెడికల్ కాలేజీ నడుపుతూంటే, స్త్రీలు డాక్టర్ పరీక్ష చదువుతూనే మధ్యలో పెళ్ళిళ్ళు చేసుకొని వెళ్ళిపోతే మాకు నష్టంకాదా? అని అనవచ్చును. వారిదగ్గరనుండి కావలసిన హామీ తీసుకొని, వాళ్ళకు మెడికల్ కాలేజీలో 50 పర్సెంట్ సీట్స్ ఇవ్వాలని నా ఉద్దేశము. కొందరు స్త్రీలు ఇంజనీరింగ్‌కు పోతున్నారు అనుకోండి. అది పిచ్చిఅని నేను అనుకొంటున్నాను. వారు ఆ ఉద్యోగాలకు వెళ్ళకపోతే నష్టంలేదు. ఫామిలీ వాళ్ళు వెడితే కొంత నష్టమే. టీచర్సుగా, డాక్టర్సుగా స్త్రీలు ఉద్యోగం చేయటం వీలుగా ఉంటుంది. కనుక వాళ్ళకు ఎక్కువ సీట్స్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇదివరకటికంటె ఇప్పుడు ఎక్కువ సీట్లు స్త్రీలకు కేటాయించినందుకు కృతజ్ఞత తెలుపుతూ, ఇంకా ఎక్కువ మంది అమ్మాయిలు డాక్టర్స్ కావటానికి వీలుగా, అమ్మాయిలకు 50 పర్సెంట్ సీట్సు ఇవ్వాలని కోరుతున్నాను.

గవర్నమెంటువారు కొత్తగా ఒక నర్సింగ్ కాలేజీ పెట్టినందుకు చాలా సంతోషము. మన డి. యం. యస్ గారు చాలా ఉత్సాహపూరితమైనవారు. అది వారి initative ఉంటుంది. అది చాలా కొత్త విషయమే. ప్రభుత్వమువారు ఆ కాలేజీ పెట్టటం చాలా సంతోషము.

Political suffereis" children కు, grand children కు విద్యాసౌకర్యాలు యిస్తూ G. O. pass చేశారు. ఆ G. O. ఇప్పుడు నా దగ్గర లేదు. sons of previous deceased people అని వుంది. equality లేదు. [illegible] ఉన్నది. equality అని మనం చెప్పుకుంటూ [illegible] girls and boys [illegible] G. O. amend చేయాలని కోరుతున్నాను.

ఇక్కడ మనకు M. L. As quarters ఉన్నాయి. ఆ M. L. As. quarters లో చాలమంది ఉంటున్నారు. ఇవి ఒకప్పుడు stables అని, Sepoy లు ఎవరో ఉండేవారని అంటారు కాని మేము చాలా మందిమి వాటిని ఉపయోగించుకుని అక్కడే ఉంటున్నాం. కొంచెంకూడ extra amenities లేవు. ఏ సివు ఉన్న దాని కన్న ఏమైన అభివృద్ధి కలుగజేస్తున్నారా అంటే అదీ లేదు. ఆ M. L. As. quarters లో 150 మందో, 200 మందో ఉన్నాము అనుకుంటాము. అక్కడెక్కడా ఒక garden గాని, మొక్కలు ఉండి పచ్చగా కనబడే స్థలంగాని ఎక్కడా లేదు. పొట్టి గోడలు ఉన్నాయి. పైన వరుసగా చిన్న చిన్న మొక్కలు వేసినా చూడడానికి అందంగా ఉంటుంది. ఏదో కష్టపడి విధిలేక దానిలో ఉంటున్నాం. ఉన్నంతలోనే వీలైనంత సౌకర్యం కలుగజేసేందుకు దానిమీద దృష్టిసారిస్తే కొంత బాగుంటుంది అనుకుంటాను. పిల్లలు ఆడుకోడానికి ఏమీ అవకాశాలు లేవు. పిల్లలను idle గా పెట్టడం ప్రమాదమైన విషయం. మేము యింత మందిమి ఉంటిమి. ఇంత మందికి పిల్లలు ఉంటారు. సాయంకాలం వేళ వాళ్ళకు ఆడుకోడానికి అవకాశాలు లేకపోతే వాళ్ళ energy వేరే విధాల ఉపయోగిస్తారు. అది ప్రమాదం. పెద్ద పెద్ద బంగళాలలో 15, 20 మంది తోట మాలీలు ఉంటారు. మేము యింత మంది ఉంటే ఒక్క తోటమాలి అయినా లేడు కాబట్టి కొంత మంది తోటమాలీలను వేసి garden facilities కలుగచేస్తే కొంచానికి కొంచెం dry గా లేకుండా ఆనందంగా గడపడానికి వీలు అవుతుంది.

మిస్టర్ స్పీకర్ : చిన్న పిల్లల మాట ఎట్లా ఉన్నా Members కు కొంచెం dignity ఉంటుంది.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : ఆ Members ఒంటరిగా ఉండరండి పిల్లలు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : చాలమంది ఉంటారు. Member అంటే గౌరవంగా ఉంటుంది. చెట్లు, గిట్లు ఉండి మంచి atmosphere ఉండాలి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : నేను అది యిదే కూడా అడిగాను. మీ యిష్టం ఏదైనా చేయించండి. కొన్ని యిండ్లకు sudden గా అద్దెలు మార్పించారు. మార్పించి, మొదటినుంచి retrospective effect తో డబ్బు తీసుకున్నారు. అద్దె ఎక్కువ అని నా complaint కాదు. Department వాళ్ళు పొరపాటు చేసినందుకు [illegible] ఆ member దగ్గర నుంచి ఎన్నిసార్లో కాకుండా ఒక్కసారిగా collect చేయడం అనే principle తప్పు అంటున్నాను. It may not be much. On principle it is very wrong that somebody has to pay for

somebody else's mistakes. కాబట్టి దానిని సవరించుకోడానికి వీలు ఉన్నట్లయితే సవరించుకోవాలని కోరుతున్నాను.

Small savings మనకు చాల అవసరం. పోయిన సంవత్సరం కంటె కూడ తక్కువైపోతున్నదని, శ్రద్ధ తీసుకోవడం లేదనే విషయంకూడ తెలుసు. మెంబర్లే ఎక్కువ శ్రద్ధ తీసుకుంటే వారి వారి Constituency ల్లో ఎక్కువగా small savings చేయడానికి వీలవుతుంది. కొంచెం encouragement ఉండాలి. ఫలానా వాళ్ళు పోలీసు వాళ్ళా ఎవరో ప్రత్యేకమైన extra పనిచేశారంటే, ప్రత్యేకమైన meritorious work చేశారంటే ఏదో ఒక మాట చెప్తూ ఉంటారు. అది ఒక encouragement. ఎవరైనా కష్టపడి ఎక్కువ డబ్బు వాళ్ళ constituency లోనూ, districts లోను సంపాదించాలి అన్నప్పుడు ఏదో ఒక మాట అయినా చెబితే కొంచెం ఉత్సాహం ఉంటుంది. కాబట్టి అట్లాంటిది ఏదైనా చేసినట్లయితే small saving యింకా ఇంకా rapid గా జరుగుతుందని, ఎక్కువగా జరుగుతుందని అనుకుంటున్నాను.

ఇది మనకు పూర్తిగా సంబంధించినది కాకపోయినా Central Railway లో ladies కు separate accommodation లేదు. First class, Second class లోను కూడ లేదు. అది చాల అన్యాయం. Equality కావాలని అంటున్నారు అని కొంతమంది అర్థంలేని వాదన మొదలు పెడతారు. Third class, First class లో ఈ విధంగా యిస్తున్నారు. Third class ladies కు Second class ladies కు, First class ladies కు difference ఏమిటి? They are ladies, they want some privacy, they want also some security and safety.

చాలచోట్ల నేను చూస్తున్నాను— రైళ్ళల్లో కొంతమంది పురుషులు త్రాగేసి కూడ ఎక్కుతారు. వాళ్ళు ఏ mood లో ఉంటారో, ఏ పద్ధతిలో ఉంటారో తప్పనిసరిగా పడి ఉండాలి. కొన్ని railway stations లో నేను చూస్తున్నాను— సోడా బుడ్లో బ్రాందియో ఏదో పేరు తెలియదు నాకు. Some drinks are being supplied to people. అది త్రాగుతారు. చూస్తూ వచ్చినట్లు కూర్చోవలసి వస్తుంది. నేను ఏదో కమిటీలో వున్నాము. నేను ఒక్కదానినే అవుతాను. మిగిలిన మెంబర్లు అంతా ladies కు ఒక Compratment యిస్తాం. మీరు మాదాంట్లోకి రావద్దు అన్నట్లు ఉంటారు. అది వారి యిష్టం. Privacy కావాలి. పసిపిల్లలతో ప్రయాణము చేస్తూ తల్లులు వుంటారు. ఇంకా అనేక విధాల అవసరం. Government Central Government కు recommend చేసి, 2nd class, 1st class అన్ని class లలోను separate accomodation వుండేలా చేయించితే కొంత వరకు సహాయం చేసిన వారు అవుతారు. (Interruption) ప్రత్యేకంగా రైళ్లు అవసరం.

ఆలమూరు bridge ఏ పరిస్థితిలో వున్నదో నాకు తెలియదు. దానికి చాల importance వున్నది. గోదావరిలోని ఆ islands కు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది. ఏదో ఒక dispute వల్ల slap వేయకుండా ఆగిపోయిందని విన్నాను. లంకలనుంచి చుట్టు తిరిగి రావడానికి బాధపడుతూ ఉంటారు. కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని త్వరగా పూర్తి చేయించవలెనని కోరుతున్నాను. ఈఅవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

*శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) : అధ్యక్షా, గవర్నరుగారు తమ ఉపన్యాసంలో ఒక మంచి విషయం తెలిపినారు. మన రాష్ట్రంలో ఖర్చు అయ్యే మొత్తం budget 63కోట్ల రూపాయలు అందులో 30కోట్ల రూపాయలు ప్రభుత్వోద్యోగులపైన ఖర్చు పెడుతున్నదని వారు తెలిపినారు. మొత్తం జనాభాలో ప్రభుత్వోద్యోగులు 1% కన్న ఎక్కువ లేకపోవచ్చు. 1% ఉన్న ప్రజలపై 50 శాతము ఖర్చు పెట్టి మిగతా ప్రజలపై 50% ఖర్చుపెడుతున్నారు మన దేశంలో ఒక్క ప్రభుత్వోద్యోగులే లేరు. రైతులు ఉన్నారు, వేరే వృత్తులవారు ఉన్నారు. కూలీలు ఉన్నారు. వేరే ప్రజలు కూడ ఉన్నారు. మన అసెంబ్లీలో కొందరు సభ్యులు 50% ఖర్చు పెట్టినాగాని 1% పైన అది సరిపోకుండా ఉన్నది. అది చాల అన్యాయం అవుతుంది వారిని ఏదో కష్టపెడుతున్నారు. అన్నిటికన్న కష్టమైన section ప్రభుత్వోద్యోగులదే అని వారు వ్యాఖ్యానించారు. కాని వాళ్ళకు ఉన్న status, security income మొదలైన విషయాలలో వేరే వృత్తులవారి కన్న, వ్యవసాయ వృత్తిలో ఉన్న వారికన్న, కూలీలకన్నా, ఏ వృత్తిలేక unemployment గా ఎవరైతే ఉన్నారో వారందరి కన్నా కొంచెం మంచి స్థితిలోనే ఉన్నారు. ఈ రోజులలో matric pass అవగానే, B. A., అయిపోగానే తమ తల్లి తండ్రులుచేసే కులవృత్తులను వదలిపెట్టి ఏదైన ఉద్యోగం సంపాదించుకోవాలని అంటున్నారు.

భుజంగరావు అనే యువకుడు మెట్రిక్ pass అయినాడు. తల్లి తండ్రులకు 100, 150 ఎకరాల పొలం ఉన్నది. ఎడ్లు ఉన్నాయి. వ్యవసాయం ఉన్నది అంతా ఉన్నది. ఏమైనా నౌకరి కావాలి అంటాడు. N. G. O. కావాలని ఆయన అభిప్రాయం. ఎందుకు N. G. O. కావాలంటే వ్యవసాయంలో ఉద్యోగంలో ఉన్న status, security ఇవేమి లేవు. ఇక్కడ ఉన్నట్లుగా పోగ్గా ఉండేందుకు లేదు. వ్యవసాయదారులు వేరే వృత్తులవారు అందరూ కూడ N. G. O. లు కావాలని నౌకరిలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వోద్యోగులకు యింతకన్న ఎక్కువ status, యింతకన్న ఎక్కువ security, యింతకన్న ఎక్కువ ఆదాయం యిచ్చేటట్లయితే వచ్చేరోజులలో గ్రామాలు ఏ తీరుగా మారుతాయి అంటే చదువుకొన్న వాళ్ళందరు గ్రామాలను

వదలి, తమ తల్లి తండ్రులుచేసే కులవృత్తులను మానుకొని అందరూకూడ N.G.O. లు కావాలనే ప్రయత్నం చేస్తారు.

నాకు ఒకాయన తెలుసు. ఆయన M.A., LL.B., pass అయినాడు. పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్నాడు. ఆయనకు భూమి కూడా వుంది. ఆయనను అడిగితే—

زمین میں کیا رکھا ہے - زمین سے کیا ہوتا ہے -
گاؤں میں جاکر ہم کیا کریں -

యిక్కడవుంటే మంచిగా వుండవచ్చును అన్నారాయన. చదువుకున్న వాళ్ళందరూ ఈ విధంగా చేస్తున్నారు.

అయితే యిందులో కొంత మంది ఉద్యోగులకు—ముఖ్యంగా టీచర్సుకు జీతాలు పరిపోకపోవచ్చును. కాని ఆ ఉద్యోగాల కొరకే ఎందరో డబ్బు వున్నవారే వస్తున్నారు. మా గ్రామంలో వున్న పెద్ద పెద్ద వ్యవసాయస్థుల కుమారులు పోలీసు సబ్-యిన్‌స్పెక్టర్సు వేకెన్‌సీస్ 50 వున్నాయని యిక్కడకు వచ్చారు. పెద్ద పెద్ద వ్యాపారస్తుల కుమారులు, పెద్ద పెద్ద వారల కుమారులు ఏ విధంగానైనా N. G. O. post కొరకు ప్రయత్నం చేస్తున్నారు. N. G. O.గా appoint అయితే చాలు మరభిగా వుంటుంది అనుకుంటున్నారు. అట్లా అయితే పట్టణములో హాయిగా వుండవచ్చు ననుకుంటున్నారు. అయితే యీ N. G. O. ల status, security, income ఎక్కువ చేయవలయునని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లక్ష్మణదాసుగారు చెప్పినట్లు నేడు యీ ప్రభుత్వమునకు ఏ దైనా చెడ్డపేరు వచ్చినట్లయితే అందులకు కొందరు ఉద్యోగుల చర్యలు, అందరూ కాకపోయినా, కొందరు మాత్రం అందులకు బాధ్యులని తెలియ జేయుచున్నాను. వారు తమ ఆస్తులను, అధికారములను హద్దుమీరి వుపయోగించుట వలననే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. అందువలన, ఎవరైతే అధికారములను దుర్వినియోగము చేయుచున్నారో, ఎవరైతే compitition మొదలైనవి చేయుచున్నారో గమనించుటకు, వాటిని అరికట్టుటకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించవలెను. ప్రభుత్వపు రూల్సును strict గా అమలు జరుపవలెనని నేను మనవి చేస్తున్నాను.

మరొక ముఖ్య విషయము. ప్రణాళికా కాలములో అనుకున్న పనులను శీఘ్రముగా చేయుటకొరకు మనము కొన్ని rules and regulations చేసుకొనవలసివుండును. కొన్ని కొన్ని కమిటీలు సెక్రటేరియట్ లెవెల్‌లో నియమించుట జరుగుతున్నది. సెక్రటేరియట్ అధికారులు మాత్రం powers అన్ని తమవద్దనే వుంచవలయునని భావిస్తావుంటారు. అందువలన ఏ కమిటీని నియమించినా వారు

decentralisation కు బదులు powers అన్నీ తమవద్దకే వచ్చుటకు ప్రయత్నిస్తూ వుంటారు.

ఆంధ్ర ప్రాంతములో వ్యవసాయమునకు సంబంధించిన loans అన్నీ అసిస్టెంటు డైరెక్టరుగారే sanction చేస్తారు. కాని తెలంగాణాలో ఆ పని కలెక్టరు చేయ వలసివుంటుంది. అప్లికేషను పెట్టిన తరువాత నెల, రెండు నెలలు అది ఆ ఆఫీసు లోనే పడివుంటుంది. అందువలన ఆంధ్ర ప్రాంతములో అమలు జరుగుతున్న రూల్సు యిక్కడ కూడా ప్రవేశపెట్టినట్లయితే మంచిగా వుంటుందని మనవి చేస్తున్నాను.

తరువాత, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తదితర సోదరులు కొందరు administration విషయంలో ప్రభుత్వం ఏదో influence చేసి ఒక పార్టీ వర్గంగా చేస్తున్నారనే కొత్త వాదలను తీసుకొచ్చారు. ఈ వాదనకు నాకు ఒకటే కారణం కనిపిస్తున్నది. కేరళలో ఏవైతే అల్లర్లు జరిగినవో, అక్కడ కమ్యూనిష్టు ప్రభుత్వం administration లో జోక్యం చేసుకొని చివరకు పార్టీలేని ప్రభుత్వం అయిందో, ఎప్పుడయితే అది prove అయిందో ఆ విధంగా యిక్కడ కూడా ప్రభుత్వం జోక్యం కల్పించుకుంటుందని యీ వాదన తీసుకు వస్తున్నారు. ఇంతకు మిక్కిలి వారు చెప్పినదానిలో మరేమీ కనిపించడంలేదు. గత రెండు నెలలుగా అక్కడ జరిగిన అల్లర్లు, మొదలైనవి కనుగొని ప్రజలయొక్క అభిప్రాయాను సారముగా ప్రసిడెంటురూలు వచ్చినందుకు భారత ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని పొందగలిగిందని నేను మనవి చేయుచున్నాను.

ఇంతవరకు మన రాష్ట్రంలో minor irrigation కు చాలా ప్రాధాన్యము యిస్తున్నారు. డిపార్టుమెంటు వారు యీ minor irrigation పనులను శీఘ్రముగా చేయవలయునను కుంటున్నారు. కాని అవడములేదు. అందుకు కారణం చేయ వలసిన పనుల సంఖ్య పెరగడమే. ఇదివరకు ఒకపని చేయవలసివుంటే యిప్పుడవి పదికి పెరిగాయి. ఈ విధముగా నిర్వహించవలసిన కార్యక్రమాలను, పనులను దృష్టిలో నుంచుకొని అధికారులకు యిచ్చిన అధికారమును కూడా పెంచిన, పనులు తొందరగా జరుగుటకు అవకాశము కలుగును. ఇపుడు Executive Engineer కు 5 వేల వరకు administration sanction యిచ్చే అధికారముపుంటే, దానిని 10 వేలకు చేయుట మంచిది, అదేవిధంగా సూపరింటెండెంట్ ఇంజనీయరుకు 20 వేల వరకు యిస్తే బాగుంటుంది.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత మా జిల్లాలలో ఒక ముఖ్య విషయాన్ని గమనిస్తున్నాను. ఇది కొంత వరకు వెనుకబడిన ప్రాంతం కాబట్టి "అప్పు" [illegible] చాలా తక్కువ. దానిని అవకాశంగా తీసుకొని గుంటూరు మొద.

రైన చోట్లనుండి కొంత మంది షావుకార్లు వచ్చి ప్రజలకు కావలసిన బియ్యం, జొన్నలు, supply చేస్తూ రూపాయలు అప్పుగా యిస్తున్నారు. దానిపై విపరీతమైన వడ్డీ తీసుకుని అనేక కోలది రూపాయలు సంపాదిస్తున్నారు. న్యాయంగా సంపాదించుకుంటే సంతోషమే. కాని బీద ప్రజలను నష్టపరచి కావలసినంత మిత్తి లాగడము మంచిది కాదు.

ఇంతకు ముందు హైదరాబాదు ప్రభుత్వములో Money lenders Act అని, Agricultural Debt Relief Act అని రెండు Acts pass అయినవి. ఇందులో Agricultural Debt Relief Act కు సరియైన రూల్సు లేనందువలన అది ప్రజలకు ఎక్కువ సహాయము చేయలేక పోయినది. అయితే మద్రాసు మైసూరు రాష్ట్రాల వారు ఈ అక్టుకు సంబంధించి తగిన రూల్సును రూపొందించుకొని ప్రజలకు లాభపడేటట్లు చేసినారు. మన ప్రభుత్వంకూడా ప్రజలకు అనువుగా రూల్సు తయారు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. తరువాత Money Lenders Act ను కూడా strict గా implement చేసి బీద రైతాంగానికి సహాయపడవలసిందిగా కోరుతున్నాను.

దేశంలో అధికాహారోత్పత్తి కావలయునని మనం ఆలోచిస్తున్నాం. ఆ విధంగా production ఎక్కువ కావలయునంటే, రైతులకు ఎక్కువ వసతులు కల్పించవలసిన అవసరమెంతయినా వున్నది. మేము తిరిగి మా నియోజక వర్గములకు పోయినపుడు రైతులు "మాకు ట్రాక్టర్లు కావలయును" అని అడుగుతారు. ఇక్కడ అడిగితే "లేవు" అంటారు. కొనుక్కోందామంటే మార్కెటులో కూడా దొరకడం లేదు. జీపులు, కార్లు మొదలైన వస్తువులు ఎక్కువ ధరకైనా దొరుకుతున్నవి గాని ట్రాక్టర్లు మాత్రం దొరకడం లేదు. ఈ విషయం ప్రభుత్వం గమనించాలి.

తరువాత, ఎరువుల ఫ్యాక్టరీ మన ఆంధ్ర ప్రదేశ్ కు వస్తుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. ఎందుకంటే—మనది ముఖ్యంగా వ్యవసాయిక దేశం. వ్యవసాయాభివృద్ధి జరిగితేనే అన్ని రంగాలలో దేశం అభ్యున్నతి సాధిస్తుంది. అందుకుగాను వ్యవసాయానికి కావలసిన సదుపాయాలు మనం కలుగజేసుకోవాలి.

Electricity విషయంలో మనం చాలా అభివృద్ధిని సాధించినాము. 2000 గ్రామాలలో యింత వరకు 1200 గ్రామాల వరకు electrified అయినవి. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేయవలసి యున్నది. మన డిపార్టుమెంటు వారు గృహ వసరాలకున్న విద్యుచ్ఛక్తి యివ్వడము విషయములో second importance యిచ్చి, యితరమైన వాటికి first importance యిస్తున్నారు. ఆ

విధంగా కాకుండా వ్యవసాయమునకే first importance యిచ్చినట్లయితే production యింకా చాలా ఎక్కువయ్యే అవకాశం ఉంది. దాని వలన ప్రభుత్వానికి కూడా ఆదాయం ఎక్కువ వస్తుంది. రైతుల ఆర్థిక స్థితి కూడా బాగు పడుతుంది అందువలన ఈ విషయాన్ని ప్రభుత్వం తిరిగి ఆలోచించి, దీనిని అమలు జరుపుతారని విశ్వసిస్తూ నేను విరమిస్తున్నాను.

Mr. Speaker : Sri Rangantha Mudaliar.

Sri Ranganatha Mudaliar rose—

(The Chief Minister was heard reqesting Sri Ranganatha Mudaliar to speak in Tamil)

Mr. Speaker : You are going away.

Sri Ranganatha Mudaliar (Ramakrishnarajupeta) : Yes, Sir. Though I should have liked to respect the hon. Chief Minister's wish that I should speak in Tamil, this being more or less the last speech that I may give in this Assembly, I want to speak in English only, so that all people may understand me.

Before I say a few words about the motion of thanks for the Governor's address, I wish to speak about the Pataskar's Award and the consequential Bill and circumstances leading to my transfer to the Madras State Assembly. The Bill is the outcome of Sri Pataskar's Award. It is an illustration of the principle that border adjustments between any two States could be brought about and settled by heart to heart talk across the table between the Ministers of the States concerned. At one stage, it looked as though the agitation started by the Tamils was going to be a longdrawn one, leading to increasing bitterness between the two peoples. But commensense, mutual confidence and mutual regard of the principal members of the two State Cabinets asserted themselves; and what ever extremists migh thave said, our Chief Minister and the Chief Minister of the Madras State took such keen interest in the matter as to result in the peaceful exchange of the areas. In this connection, the thanks of the people of the areas.

concerned are due also to two other Ministers, the late lamented Venkata Rao and Sri Bhaktavatsalam who, with untiring energy, worked out the details of the Bill, though the policy was laid by the two Chief Ministers. This Bill marks my exit from this Assembly, and from you and the hon. members, whose uniform courtesy and kindness I shall always cherish. In some cases the feeling towards me amounted to affection, as being due to the single representative of the smallest minority in the State. I am going to the Madras State with very pleasant recollections of my association with you all, and it shall be my endeavour, if ever my services were required, to do as much as I can, to safeguard the interests of the Telugus in the Madras State. That, I feel, is the only way in which I could repay my gratitude for the unstinted kindness and sympathy you have shown me all these years. It is piously hoped that this Bill will be passed into law very soon. I am thankful to the Hon. Chief Minister for the assurance that the Bill might become an accomplished fact within two months. I pray to God, it might be so. The areas which are now going to the Madras State and those which are coming to the Andhra State have been more or less a no-man's land all these four years and the people in those areas deprived of the ordinary amenities such as electricity, roads, maternity facilities, and things of that sort. Take for example, roads. The roads in those areas have become so bad, that it would be a problem for the State whether to repair them or to reconstruct them. I have also had the privilege of bringing to the notice of the Chief Minister that the people living in the area, being deprived of these ordinary amenities, are feeling a sense of frustratration; and the earlier the areas go, the better it will be, in the interests of those people. I hope that the Bill will be passed before the 1st of October. So much about the Pataskar Bill and my exit.

Let me also say a few words about the Governor's address. Though I belong to the ruling party, as Sri Ramakrishnam Raju has said more than once, something

has to be said in a bonafide manner, in an honest way, with a view to focussing the attention of the Government to some of the problems that have been referred to in the Governor's address. So far as I am able to see, the Governor's address seems to be nothing more than a report of the achievments of the State during the interval between now and the previous address of the Governor. I have not been able to see any indication therein of the future activities of the State. No doubt, some of the problems which have confronted the Government have been spotlighted; but there are other problems which cannot be encompassed within the narrow limits of the Governor's address. There is no indication of the policy that the Government might take to tackle those problems in the future, and the address is nothing more than promised 'sweat and toil'. 'Sweat and toil' is the only thing that has been promised. Sweat and toil we will; but God forbid, 'blood and tears', and I hope that nothing will happen in this State that will draw our blood or our tears.

I shall rest content with limiting myself to the observations of the Govrnor on the Pay Committee's recommendations. His observations would seem to imply that the Ministerial Sub-Committee has spoken the last word on the concessions claimed by the N. G. Os. To quote his own words:

> "For some considerable time to come, the State's Revenues can bear no more strain on account of salaries and pensions. I very much hope that wiser counsels will prevail upon our employees and that they will understand that there are financial limitations to the sympathy and goodwill of Government..."

He goes on to say:

> "The additional concessions have given satisfaction to most sections of the non-gazetted officers".

Is it so; is the question? So far as my knowledge goes, N.G.Os. of the Police Department, of the Forest Depart-

ment, of the Survey and Land Records, the Judicial II Class Magistrates and Asst. Public Prosecutors,—these among others seem to be dissatisfied and disconsolate; and it is cold comfort for them to be told that there are financial limitations to the sympathy and good will of the Government. Permit me, Sir, to point out how and why they are dissatisfied. Let me take only the instance of Judicial II Class Magistrates and the Asst. Public Prosecutors, for these are the officers with whom I have had frequent contact and with whose problems—some of them,- I am a bit acquainted

Before referring to their problems, let me make one suggestion with regard to the unification of the judicial system. In Telangana, I am given to understad that there is only one category of Munsif-Magistrtes, with powers to try criminal cases which are triable by all I, II and III Class Magistrates. It will be beneficial to extend that system to the Andhra area,-to convert all Judicial II Class Magistrates into Munsif-Magistrates with criminal as well as civil powers. I would like to commend this suggestion to the State Economy Committee, as this reform will result in reduction of expenditure to the Government and will also benefit the Litigant public by enabling them to obtain legal remedies neareh home; and it will also help to reduce the pendency, because of smaller area of jurisdiction in each case.

This apart, I wish to bring to the notice of the Government the anomaly in the status of the Judicial II Class Magistrates. These officers have been raised to Gazetted rank with effect from 1st April 1958. The Pay Committee has recommended them the scale of pay of Rs. 200-20-400 as in the case of Tahsildars, who have also been recently promoted to the gazetted rank. That these two classes of officers should be bracketed together for purposes of pay is somewhat amusing. Some of the Tahsildars are non-graduates and their duties are limited to one Taluk in a district, while the Judicial II Class Magistrates are men with double degrees, with scholarship

in Law, with practical experience at the Bar for a few years, and with a liability to transfer from one end of the State to another. Consistent with their superior academic qualifications and experience, I beg to submit that their scale of pay should be made to correspond with the scale of pay prescribed for superior gazetted officers namely, Rs. 250-25-400. There is another small request I have to make in connection with the Judicial II Class Magistrates. Having been made gazetted officers as all other gazetted officers are provided with typists, it is necessary that these Judicial II Class Magistrates also should each be provided with a typist. That is a small matter.

Now coming to the Assistant Public Prosecutors, these are the orphans of the State and nobody would seem to think of them. It must be brought to the notice of the Government that they are doing very heavy and hard work. These Asst. Public Prosecutors also are double graduates. There are two grades among them: A. P. P. Grade I and A. P. P. II Grade. These, as I have just now said, are double-graduates, and for their recruitment rules insist upon longest standing at the Bar. I think they have to put in at least 4 years at the Bar, wheresas in the case of Judicial II Class Magistrates, 2 years is considered sufficient. But the worth anomaly in their case is that even A. P. Ps. Grade I are not raised to gazetted rank, while Tahsildars are raised to Gazetted rank. There seems to be no point in keeping them in the non-gazetted ranks. A. P. Ps. Grade I must be given gazetted rank and must be given the superior grade of Rs. 250-25-403. The A.P Ps. II Grade find themselves in a blind lane; and there is no 'vimochana' for them: once an A. P. P. Grade II. always, an A. P. P. Grade II. One or two amongst them may have the luck to get a chance of becoming A.P.P. Grade I. These unfortunate public servants require more attention. Originally A. P. P. Grade I was put on par with Tahsildars, and A. P. P. Grade II with Deputy Tahsildars. Now A. P. Ps. Grade I are not even gazetted whereas Tahsildars have become gazetted. May I request the Government now that A. P. Ps. Grade II, in view of their superior

academic qualifications and experience at the Bar, should be raised to Gazetted rank and placed on a par with Tahsildars and given the pay which is now sanctioned to Tahsildars, namely, Rs 200-20-400. It is a truism to say that a contented service personnel is a big asset to the State, and I hope that the Government may not assume that the last word has been said on the revision of pay scales of the N. G. Os. and that the best that could be done has been done to them. I pray that Government may seriously take up the question and revise the scales of pay in such a manner that it may give satisfaction to all officers of all the Departments of the Government.

Thank you, Sir.

*శ్రీ జి. వెంకటరెడ్డి(నంద్యాల) : అధ్యక్షా, గవర్నరుగారు సమిష్టి శాసనసభా సమావేశంలో చేసిన ప్రసంగాన్ని అభినందిస్తూ తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ప్రభుత్వం అన్ని మీమాంసలను వ్యాఖ్యలను తృప్తిపరచ జాలదు. గమనించవలసిన దేమిటంటే ప్రభుత్వం కాయశక్తుల శక్తి వంచన లేకుండా దేశాభివృద్ధికి ప్రజా శ్రేయాభివృద్ధికి పాటుపడుచున్నదా లేదా అన్నది. ఈ దృష్ట్యా సమీక్షచేస్తే మన ప్రభుత్వం బాగా పని చేస్తున్నదనే నా భావం. అన్ని రంగాలలో ఏ రాష్ట్రంలో లేనంతగా మన రాష్ట్రం అభివృద్ధి సాధించినది. మనం సాధించినది స్వల్పమే కావచ్చును; ఇంకా అనేకంగా సాధించవలసి ఉండవచ్చును. అది ప్రభుత్వంలోటు మాత్రం కాదు. కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలోనికి రాకముందున్న ప్రభుత్వ విధానమే దీనికి ముఖ్య కారణం. ఆరోజులలోనే దేశంలో ఉండే resources ను harness చేసి ఉన్నట్లయితే, సరియైన పథకాలను అమలుచేసి ఉన్నట్లయితే, ఈ నాడిన్ని సమస్యలుత్పన్నం అయేవి కావు. కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారం లోనికి వచ్చినప్పటినుంచి అనేక ప్రణాళికలను వేసి దేశాన్ని ముందుకు తీసుకు పోతున్నందుకు మన రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటె వెనుకబడకుండా అభివృద్ధి చెందుతున్నందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించవలసి ఉంది. ఎన్ని పనులు చేసినప్పటికి రాష్ట్రములోని అన్ని ప్రాంతాలకు అవి చెందడం సాధ్యంకాదు. అన్నీ ఒకేసారి కావాలంటే కావు. ప్రణాళికల ద్వారా అన్ని ప్రాంతాలు క్రమక్రమంగా అభివృద్ధిచెందుతాయని నా భావం. ఆహారం విషయంలో మన రాష్ట్రం స్వయం సమృద్ధంగా ఉన్నప్పటికి పెద్ద ప్రాజెక్టులనే కాక మీడియం, చిన్న ప్రాజెక్టులను కూడా నిర్మించడానికి కృషి చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది. విద్యుచ్ఛక్తి చాలినంతగా ఉత్పన్నం కానందున ఇంకా ఎక్కువగా

ఉత్పన్నం చేయడానికి కృషిచేస్తోంది. మనకున్న సాధన సంపత్తిని harness చేయడానికి కవసరమగు నిపుణులను తయారుచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నది పాలిటెక్నికులు, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, వెటర్నరీ కాలేజీలు, వ్యవసాయకాలేజీలు స్థాపిస్తున్నారు. దేశాభ్యుదయానికి కృషి జరుగుతున్నది అయినా నేను కొన్ని స్థానిక సమస్యలను గురించి చెప్పదలచినాను. నేడు రైతాంగంలో చాలా అజలడి ఉన్నది పన్నులు ఎంత వేస్తున్నది ఎలా వేస్తున్నది తెలియక రైతులు బాధపడుతున్నారు. గ్రామాలలో కరణాల V. Ms నియంతృత్వం మనకు తెలిసినదే. వారికి సరిపోనివారిని చాలా బాధిస్తున్నారు భూమి పన్నులు అనేక రకాలుగా ఉంటున్నాయి. ఈనాములు రైత్వారీగా మారడంవల్ల క్విట్ రెంటు పోయినందుని అదే ఒక పన్ను నీటిపారుదల విషయంలో పూర్వపు పన్ను కంటె అదనంగా కొన్ని పన్నులు వేసారు. Standardization పన్నులు, లైబ్రరీ పన్ను, సర్ చార్జి, వ్యాపారపు పంటలపై పన్ను—వీటన్నింటివల్ల ఏది ఏమో తెలియక తికమకలు పడుతున్నారు. కష్టం, వ్యయం అని అనుకోకుండా, ప్రతి గ్రామంలోను ప్రతిరైతు ఇవ్వవలసిన లెక్క తేల్చి ఇవ్వవలసిన పన్నును మూడు నాలుగు వాయిదాలలో ఇచ్చే వీలు కలిగించవలసి ఉంది దానికై వాయిదాకు 'ఇంత' అని ప్రతిరైతుకు డిమాండు నోటీసు ఇస్తే బాగుంటుంది. నీటిపారుదల విషయంలో స్థానికంగా చిక్కులు కలుగుతున్నాయి. కె. సి కెనాలు అభివృద్ధికై నాలుగు కోట్లు ఖర్చుచేసినారు. Localisation scheme ఒకటివేసి దానికి రెండు కోట్లు ఖర్చు చేస్తున్నారు 25 ఎకరాలకే కాలువలు త్రవ్వుతున్నారు 25 ఎకరాలలో రెండు మూడు సర్వే నెంబర్లుంటాయి. నలుగురైదుగురు రైతులుంటారు, వారికి వేరే field channelsను త్రవ్వించడంలేదు. దీనివల్ల ప్రజలకు చాలా చిక్కులు కలుగుతాయని కావలసినంత అభివృద్ధి కలుగదేమోననే భయము వుంది. ఈ 25 ఎకరాల భూములకు నీరు పారించాలంటే కాలువకు కావలసిన భూమిని acquire చేయడానికి, కాలువ త్రవ్వకానికి ఎక్కువ ఖరీదు అవుతుందని తోచినచో ఆభూమిని ప్రభుత్వమువారు acquire చేసి. కాలువ త్రవ్వించి ఆ మొత్తాన్ని రైతుల దగ్గరనుంచి వసూలు చేసుకుంటే వారు సులభముగా యిస్తారు. ఆ భూములు కూడా త్వరలోనే నీటిపారుదల సౌకర్యములు పొందగలుగుతాయి ఆయకట్టంత త్వరలో అభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గములో బీరవోలు అనే గ్రామములో ఒక చెరువు శిథిలమైపోయినది. చెరువుపల్లె అనే యింకో చెరువు ఉన్నది. దానికి సమీపములోనే గోర్లగుట్ట అనే వాగు ఉంది. శిథిలమైన బీరవోలు చెరువును బాగుచేయించి గోర్లగుట్ట వాగు నీటిని ఆ రెండు చెరువులలోకి రప్పించే ప్రయత్నము చేయవలెనని కోరుచున్నాను. కావాల, మశీదుపురము, శిరివెళ్ల అనే మూడు గ్రామము

-లకు కోసి ఒక చిన్న విద్యుచ్ఛక్తి స్కీము ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. చాలా సంవత్సరముల క్రిందటనే దానికి technical sanction కూడా అయినట్లు తెలుస్తున్నది. ఆ గ్రామాలలో చాలా బావులున్నాయి. విద్యుచ్ఛక్తి చాలా ఖర్చు కావడానికి వీలుంది. అది ఆదాయకరముగా ఉంటుంది. అది యింతవరకు అమలులోకి రాలేదు. దాని విషయం ప్రభుత్వమువారు త్వరలో పరిశీలిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ షేక్ మౌలాసాహెబ్ (ఉదయగిరి) : అధ్యక్షా, Point of order, Sir. నేను ముందు చీటీ పంపించాను నిన్న కూడా తమ chair దగ్గరకు వచ్చి చెప్పాను. ఇప్పుడు వచ్చిన వాళ్లకి తమరు అవకాశం యివ్వడం, ఎప్పుడూ శాసనసభలో ఆఖరువరకూ ఉండేవారికి అవకాశం యివ్వకపోవడం. యీ కుర్చీలు అన్నీ ఖాళీగా ఉంటే మీకు తృప్తి లేకపోతే నిజముగా కుర్చీలలో కూర్చుని శాసనసభ సమావేశం పూర్తయేవరకూ ఉండిపోవడం మంచిదా ? అటువంటప్పుడు నాకు ఎందుకు అవకాశము యివ్వలేదు. దయచేసి యికనైనా ఆపద్ధతి లేకుండా మార్చాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇకనుంచి మీరు యిట్లాంటివి మాట్లాడితే యిక్కడినుంచి వెళ్లగొట్టాల్సి వస్తుంది కనుక ఇది మాట్లాడకూడదని నేను మీకు గట్టిగా చెబుతున్నాను. ఇట్లాంటివి అడుగకూడదు, ఇక్కడ మాట్లాడకూడదు.

శ్రీ వి. వావయ్య (తిరువూరు) : అధ్యక్ష మహాశయా, గవర్నరుగారు తమ ప్రసంగములో మన ప్రభుత్వము యిప్పుడు జరుపుతున్న యింకా జరుపనున్న అనేక అభివృద్ధి కార్యకలాపములను సమీక్షించారు. దానికి వారిని నేను అభినందిస్తున్నాను. మన ప్రభుత్వము కేంద్రప్రభుత్వము ఏర్పాటు చేసిన ప్రణాళికల ననుసరించి అన్ని రాష్ట్రాలకంటె ముందంజవేసి పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వము యొక్క గౌరవమునుకూడా పొందుతున్నందుకు చాలా సంతోషముగా నున్నది. జిల్లా పరిషత్తుల బిల్లు, సెలక్టు కమిటీలో ఉన్న భూసంస్కరణల బిల్లు యితర రాష్ట్రాలకంటె అభివృద్ధి కార్యక్రమములలో ముందంజ వేస్తున్న దానికి తార్కాణము. ఈ మధ్య నాగార్జున సాగర్ dam విషయంలో గాడ్గిల్ నివేదిక బయటకు వచ్చినది. దాని ఎత్తు 590 అడుగుల నుంచి 540 అడుగులకు తగ్గుతుందని తెలిసి దాని క్రింద తమ భూములు irrigate అవుతవని ఎంతో కాలం నుంచి ఆశపడిన మా ప్రాంతపు ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు. ముఖ్య మంత్రిగారి statement వలన వారి ఆందోళనకు భయం కొంత తగ్గినప్పటికీ ముఖ్య మంత్రిగారు, నీటి పారుదల శాఖామాత్యులు కూడ dam ఎత్తును తగ్గించడానికి ఒప్పుకోము ఏ మాత్రం లోటు రానివ్వమని చెప్పినప్పటికీ కూడ ప్రజలలో గాడ్గిల్ కమిటీ రిపోర్టు పర్యవసానం ఏ విధముగా ఉంటుందోననే భయం తొలగిపోలేదు.

కాబట్టి ఏ పరిస్థితులలోకూడ dam ఎత్తు తగ్గించకుండా చూడాలని ప్రభుత్వము వారిని కోరుచున్నాను. నీటి పారుదలపనులు మొత్తంమీద చాలా ఉత్సాహము గానే జరుగుచున్నవి. 20 మధ్యరకము స్కీములకు సంబంధించి పనిజరుగుతున్నదని మొన్న మంత్రిగారు చెప్పారు. మన రైతులకు వ్యవసాయముమీద ఆసక్తి రోజు రోజుకు హెచ్చుతున్నది. చిన్న చిన్న ఏరులలోని నీరు వృథాగా పోనివ్వక అక్కడక్కడ 200 ఎకరములు మొదలు 500 ఎకరముల వరకూ భూములు గలవారు చేరి సహకార సంఘములు ఏర్పరచుకొని lift irrigation పెట్టుకుంటున్నారు దానికి సంవత్సరానికి 25 వేలు, 30 వేలు మాత్రమే అవుతుంది. అటువంటి సంఘాలకు ప్రభుత్వము ఋణాలు యిస్తే చాలా మంది lift irrigation సొసైటీలు యేర్పరచు కుంటారు. ఈ మధ్య నా నియోజక వర్గములో అనుముల్లంక అనే ఒక గ్రామములో 250 ఎకరాలతో lift irrigation సొసైటీలు పెట్టుకున్నారు. మొన్న 25వ. తారీఖున నీటి పారుదల శాఖా మాత్యులు దానిని ప్రారంభించడానికి కార్యక్రమము నిర్ణయింపబడినది. కాని అప్పుడు వచ్చిన వరదలవల్ల వారు రాలేక పోయినారు. కాని ఆ స్కీము ప్రారంభింపబడి పని జరుగుతున్నది. lift irrigation వల్ల లాభం ఉంది కాబట్టి ఆ సంఘాలకు ప్రభుత్వము ధన సహాయము చేయవలసినదిగా కోరుతున్నాను. నీటి పారుదల విషయములో నా నియోజకవర్గములో దాదాపు ఆరు సంవత్సరముల నుంచి నాలుగు స్కీములు తయారై ఉన్నాయి. Investigation జరిగింది. Detailed Estimates కూడ పూర్తిచేయబడినవి. ఇవి అన్నీ రెండు లక్షల రూపాయలలోపు స్కీములు. పెద్ద స్కీములు కానేకావు. ఈ స్కీములను పూర్తిచేస్తే దాదాపు మూడు వేల యకరములకు నీటి పారుదల సౌకర్యముకలిగి రైతులెంతో లాభమును పొందుతారు. ప్రభుత్వానికి కూడ యెక్కువ రెవిన్యూ వస్తుంది. అందుచేత ప్రభుత్వము శ్రద్ధతీసుకుని యీ నాలుగు స్కీములను మంజూరు చేయాలని కోరుతున్నాను సహకార వ్యవసాయం గురించి గవర్నరుగారి ప్రసంగములో ప్రస్తావించారు. ఆంధ్రలో 15 సంఘాలు, తెలంగాణాలో 30 సంఘాలు ఏర్పాటు చేస్తారని గవర్నరుగారు చెప్పారు. కేవలం Societies పెట్టడమే కాదు. గౌరవ సభ్యులు శ్రీ కోదండ రామరెడ్డిగారు, శ్రీ లక్ష్మణదాసుగారు చెప్పినట్లు సహకార సేద్యమునకు వ్యతిరేకముగా బ్రహ్మాండమైన ప్రచారము గ్రామాలలో జరుగుతున్నది. ఆ ప్రచారం రైతుల హృదయాలలో నాటుకుపోతే మరి పెకలించడానికి అవకాశంలేని పరిస్థితులు వస్తాయి. శ్రీ నెహ్రూగారు అనేకసార్లు చెబుతున్నారు. బలవంతంలేదని ఎవరంతట వారు ఐచ్ఛికంగా Societies పెట్టుకొని వ్యవసాయం చేసుకోడానికి సహాయం చేస్తామని, అదే నాగపూర్ తీర్మానములో స్పష్టం చేయబడింది. అధికాహారోత్పత్తికి సహకార వ్యవసాయం అత్యంత అవసరముగా కనబడుతున్నది. 20 ఎకరాలు, 30 ఎకరాలు భూమిగల పెద్ద పెద్ద రైతులు భూములను రమ్మని అనడము లేదు.

మన దేశములో 1 ఎకరము, 2 ఎకరములు కలిగిన చిన్న రైతులు ఎంతో మంది వున్నారు. వారికి వ్యవసాయపు ఖర్చులు ఎక్కువగా అయిపోతున్నవి ప్రభుత్వము ప్రవేశపెట్టుచున్న ఈ సహకార సంఘాల వలన ఇటువంటి చిన్న రైతులు ఎక్కువ లాభపడే అవకాశము వుంది. అప్పుడు వారికి వ్యవసాయపు ఖర్చులు తక్కువ అవుతాయి రష్యా, చైనాలలోని సమిష్టి వ్యవసాయమును మన దేశములో ప్రవేశ పెడుతున్నారని కొందరు భయపెట్టుతున్నారు చైనా, రష్యాల సోషలిజమును ప్రవేశ పెడుతున్నారని ప్రచారము సాగుచున్నది. గాంధీగారి శిష్యుడైన నెహూర్రుగారు రైతులను బానిసలుగా చేయడానికి ప్రయత్నము చేస్తారా అని మనము ఆలోచించుకోవాలి. ఈ వ్యతిరేక ప్రచారానికి మనము మూకీభావము వహించిన లాభము లేదు దీనిని ఎదుర్కోవాలి. రైతుల హృదయాలకు ఈ వ్యతిరేక ప్రచారము నాటకుండ చేయాలి. లేనియెడల సామాన్య రైతులు ఇది చైనా, రష్యాలలోని సమిష్టి వ్యవసాయము వంటిదే అనుకొంటారు. ఈ విషయములో ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ మౌలా సాహెబ్ : అధ్యక్షా, గవర్నరుగారి అభివందన తీర్మానాన్ని బలపరుస్తూ వారికి సాధన్యవాదాలు అర్పిస్తున్నాను మన ప్రక్క రాష్ట్రములో నున్న ప్రతి పక్ష సభ్యుల ప్రభుత్వముతో మన ముఖ్యమంత్రి గారు సవాలు చేశారు. ఆ సవాలు ప్రతి ఫలము ఈ నాడు మనందరము కళ్ళార చూచినాము, ముఖ్యమంత్రి గారి సవాలు నెగ్గినందుకు వారికి సాధన్యవాదాలు అర్పిస్తున్నాను. శాసన సభ్యులు అందరికి ఈ గౌరవము దక్కించినందుకు అభినందించ వలసి ఉన్నది. దేశములోని బీద ప్రజానీకము గాంధీ యుగము-జగము-వచ్చి ఈ దారిద్ర్యాన్ని నిరుద్యోగతనాన్ని పారద్రోలుతుందని ఈ ప్రభుత్వములను బలపరచినారు. దాని మూలముగా మనకు అధికారము చేకూరినది. వీటిని పారద్రోలడానికి ప్రయత్నిస్తామని ఆనాడు platforms మీద చెప్పాము కాని ఇంత వరకు పూర్తిగా సాధించలేక పోయాము Socialism ను స్థాపించాలని అనుకొన్నాము. మన దేశములో అది సాధ్యమయ్యేటట్లు కనుపించడము లేదు. బీద ప్రజానీకము మీద ఎన్నో పన్నులు విధించుచున్నాము. చదువు లేకుండా ఉన్న బీదవారు నిరుద్యోగులుగా చాల మంది ఉన్నారు. ధనము ఉండి, దానికి తగిన వసతులు కలిగివుండిన చదువుకొనిన నిరుద్యోగులు చాల మంది వున్నారు. రాబోయే బడ్జెటులో అయినా ఈ బీద ప్రజానీకము యొక్క అభివృద్ధికి డబ్బును కేటాయించి, వారికి పరిశ్రమల్లో పనిని కల్పించి సహాయము చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పినందుకు సంతోషము. ఈ బీద ప్రజానీకము ప్రభుత్వానికి వెన్నెముక వంటి వారు. వీరికి సహాయము చేసి శ్రీ సంజీవరెడ్డిగారు మన ఆంధ్ర ప్రదేశ్ ఖ్యాతి నిలుపు తారని ఆశిస్తాను. N. G. O. ల విషయము ఎన్నోసారులు ప్రభుత్వమునకు విన్న

వించాను. 100 రూపాయలలోపు వున్నవారి సంగతి ఆలోచించాలని కోరాము. Pay Committee report వల్ల ఈ 100 రూ॥ల లోపు జీతము సంపాదించు వారికి, ఆశించినంతగా ఫలించలేదు. జవాను మొదలు, higher grade teacher వరకు కనీసము 60 రూ॥లు జీతమయినా వుండాలి. లోయర్ డివిజన్ గుమాస్తా లకు రూ. 100 లకు తగ్గకుండా జీతం వుండాలని. మొదటినుండి ఈ తక్కువ జీతాల వారి ఆందోళనగాని ఆ ప్రకారం చేసి వారి ఆందోళన తగ్గించాలని కోరు చున్నాను. Estates, వాటికి సంబంధించిన గ్రామాలు ప్రభుత్వము స్వాధీనము చేసుకొన్నందుకు మనమందరము సంతోషించాము. కాని, పరిస్థితులు ఇప్పుడుచాల కష్టముగా వున్నవి. Estates తీసుకొన్నపుడు చెప్పినది ఒకటి. తరువాత అయినది ఒకటి. వాటిలో వున్న అడవులకు సంబంధించిన నిబంధనలు సరికావని ఒక సంవత్సరము క్రిందట ముఖ్యమంత్రి గారికి ఒక తంతిని ఇస్తూ గవర్నరుగారికి కూడ ఒక కాపీ పంపించాను. త్వరలోనే చూస్తున్నా మన్నారు. ఈ estate గ్రామాలలోని రైతులెవ్వన్నను కొట్టకుండా మంత్రి వర్గం stay ఇచ్చినట్లు స్వర్గస్థులైన శ్రీ కళా వెంకటరావుగారు డిసెంబరు 17వ తేదీన తెలిపారు. కాని ఇంత వరకు stay అమలు జరుగలేదు. ఇది వరకు వున్న బాధలు కంటె ఎక్కువ బాధలకు గురి అయినారు. గ్రామాలలోని రైతులు ప్రభుత్వము మీద అనవసరమైన అపోహలకు గురి అగుచున్నారు. అందుచేత వారి కష్టాలను నిర్మూలించాలని కోరుతున్నాను. త్రాగడానికి నీరులేక అల్లాడిపోతూ వుంటే మురికి కాలువలు బాగు చేయించాలని కొంత మంది సభ్యులు చెప్పారు. ఉదయగిరి నియోజక వర్గము మన ఆంధ్రప్రదేశ్‌లోనే వెనుకబడిన ప్రాంతము. అక్కడ పెద్ద చెరువులు కాని, కాలువలుగాని లేవు అచ్చటి ప్రజల కష్టాలనుగురించి అనేక సార్లు విన్నవించుకొన్నాను. అక్కడి water లో ఫ్లోరిన్ వుండటముచేత ఆ నీరు త్రాగితే 100 సం॥లు అయుస్సు వున్నవారు 50 సం॥లలోనే గతించు చున్నారు. పంచాయితీ బోర్డు వారు డబ్బును ఖర్చుపెట్టి అక్కడ సదుపాయాలు చేసుకోవాలని అంటారు. వారికి రాబడి ఎక్కువగా లేకపోవడముచేత వారు అక్కడ కొండమీద వున్న కాలువను బాగుచేయించుకొనలేక పోతున్నారు. కనిగిరిలో కూడ కుళాయీలకు స్కీము వున్నది. వీటిని బాగు చేయించాలి. world helth organisation scheme క్రింద కోట్ల రూపాయలు ఖర్చు పెడు తున్నారు. మనప్రభుత్వమువద్ద డబ్బులేకపోతే దాని బాపతులోనుండి శాంపులుగా అయినా ఈ ప్రాంతాలలో ఖర్చుపెట్టి మంచినీటి సదుపాయములను కలుగచేయ వలసినదిగా కోరుచున్నాను. నాగార్జునసాగర్ కుడికాలువ విషయములో 2½ సం॥ల నుంచి ఎన్నో పర్యాయములు సూచించినాను. కుడి కాలువ పోవు ప్రదేశాన్ని అంతను దర్శించాలని మన గవర్నరుగారిని ముఖ్యమంత్రి గారిని కోరుచున్నాను. దాని వలన శ్రీ వెడ్డిగారు తలంచిన ఉద్దేశము సాధించగలరని ఆశిస్తూ తప్పక

ఆ ప్రదేశాన్ని చూడాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. డామ్ ఎత్తు తగ్గించటం, ప్రభుత్వం వారిచ్చిన కాల్వను సగం భాగమే 11 వేల క్యూసెక్కులకు మాత్రమే త్రవ్వించటం, దానికి ప్రథమ దశ మాత్రమే వుందికాని రెండవ దశ లేదని చెప్పటం, ప్రథమ దశలోనైనా నెల్లూరుజిల్లాను చేర్చక పోవటం, కొత్తగా శ్రీశైలం ప్రాజెక్టును నిర్మిస్తామని చెప్పట—ఈ కారణాలవల్ల నెల్లూరుజిల్లాలోని ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ కుడికాల్వ నెల్లూరుజిల్లాకు లేదని ప్రజలు ఎటువంటి దురభిప్రాయములేకుండా వుండటానికి ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసి వారికి తృప్తి కల్గిస్తారని ఆశిస్తున్నాను.

ఉదయగిరి తాలూకాలో గండిపాలెం ప్రాజెక్టు వుంది 1921 లో ఇంగ్లీషు దొర ఇంజనీరుగా వున్నప్పుడు వారు నెల్లూరుజిల్లాలో మోపాడు, ఈలవలపాడు, గండి పాలెం ప్రాజెక్టులు ముఖ్యమని, గండిపాలెం ప్రాజెక్టుకు ప్రథమస్థానమివ్వాలని చెప్పారు. ఇర్రిగేషన్ మంత్రిగారు చూచి inves-tigation కు సిబ్బందిని వేసి ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేయిస్తానని చెప్పారు ఆ ప్రాజెక్టును వెంటనే పూర్తిచేసి అక్కడ వెనుకబడిన ప్రాంతాలకు నీటి వసతి సౌకర్యాలను కలుగచేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: అధ్యక్షా, నాల్గు రోజులనుండి జరుగుతున్న చర్చలో ఈరోజు చాలాబాగా జరిగింది. మాట్లాడిన సభ్యులందరు సామరస్యాత్మకమైన విమర్శలు చేశారు. ఇంత సవ్యంగా జరుగుతున్న ఈ తరుణంలో తలవని తలంపుగా భారతదేశంలో, ఎక్కడో, ఏదో మూల జరిగిన ఒక చర్యకు ఇక్కడ ఈనాడు మిత్రులు అసెంబ్లీనుండి బైటకు వెళ్ళిపోవటం చాలావిచారకరము. నేను కేరళసమస్య గురించి ఇక్కడ ప్రస్తావించడం న్యాయంకాదు, అనవసరం కూడ. అక్కడ ఏమి జరుగుతున్నది? ఎట్లా జరుగుతున్నది? కేరళ ప్రజలు, ఢిల్లీప్రభుత్వం పెద్దలు పరిశీలిస్తున్నారు. కేరళప్రభుత్వంతో వారు సంప్రదిస్తున్నారు కమ్యూనిస్టు నాయకులతో చర్చిస్తున్నారు. తొందరపడి, ఏదో పదినిమిషాలలో చేసిన పని కాదు. సాధారణంగా, రాష్ట్రప్రభుత్వాలు నడుస్తున్నప్పుడు అక్కడ అధ్యక్షుని పాలనను ప్రవేశ పెట్టటం ఢిల్లీ ప్రభుత్వానికిగాని, కాంగ్రెసుకుగాని సంతోషకరం కాదు. ఒక్క కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్నచోటనే కాదు. కాంగ్రెసు ప్రభుత్వాలు వున్నచోటకూడ విధిలేని పరిస్థితులలో అలా చేయవలసివస్తుంది. కాని కాంగ్రెసు ప్రభుత్వాలువున్న చోట ప్రెసిడెంటురూల్‌ను చట్టసమ్మతంగా, పెక్షన రూపకంగా అమలు జరుప వలసిన అవసరం లేదు. పంజాబులో డాక్టరు గోపీచంద్ భార్గవగారు ముఖ్యమంత్రిగా వున్నరోజుల్లో, అక్కడ ప్రభుత్వము సక్రమంగా నడవడంలేదని తెలుసు కొన్నప్పుడు సెక్షన్నుకు, కాన్స్టిట్యూషన్నుకు తావు ఇవ్వకుండా కాంగ్రెసువారే కమిటీలో తీర్మానరూపకంగా మంత్రివర్గాన్ని వెంటనే రాజీనామా ఇప్పించి

ప్రెసిడెంట్ రూల్ ను అక్కడ ఇంపోజ్ చేసిన సంగతి మనకు తెలుసు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు వున్నచోట మాత్రమే ఈచట్టాన్ని ఉపయోగించి అధ్యక్షుని పరిపాలనను తీసుకువస్తామని చెప్పటం సబబుకాదు. పంజాబులో డాక్టరు భార్గవాకు ఏ సూచనను ఇచ్చారో, అదే సూచనను కేరళ ప్రభుత్వానికి, ప్రధానమంత్రి ఇచ్చినారు కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నచోటైతే ఆసూచనను తూచా తప్పకుండా పాటిస్తారు. రాజీనామాలు ఇవ్వాలన్న నిమిషంలో రాజీనామాలు ఇస్తారు. ఆ విధంగా వారిసూచనను విననిచోట చట్టసమ్మతంగా కార్యాచరణకు పూనుకోవడం తప్ప వేరే మార్గంలేదు ఏమైనా ఢిల్లీప్రభుత్వపు చర్యను నిరసిస్తూ మనశాసనసభలోని కమ్యూనిస్టుపార్టీవారు, ఇంకా మిగిలిన మిత్రులు కొందరు ఈరోజు పూర్తిగా బైటకు పోవడం విచారకరమని మాత్రమే నేను చెబుతున్నాను. మనం మన రాష్ట్ర పరిపాలనలో నిమగ్నులం కావాలి. అక్కడక్కడ ఇతర రాష్ట్రాలలో ఏ కారణాలవల్లనో అల్లరులు జరుగుతూ ఉంటాయి. నేడు కేరళలో కావచ్చు. మరొక కారణంవల్ల - లిన్గ్విస్టిక్ బేసిస్ వల్ల - బొంబాయిలో రావచ్చు. ఇంకో కారణంవల్ల కలకత్తాలో కొంత అలజడి జరగవచ్చు ఏరాష్ట్రంలోనో ఎక్కడో ఏదో ఒకటి జరుగుతూవుండవచ్చు. ఇంత విశాలమైన భారతదేశంలో ప్రశాంతమైన వాతావరణం వుండడం కష్టము. కాని భారతీయులముగా గర్వించదగిన విషయమొకటి వుంది. ఆశియా ఖండంలో అనేక దేశాలు మాడిపోతున్న ఈ రోజుల్లో, అనేక ప్రభుత్వాలు కూలిపోతున్న ఈ రోజుల్లో, అనేకచోట్ల చట్టసమ్మతమైన ప్రభుత్వాలులేని ఈ రోజుల్లో, భారతదేశంలో, ప్రశాంతమైన వాతావరణంలోప్లానింగ్ అని, డెవలప్ మెంట్ స్కీములని మనం అనేకం వేసుకొంటున్నాము. అక్కడక్కడ అల్లరులు జరగవచ్చు. చిన్న అల్లరులకు ప్రాముఖ్యం ఇచ్చి, బ్రహ్మాండమైన కార్యక్రమమును మరచి, ఈ కాంగ్రెసు ప్రభుత్వము, నెహ్రూగారు ఏదోచేయరాని పాపం చేశారని ప్రపంచానికి చాటడానికి పూనుకోవడం విచారకరం. ఇప్పుడు కేరళలో జరిగిన ప్రమాదం ఏమీ లేదు. కమ్యూనిస్ట్ పార్టీ ప్రజామన్ననను పొందకల్గితే మరల తప్పకుండా రావటానికి వీలుంటుంది. కర్నూలులో వుండగా ప్రకాశంగారి ప్రభుత్వం పోయింది. కాంగ్రెసువారు నాల్గుసీట్లలోకూడా గెలవలేరేమో నమకొన్నాము. కాని ప్రజాస్వామిక సిద్ధాంతంపైన విశ్వాసం వున్న అందరూకలసి ఎంతో మెజారటీతో మరల కాంగ్రెసు రావడం తెలిసినదే. ఒకసారి ఒకపార్టీ, మరొకసారి మరొకపార్టీ అధికారంలోకి రావచ్చు. ఇది ఈ నాటి ధర్మంకాదు. వేదకాలం నుంచీ వస్తున్న ధర్మం. పాతకాలంలో యుద్ధం చేస్తున్నప్పుడుకూడ రెండు వర్గాలకు గెలుపు లభించలేదు. పాత చరిత్రనుబట్టి, పురాణాలనుబట్టి, ఒక వర్గమే గెలవడానికి వీలుంటుందని తెలుస్తున్నది. ఉత్తరగోగ్రహణంలో భీష్ముడు దుర్యోధనునితో చెప్పాడు.

"రాజచిక్కితై పెనంగిన బలంబులు రెండును గెల్వనేర్చునే" అని;

ఆ నీతి ఈ నాడు కూడా వర్తిస్తుంది. ఏనాడో భీష్ముడు చెప్పిన విషయాలు ఈ నాడు మన రాజ్యాంగానికి కూడా వర్తిస్తాయి. అందుచేత ఎక్కడో ఏదో అయిందని ఆంధ్రదేశాన్ని ఒడుదుడుకులలోనికి ఈడ్చటంవల్ల దేశానికి చెడు చేసినవారు అవుతారు. ప్రతిపక్షంవారు ఇక్కడ లేకపోయినా, పత్రికాముఖంగా ఈ వేదికనుండి, ప్రజానీకానికి, ప్రతిపక్షవర్గానికి నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఈ ప్రశాంతతను కాపాడుకోవాలని, గవర్నరుగారు దేశంలో పరిశాంత వాతావరణం వుందని చెబితే ఆ క్రెడిట్ ప్రభుత్వానిది, పోలీసువారిది కాదని, ఆ క్రెడిట్ అంతా అపొజిషన్‌కి వస్తుందని వెంకటేశ్వర్లుగారు చెప్పారు. నేను వారితో తప్పకుండా అంగీకరిస్తున్నాను. అపొజిషన్ పార్టీ, రూలింగ్ పార్టీలు కలసి పరిశాంత వాతావరణంలో డెవలప్ మెంట్ కార్యక్రమములను చేసుకొనడం చాలా అవసరం. మనం చేసుకోవలసిన కార్యక్రమములు అనేకం వున్నాయి. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం చాల వెనుకబడివుంది. మనం ఇంతకంటె ఎక్కువ దీక్షతో, పట్టుదలతో, పనిచేస్తే తప్ప మిగిలిన రాష్ట్రాలతో సమానంగా ముందుకు పోవడానికి అవకాశం వుండదు. కనుక ఉద్రేకాలను పెంచుకోకుండా, ఈ రెండవ ప్రణాళికను పూర్తిచేసుకొని మూడవ ప్రణాళికను చక్కగా వ్రాసుకోవలసివుంది. చెన్నారెడ్డిగారు మాట్లాడుతూ మూడవ ప్రణాళికను శాసన సభ్యులందరి సహకారం తీసుకొని, వ్రాయాలని చెప్పారు. మేము ఆ విషయాన్ని ముందే ఆలోచించాము. మాకు ఢిల్లీ ప్రభుత్వమునుండి కూడ పార్టీలతో నిమిత్తం లేకుండా, ప్రజాప్రతినిధు లందరి సహకారం తీసుకొని మూడవ ప్రణాళికను తయారుచేయండి అని డైరెక్టివ్ కూడ వచ్చింది. "మూడవ ప్రణాళికలో ఎంత వుండాలి? దానిలో ఏఏ డిపార్టుమెంటులలో ఎంత ఎంత ఖర్చు పెట్టాలో అన్ని పార్టీలవారు సమగ్రంగా చర్చించుకోండి." అని మన పెద్దలు ఆజ్ఞాపించడం, అప్పటికప్పుడే ప్రభుత్వం చర్యలు తీసుకొనడం కూడ జరుగుతోంది.

ప్రజా సంస్థలకు సంబంధించిన కార్యక్రమాలు రాష్ట్రములో ఏ కలెక్టరుకో గాని, లేక ఏ పార్టీకో గాని, సంబంధించినవి కావు. అవి మనము అందరము కలసి పనిచేసుకోవలసిన కార్యక్రమములని భావించ గోరుచున్నాము. ఎక్కడో ఏవో లోపాలు జరుగుతున్నవని శాసన సభ్యులు చెప్పారు. ప్రభుత్వము అవి అన్ని కూడ పరిశీలిస్తుంది. ఈ తీర్మానాన్ని గురించి ఉద్రేకాలకు ఏ మాత్రము తావు ఇవ్వకుండా మిత్రులందరు చక్కని ఉపన్యాసములు చేశారు. అందుకు నాకు చాలా సంతోషముగ నున్నది. గత సంవత్సరముకంటె ఈ సంవత్సరము ఉపన్యాసముల ధోరణి అంతా చాలా శాంతియుతముగాను, హెచ్చు స్థాయిలోను ఉన్నవని మాత్రము చెప్పగలను. కాంగ్రెసు పక్షమువారేకాదు Opposition పార్టీల వారు కూడ చాలా హెచ్చు స్థాయిలో ఉపన్యసించారు. సామాన్యముగ ఉద్రేక పూరితముగ మాట్లాడే మన డాక్టరు చెన్నారెడ్డిగారు కూడ ఈ సారి చాలా

ప్రశాంత వాతావరణములో సలహా పూరితమైన ఉపన్యాసము చేశారు అందుకు వారిని నేను ప్రత్యేకముగ అభినందిస్తున్నాను. Planning విషయము గురించి వారు కూడ సలహాలు ఇచ్చారు. అవి మేము అంగీకరించాము ఈ సలహాలు వారు చెప్పకముందే ఎప్పుడో వాటిని ప్రభుత్వము ఆచరణలో పెట్టి ఒనిసాగింప చేస్తున్నది. ఇంకను ప్రయత్నాలు జరుగుతునే ఉన్నవి. ఈ విషయము వారు గుర్తిస్తారను కుంటాను. ఇక మిగిలిన విషయాలను గురించి నేను సమాధానములు చెప్ప నవసరము లేదు Opposition Party వారు మాట్లాడేటప్పుడు ఏమైనా Constructive suggestions ఇచ్చినగాని, ప్రభుత్వము ఇంత వరకు సాధించిన ఘన విజయాలను గురించి గాని ఒక్క దానికైనను కనీసము సానుభూతి పూర్వకముగా ప్రభుత్వాన్ని అభినందించ లేదు. ఇదే నాకు విచారము. ఈ విజయములు సాధించారని ఏ ఒక్క సంజీవరెడ్డినో, లేక ఏ మెహదీ నవాజ్ జంగ్ గారినో, లేక ఏ ఒక్క మంత్రినో అభినందించమని నేను కోరడములేదు. ఈ పనులు మనము అందరము కలసి సాధించినవే గదా! ఇవి ఏ ఒక్కరో సాధించినవి కాదుగదా! రాష్ట్రములో ఉన్న మూడు కోట్ల పైచిల్లర ప్రజానీకము కోసము కష్టపడి సాధించుకున్నది అంతేకాని ఏ ఒక్క కాంగ్రెసు పార్టీకోసమో ఈ ప్రాజెక్టులు కట్టించడములేదు ఫలానా ప్రాజెక్టు ఒక్క కాంగ్రెసుపార్టీ వారికోసమే కట్టించబడింది అని ఎవరైనా ఒక్కరు ముందుకు వచ్చి చెప్పమనండి. అయినను ఆ విధముగ చెప్పటానికి వీలున్నదా ? అందరి ప్రజలకోసము, అన్ని పార్టీలవారము కలిసి చేసుకున్న పనులు ఇవి. రాష్ట్రములో చేయబడే ప్రతి కార్యక్రమముకూడ ప్రజలకొరకేగదా ! అందువల్ల ఈపనులు మనమందరము సగర్వముగా, ఈ పని మాది, మా కొరకు తలపెట్టబడింది అని Communist Party వారు కానివ్వండి, Democratic Socialist Party వారు కానివ్వండి, మనము అందరము కలసి ఈపనులు సాధించుకున్నాము గదా అని ఈ సమావేశములో మనలో మనము ఆనందించుకుని ఉంటే, నేను ఎంతో సంతోషించేవాడిని. ఆవిధముగ చేయకపోయినందుకు నేను చాలా విచారపడు తున్నాను. రెండు ప్రాంతాలు ఒకటిగా చేసుకున్నందుకు integration problems ఎన్నో ఉన్నవి. అవిఅన్నీ మనము సరిచేసుకోవాలి. మనము ఇక్కడికి ఆరంభములో వచ్చినప్పుడు మన మనస్సులో ఎంత బాధపడినామో మనకందరకీ తెలుసు ఆంధ్ర తెలంగాణాలు రెండు ఒకటి అయినప్పుడు ఉద్యోగాల విషయములో కాని, ప్రమోషన్ల విషయములో గాని, ఎక్కడెక్కడ ఏలాంటి తగాదాలు వస్తాయో అని మనము ఎంతో భయపడినాము. అలాంటి చిక్కు ఏదైనా వస్తే, అది perpetual గా bitter feelings లోనికి దింపుతుందేమోనే అని భయపడినాము. కాని ఇప్పటికి మనము ఇక్కడికి వచ్చి దరిదాపు మూడుసంవత్సరములు కావచ్చింది. యీ మూడు సంవత్సరములలోను ఏలాంటి తగాదాలు రాకుండా

ప్రశాంత వాతావరణములో మనము ప్రభుత్వ కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నాము. మద్రాసు రాష్ట్రమునుంచి మనము విడిపోయిన తరువాత, ఆ రాష్ట్రము సవ్యముగ పనులు చేసుకొని పోతున్నది. ఇంకా మనకైనా కొన్ని యిబ్బందులు ఉన్నవి. మద్రాసునుంచి కేరళకూడ విడిపోయింది మన రాష్ట్రము మాదిరిగ అదిపోయి యింకొక రాష్ట్రములో చేరలేదు మనము ఇక్కడికి వచ్చాము. తెలంగాణాలో కలుసుకొని పనిచేయవలసి వచ్చింది. ఈరెండు integrate చేసుకునే సందర్భములో ఎన్నో చిక్కులు వస్తున్నవి. అవి ఒక్కటొక్కటే దాటుకుని పోతున్నాము

మద్రాసు రాష్ట్రమునుంచి బైటికి పోయిన రాష్ట్రాలేకాని, ఇంకొకటివచ్చి అందులో చేరలేదు. అక్కడ ఉన్నవారందరు పాతవారే. కాని మనము అట్లా కాదు. మనము తెలంగాణా వారితో కలుసుకున్నాము. మనము రెండు రాష్ట్రముల వారము అయినాము. ఇరువురికి వేరువేరు రూల్సు, యాక్ట్సు ఉన్నవి. అవి సమన్వయ పరచుకొని ఒకే స్థాయిలో నడుపుకోవలసి వచ్చింది. ఆ సందర్భంలో చిక్కులువస్తే ఎదుర్కొనక తప్పడము లేదు. మనకు కొత్త problems ఎన్నో arise అవుతున్నవి ఇప్పటివరకు అవి అన్నీ సమర్థించుకొని పని చేసుకోగలుగుతున్నాము. మద్రాసువారంటే, వారు ఉన్నచోటనే ఉన్నారు. మనమట్లాకాదు. మొదట మన ఆఫీసులు తెచ్చుకొని కర్నూలులో చెట్లక్రింద పెట్టుకున్నాము అక్కడ మూడేండ్లు గడిపాము. తరువాత ఇక్కడికి వచ్చాము. మనము వచ్చినప్పుడు మనకిక్కడ ఏలాంటి వాతావరణము ఉన్నదో మనకందరికీ తెలియక పోలేదు. ఆ చిక్కులు అన్నీ ఇంతవరకు successful గా ప్రశాంతముగా దాటుకొని పనిచేసుకోగలిగినందుకు నిజముగ సంతోషించదగ్గ విషయము. వ్యక్తిగతంగా చూస్తే ఏవైనా లోపాలు ఉంటే ఉండవచ్చు. అన్ని విషయములు నాకు తెలుసును అని కాదు. ఏఉద్యోగస్థునికైనా రావలసిన ప్రమోషను రాకపోవచ్చు. Service Rules and conditions లో ఏవో తేడాలు ఉంటే ఉండవచ్చు. రాజలింగంగారుకూడ ఇక్కడ Service Rules ను గురించి లోపాలు చెప్పారు. అలాంటివి ఉండవచ్చు, లేవని నేను చెప్పను. అలాంటివి ఏవైనా ఉంటే, అవి అన్నీ మనము చర్చించుకొని సరిదిద్దుకోవచ్చు. ఏదిక్కు వచ్చినా, ఇప్పుడు వేసిన కమిటీ బాగాలేకపోతే, మరొక కమిటీని వేసుకోవచ్చు. ఆ కమిటీలు బాగాలేకపోతే All India Service వారిని ఒకరిని ఢిల్లీనుంచి తెప్పించుకొందాము. అప్పుడు రాజలింగంగారు కూడ suggestions ఇవ్వవచ్చు. ఈ విషయములో ఏవైనా సంగతులు మాట్లాడాలంటే రండి, Chief Secretary తో మాట్లాడుకుందాము. అన్ని విషయాలు చర్చించుకుందాము అన్నధోరణిలో, మాకు ఇది కావాలి, అది కావాలి, ఇతనికి ఈ ఉద్యోగము కావాలి అనే మాదిరి పరిస్థితులన్నో కల్పించుకుంటే మంచిది. ప్రభుత్వముకూడ ఎంతో జాగ్రత్తగా అన్ని

విషయాలు పరిశీలించి చేయటానికి ప్రయత్నిస్తున్నది. ఈ Services and promotions విషయములలో ఏవో కారణములవల్ల ఎన్నో ఇబ్బందులు, ఉద్రేకాలు వచ్చినను, ప్రభుత్వము ఒక విధముగ పనులు జరుపుకుంటూ వస్తున్నది.

తరువాత Plan expenditure ను గురించి, యింకా ఇతర విషయాలు గవర్నరుగారి ప్రసంగములో చెప్పారు. అందుకు ఒకరైనా అభినందిస్తారేమోనని అనుకున్నాను. ఎక్కడనో ఖర్చుచేయడానికి plan expenditure క్రింద చూపించి allot చేయడము ముఖ్యంకాదు. ఆ డబ్బు సవ్యముగా ఖర్చుచేయడం, schemes ను push through చేయడము చాలాకష్టం. ప్రతిసారి administrative problems ఎన్నో వస్తూ ఉంటాయి. అలాంటిది. మనము ఎక్కడినుంచి ఎక్కడికి పోయినామో చూడండి 1956-57 లో నాలుగుకోట్ల రూపాయలు ఖర్చుచేసిన మనము ఈనాడు పదహారు కోట్లు ఖర్చుచేయటానికి చూస్తున్నాము. అంతకు నాలుగింతలు ఖర్చుచేయటానికి ప్రజలు ఉత్సాహముతో ముందుకు వస్తున్నారు. శాసనసభ్యులుకూడ వస్తున్నారు. మాకు ఈస్కూలు కావాలి మాకు ఈ రోడ్డు కావాలి ఇవ్వండి అని అడగడముకూడ జరుగుతున్నది. వారంతటవారే వచ్చి అడగడము నేర్చుకున్నారు. ఈవిధముగ జరగడము ఒక్క రాయలసీమలోనే కాదు, ఆంధ్రలో కాదు. చిట్టచివరికి తెలంగాణాలో కూడ జరుగుతున్నది. తెలంగాణా ప్రజలు కూడవచ్చి అడుగుతున్నారు. మొదట విశాలాంధ్ర ఏర్పడిన రోజులలో మా తెలంగాణా చాలా వెనుకబడి యున్నదన్నారు. కాని మా ప్రజలు ఈ contribution కట్టుతారు అని మాత్రము చెప్పారు. ఈ Planning Development కార్యక్రమాలు అన్నీ జరగకుండా నిలబడిపోతాయేమోనని చాలామంది మిత్రులు చెప్పారు. డబ్బు ఇవ్వలేకపోతే శ్రమదానమైనా ఇవ్వాలని కోరి ప్రజలను ప్రోత్సాహించి కొంతవరకు కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చాము. నిజానికి ప్రభుత్వమే అన్ని పనులు చేయలేని పరిస్థితిలో ఉన్నప్పుడు contribution రానిచోట శ్రమదాన పూర్వకంగానైనా ప్రజలను encourage చేయడము జరిగింది. అలాంటి పరిస్థితులుకూడ మనము దాటుకున్నాము. ఈనాడు ప్రజలు ఈ కార్యక్రమనిర్వహణకు బాగా అలవాటుపడినారు, వారు ఈ స్కీములవల్ల, ఎంతో లాభము ఉన్నదని గుర్తించారు. ప్రజలు వారంతటవారే అంతకు రెండింతలు Contribution ఇస్తాము, మాకు అది కావాలి, ఇది కావాలి అని కోరుతూ ముందుకు వస్తున్నారు. మొట్టమొదట నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుచేసే ప్రాంతములో 16 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసివచ్చిన పరిస్థితులు వచ్చినవి. ప్రజలు ఆనందముగ Contribution ఇచ్చి పనులలో పాల్గొంటున్నారు. పనులు సాధించుకొని పోతున్నాము. కాబట్టి

ఈ విషయములోనైనా ప్రభుత్వాన్ని అభినందించవలసి వున్నది. కాని అలాంటిది ఈ నాటి ఉపన్యాసంలో జరగలేదు. కొంత మంది విమర్శిస్తూ, ఏవేవో పనులు చేస్తామని అంటున్నారు ఇవి అన్నీ జరుగుతాయా? ఎక్కడో పోచంపాడు ప్రాజెక్టును ఆరంభిస్తామంటున్నారు. ఏదో **Srisailam Hydro Electric Scheme** తలపెట్టామని అంటున్నారు. ఇది అంతా జరిగేదేనా? వస్తే అది ఎప్పటికి రాబోతుందో? దానిని మనము చూడబోము. ఒకవేళ వస్తే అది ఎప్పటికో? ఇది గాక ఏదో **fertilizer factory** స్థాపిస్తామని అంటున్నారు. అది అయ్యేదేనా? దానికి కోట్లకొలది డబ్బు కావాలిగదా! అంత డబ్బు ఉంటేనే కాని రాదు. అంత డబ్బు పెట్టికట్టించటానికి మన రాష్ట్రమునకు అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది? ఇవి నమ్మే మాటలు, ప్రయత్నాలు కావు. ప్రభుత్వము ఇరవై లక్షలు నామకః బడ్జెటులో చూపిస్తున్నారు. ఇంత కొద్ది డబ్బుతో ఎట్లా ప్రారంభిస్తారని? ఇది **realistic proposal** యేనా అని మన చెన్నారెడ్డిగారుకూడ అన్నారు. ఇవి నిజముగ మన **five year plan** లో కూడా లేవే అని కూడా అన్నారు. ప్లానులో ఉన్న కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వమే అవసరములేదు. ఎవరైనా చేయవచ్చు. **Routine** కోసము **plan draft** చేశాము. **plan** కార్యక్రమాలు అన్నీ ఆఫీసర్లే నడుపుతున్నారు. ఎప్పుడైనా అత్యవసరమనుకున్నవి, ప్లానులో లేనివి సాధించినప్పుడే ఈ ప్రభుత్వము ప్రజలవల్ల కొనియాడబడగలదు. ప్రజలుకోరేటటువంటి కార్యక్రమాలు **real** గా **reflect** చేయాలంటే ప్లానులో లేకపోయినను వాటికొరకు ప్రభుత్వం ముందుకుపోవాలి. ఇలాగే కర్నూలులో ఉండగా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు **Sri Venkateswera University Bill** ను ప్రవేశపెట్టినప్పుడు అంతా నవ్వారు. ఇదేమిటి ? **University Grants Commission** వారు వద్దంటున్నా కూడా, కేంద్రప్రభుత్వం పర్మిషను ఇవ్వము అని అంటున్నా కూడా తలపెట్టారు. పైగా ఇక్కడ శాసనసభ కూడ పర్మిషను ఇవ్వలేదు. ఏ ఆధారము కూడలేకుండా పట్టాభి రామారావుగారు ఈ బిల్లు ఎట్లా ప్రవేశపెట్టుతున్నారు? నిజంగా ఆ యూనివర్సిటీని తెప్పించగలరా అని అనుకున్నారు. ఇన్ని ఇబ్బందులతో ఆయన నిజంగా ఈ బిల్లును ప్రవేశపెట్టగలరా అని అందరు అనుమానము పడ్డారు. ఎంతోమంది విమర్శించారు. కాని వెంకటేశ్వర్ల దయ మనయందు ఉన్నది గనుకనే అది మనము సాధించగలిగాము. దానిని మొదట్లో వద్దన్నవారే దానికి సహాయపడ్డారు. ఇప్పుడు అది అన్ని యూనివర్సిటీలతోబాటు చక్కగా పనిచేస్తున్నది. ఇంకా కొద్దికాలము జరిగితే ఆ యూనివర్సిటీ ఇతర **Universities** కంటె ముందంజ వేయగలుగుతుందని నా నమ్మకము. గోపాలరెడ్డిగారుకూడ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విషయములో ఎంతో కృషి చేశారు.

అదేమాదిరి కృషి కర్నూలు మెడికల్ కాలేజి విషయములోకూడ జరిగింది. గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజులలో ఢిల్లీలో **Health Minister**

గా ఉన్న అమృత్ కౌర్ గారు కర్నూలుకు వచ్చినప్పుడు మేము ఈ proposal సంగతి చెప్పాము. ఆమె చూచిపోయి, "I am sorry I cannot give any assistance. It cannot bea planned scheme" అని ఢిల్లీకి వెళ్లి ఆమెగారు జాబు వ్రాశారు. సరే వారు వ్రాసిన జాబు అట్లాగే ఉంచి మేము కర్నూలులో Medical College ని ప్రారంభించాము. తరువాత క్రొన్నాళ్ళకు కర్మార్కరుగారు వచ్చి ఆ కాలేజీ యొక్క progress అంతా చూచి, ఎంతో ఆశ్చర్యపడి ఇలాంటి కాలేజీకి కేంద్రప్రభుత్వం సహాయము ఇవ్వకపోవడమా అని "ఇదుగో ఒక లక్షరూపాయలు తీసుకోండి" అని అప్పుడు వారు ఇచ్చారు. దీనిని ఇంకా develop చేయండి అనికూడ చెప్పారు. ఇలాంటిదే మరొకటి చెబుతాను. రెండేళ్ళ క్రిందట భద్రాచలంవద్ద గోదావరిలో పడవ మునిగి షుమారు రెండువందల మంది హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయినప్పుడు నేను ఆ సందర్భములో చెప్పాను. అబ్బా! అక్కడ ఎంత ఘోరప్రమాదము జరిగింది? ఏదో దేవుడిని చూద్దాము అని ఆశపెట్టుకొని వచ్చి వారు ఈ విధముగ ఘోరప్రమాదానికి గురైనారే ఎంత ఘోరము అని అన్నాను. కాబట్టి ఇక మీదట ఎవ్వరికీ గూడ ఇలాటి ప్రమాదాలు జరుగకుండా, వారికి ఆత్మశాంతికలగాలంటే, అక్కడ బ్రిడ్జి వెంటనే నిర్మించాల్సిందేనని అన్నాను. ఆవిధముగ నేను చెప్పానే కాని, అది ప్లానులో లేదు. నిజంగా ఆ బ్రిడ్జి కట్టాలంటే ఊరకనే అవుతుందా? దానికి సుమారు 70 లక్షలు కావాలే! ఈ సొమ్ము ఎక్కడనుంచి తేగలము? కాని చూద్దాము ఈ 70 లక్షలు మనము సంపాదించలేక పోతామా అని ఆలోచించి, చివరికి ఏదో విధముగ ఆ పని ప్రారంభించాము. దానికి వెంటనే అయిదు లక్షలో పది లక్షలో ఈసంవత్సరమునకు ఖర్చుచేయ నిశ్చయించాము. తరువాత ఢిల్లీ ప్రభుత్వాన్ని కొంత ఇవ్వమని వ్రాశాము. కాని వారు ఒప్పుకోలేదు. మీరు ఇవ్వండి, ఇవ్వకపోండి మేము దానిని కట్టితీరవలసిందే. మేము దానిని తప్పక ప్రారంభిస్తున్నాము అని వ్రాశాము. తరువాత బడ్జెటులోనుంచి కొంత డబ్బు కేటాయించి ఆ పని ప్రారంభించమని Chief Engineer కు వెంటనే ఉత్తర్వులు పంపించాము. మొదట్లో నిరాకరించిన అదే ఢిల్లీ ప్రభుత్వం 20 లక్షలు ఇవ్వటానికి అంగీకరించింది. కాబట్టి ప్లానులో చేర్చబడినవి చేయడము అంత గొప్పవిషయము కాదు. చేర్చకుండా వున్నవే సాధించటానికి ప్రయత్నముచేసి సాధించడ మనేది నిజముగ సంతోషింపదగ్గ విషయము అని దృఢపరచుకున్నాము. Fertilizer Factory విషయముకూడ మనకు Plan లో చేర్చలేదని నాకు తెలుసు. అది మనకు చాలా అవసరము అని పన్నోసార్లు ఢిల్లీ ప్రభుత్వానికి వ్రాశాము. మేము అక్కడికి వెళ్లినప్పుడుకూడ విన్నవించాము. కేంద్రప్రభుత్వములో మంత్రిగావున్న గోపాలరెడ్డిగారు, అప్పట్లో హైదరాబాదు ప్రభుత్వ ముఖ్యమంత్రిగా వున్న బూర్గుల రామకృష్ణారావుగారు వీరు ఇద్దరు కూడ ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రార్థించారు.

వీరుగాక మన తరఫున పోయిన ప్రతినిధులుకూడ చెప్పారు. ఆ ఫ్యాక్టరీని కొత్తగూడెంలో పెట్టండి, కాకపోతే విజయవాడలో పెట్టండి, మా ఆంధ్రప్రదేశ్ లో మరెక్కడైనా సరే పెట్టండి అన్నాము. లేదా మా ప్రక్క రాష్ట్రాలలోనైనా సరే పెట్టండి అని కోరాము. మేము లక్షల కొలది ఎకరాలలో వరి పంట పండిస్తున్నాము, మాకు ఎరువులు చాలా అవసరము అని ఈ హైదరాబాదు ప్రభుత్వము, మన ఆంధ్రప్రభుత్వము రెండు కూడ ప్రార్థిస్తే మా విజ్ఞప్తులు అన్నీ బుట్టదాఖలు చేశారు. వారు ఆ విధముగ చేస్తే మనము చూస్తూ ఊరుకోవలసిందేనా ? దానికి ముప్పై కోట్లు అయినా తప్పకుండా కావాలి నాకు తెలుసు, అది ఏమైనా చిన్న మొత్తమా ? 300 లక్షలు అయితేనేగాని 30 కోట్లు కాదు. అంత ధనము పెట్టి యీ ఫ్యాక్టరీని మనము నిర్మించుకోవాలని అనుకుంటున్నాము. కాని మనది అంత ధనముగల రాష్ట్రము కాదే ! పెద్ద పెద్ద వ్యాపారస్థులు ఉన్న బొంబాయి రాష్ట్రముకంటె చిన్నదే ! పెద్ద పెద్ద capitalists ఉన్న కలకత్తా కంటె కూడ చిన్నది కాని ముప్పై కోట్లు ఖర్చు చేయగల రాష్ట్రము కాకపోవచ్చు మనది. అంత ధనము ఇవ్వగల ధనవంతులు కూడ మన రాష్ట్రములో లేరు. మనము ఈ ఫాక్టరీని నిర్మించుకుంటానికి మనది బొంబాయి కలకత్తా రాష్ట్రము వంటిది కాదు. కాని వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్రరాష్ట్రంలో ఇది చాలా పెద్ద మొత్తం. ప్రజల పైన విశ్వాసం ఉన్నపుడు, ప్రజల సహకారం లభ్యమౌతున్నపుడు రూ. 30 కోట్లు గొప్ప కాదు. మన రిసోర్సెస్ ను, రాష్ట్ర ప్రభుత్వం యొక్క మిగులును చూచినట్లయితే రూ. 30 కోట్ల చాలా పెద్ద గొప్ప మొత్తమే. కాని 330 లక్షల ప్రజానీకం మీద ఆధారపడి ఈ ప్రాజెక్టును ప్రారంభించ బోతున్నాము. ఈ నాడు రూ. 20 లక్షలతో ఈ ప్రాజెక్టును కడతామని కాదు. ఈ ప్రాజెక్టు స్కీము తయారుచేసి కావలసినవి అన్నీ సర్దుబాటు చేసుకొని ఇతర దేశములలో ఉన్నటువంటి కంపెనీలతో చర్చలు సాగించి, మెషినరీకిగాను ఆర్డర్లు పంపించడం ఈ సంవత్సరంలోపల ముగుస్తుందని చెబుతూంటే, 'ఇది ఎట్లా చేస్తా'రని అంటే నేను ఏమి చెప్పాలి. ఢిల్లీ ప్రభుత్వం యొక్క సహకారం లేకపోయినా మిగిలినవన్నీ ఎలాచేశామో, ఇప్పుడూను అట్లానే చేసుకుంటామని చెబుతున్నాను. ఇది అవుతుంది, అయితే దానిని మొదలుపెట్టి జనవరితో ఎరువులు ఇస్తానని చెప్పడం లేదు. నేను కాదు కదా ఎవరైనప్పటికి డబ్బును అక్కడ కుప్ప పోసినా ఇంత త్వరలో ఫాక్టరీ పూర్తి కాదు స్టెప్స్ తీసుకుంటున్నాము. By the end of the year we are going to order for machinery. ఇంకా మిగిలిన పనులు వేగా జరుగుతాయి. 2, 3 ఏండ్లలో మనరాష్ట్రంలో తయారైన ఎరువులు మన గ్రామములకు వచ్చేటట్లుగా చేయగలమని విశ్వసిస్తున్నాము. ముందుకు పోతున్నాము. This factory is an accomplished fact and nobody can prevent it. It is coming. మేము ఈ చర్యలు తీసుకోబట్టే ఢిల్లీలో

Food Minister గా ఉన్న జైన్‌గారు ప్లానింగు కమిషను వైస్ ఛైర్‌మెన్‌గా ఉన్న శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు ఎంతో ఆప్యాయంగా మీకు ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ మొట్టమొదట ఇస్తాము, వచ్చే ప్లానులో మీదే 'మొదట' అన్నారు, "మహాప్రభో! మీరు మొదట అన్నా లేకపోయినా, మేము ఇప్పుడే ప్రారంభిస్తున్నాము, మీ దయకు ఆగలేదు. మీరు ఇంకా చేర్చకముందే మేము ప్రారంభించదలచుకున్నాము" అని మేము కూడా చెప్పాము. మనము ఈ ప్రయత్నం చేయబట్టే కనీసం 'మీది మొదటి దయా' అనే మాట వచ్చినది. మనము ఆలోచిస్తూ కూర్చుంటే వాళ్ళు కూడా 'ఆలోచిస్తాము లెండి ఏమంత తొందర' అనే స్థితిలో ఉండేది. కాని యీనాటి పరిస్థితుల దృష్ట్యా ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పడుతుంది.

ఇక "పోచంపాడు ప్రాజక్టు అవుతుందా?" అన్నారు. ఇది గోదావరిపైన ప్రాజక్టు. కృష్ణ చిన్ననది తుంగభద్ర ఇంకా చిన్ననది. పెన్న ఎండునది, గోదావరి నదిని చూచినపుడు దానిపైన ప్రాజక్టును కట్టడానికి సాహసించ వీలవుతుందా అనిపిస్తుంది. అది బ్రహ్మాండమైనది హైదరాబాదు ప్రభుత్వం దేవనూరు ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్చినదే దేవనూరు ప్రాజెక్టు ఇప్పుడు నిజాంసాగర్‌లో వున్న పవర్‌ను స్టెబిలైజ్ చేయడానికి, ఇంకా కొంచం అధికం చేయడానికి ఉపయోగిస్తుంది. కొద్దిగా ఇరిగేషనును కూడా అధికం చేయడానికి వీలవుతుంది ఆ ప్రాజెక్టుకుగాను దాదాపు రూ. 10 కోట్లు ఖర్చవుతుంది రెండవ ప్రణాళికలో ప్రారంభించి ఎప్పుడో 4వ ప్రణాళికలో పూర్తయ్యే ప్రాజెక్టు యిది. కాని ఇక్కడి ఇంజనీర్లు, సెమినార్‌కు వచ్చిన ఇంజనీర్లు, ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్న పెద్ద పెద్ద ఇంజనీర్లు, డాక్టర్ కె. ఎల్. రావు మొదలైన వారందరూ దీనిని చూచారు. కొంచం పవర్‌ను స్టెబిలైజ్ చేయడానికిగాను, 20 వేల ఎకరాలకో, 30 వేల ఎకరాలకో అదనంగా నీళ్లు ఇవ్వడానికిగాను ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే బదులు ఒకే తూరి గోదావరి వంటి పెద్ద నదిపైన పెద్ద ప్రాజెక్టు కట్టడానికి ప్రయత్నం చేస్తే తెలంగాణా ప్రాంత మంతా సస్యశ్యామలంగా చేయడానికి వీలవుతుందేమో, పోచంపాడు ప్రాజెక్టు చాలా లాభదాయకంగా వుంటుందేమో, తెలంగాణాను సశ్యశ్యామలంగా, డెల్టా ప్రాంతంగా మార్చడానికి పోచంపాడు ప్రాజెక్టు తగివున్నదని చెప్పారు. దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించినది. రెండవ ప్లానులో చేర్చిన దానిని వదలి వేస్తున్నామని అనుకుంటారేమోనని ఆలోచించినాము. టెక్నికల్ ఒపీనియన్ ఆ విధముగా వున్నప్పుడు పోచంపాడు ప్రాజెక్టు ఈ ప్లానులో చేర్చించగలిగితే మంచిదని ఇంజనీర్లతో, శ్రీ త్రివేదీగారితో (Planning Commission లో Irrigation and Power Sectors కు వారు in-charge) కూడా చెప్పాను. మూడవ ప్లానులో 6 కోట్ల రూపాయలు అదనముగా commit కావలసి వస్తున్నది. అలా చేయవలెనన్న సాధ్యం కాదు. 10 కోట్ల రూపాయల ప్రాజెక్టు replace చేయవలెనని వస్తుంది అని మన ఇంజనీర్లు చెప్పినపుడు చెప్పారు.

కాని మరునటినాడు ప్రత్యేకంగా ఒక గంట వారితో interview చేసి, నేను శ్రీ జె. గి. నరసింగరావుగారు వారితో ఇలా చెప్పాను. 'ఈ replacement వల్ల అయే అదనపు ఖర్చును plan లో చేర్చకండి, ఈ plan లో అయ్యే ఖర్చును మాత్రమే మీరు పెట్టుకుంటే, అదనంగా కావలసిన 6 కోట్ల రూపాయిలు మీరు ప్లానులో చూపకపోయినా సరే మేము చూస్తాము. ఈ నాడు ఈ 6 కోట్ల రూపాయలు తెలంగాణా ప్రజలే కాదు, ఆంధ్రదేశంలోని 3 కోట్ల ప్రజానీకం మీకు ఇస్తారు, దీనిని ఈ plan లో చేర్పించాలి. దీనిని మీరు examine చేయించండి, మొదటి stage కి రూ 16 కోట్లు మాత్రమే అవుతుంది, అని చెప్పినాము. "ఈ project యొక్క మూడు స్టేజ్‌లు పూర్తి అయినట్లయితే 6 జిల్లాలలో నీరు ప్రవహింప చేయవచ్చు. రూ 16 కోట్లు కావలసిన scheme ను medium scheme గా చేరిపించాలి, అదనంగా కావలసినడబ్బు మేము ఎక్కడ సంపాదించుకొని ఖర్చుపెట్టుకుంటాము" అని వారితో చెప్పినప్పుడు వారు "నాకు ఈ విధముగా వ్రాయండి, ఇది ఆలోచించతగిన విషయము" అని సుముఖం చూపినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ సంవత్సరమో, వచ్చే సంవత్సరమో మాత్రం చెప్పలేను కాని పోచంపాడు ప్రాజెక్టు మాత్రం మనకు కావాలి. తెలంగాణా ప్రజలు పేదవారే, వెనుకబడిన వారే అని పుట్టి పానుభూతి మాటలు చెప్పే బదులు ప్రణాళికలు అమలు జరిపించడానికి ఇక్కడ ఉన్న 30 మంది సభ్యులను కూడా సహకారం ఇవ్వమని నేను ప్రార్థిస్తున్నాను. ఆంధ్రదేశంలోని అన్ని జిల్లాల వారు కూడా ఇది తమ ప్రాజక్టు అనుకునేటట్లు చేయమని కోరుచున్నాను. ఇక్కడ ప్రాజక్టు ఉన్నదంటే తెలంగాణా ప్రాంతానికే కాదు, ఆంధ్ర ప్రాంతానికి కూడా ఉపయోగిస్తుంది. ఈ ప్రాజెక్టు ఉన్నదంటే గోదావరి జిల్లాలలో 15 రోజులు ముందుగా నాట్లకు నీరు ఇస్తే ఎకరానికి 4 బస్తాలు ఎక్కువగా పండించుకోవడానికి వీలవుతుంది. శ్రీ వెంకటరావుగారు జీవించి ఉన్నపుడు వారు ఎపుడూ ఒకటే విషయం అనుగుతూ ఉండేవారు. "చిన్న రిజర్వాయర్ ఎక్కడైనా కట్టించు, ముందుగా నార్లు వేసుకోవడానికిగాను నీళ్లు సప్లయి చేసే ఏర్పాటు నీవు చెయ్యి. ధాన్యం ఎక్కువగా పండించడానికి మేము సిద్ధముగా ఉన్నాము" అని చెప్పేవారు ఇక్కడ ప్రాజక్టు ఉన్నదంటె ఎప్పుడైనా నీళ్లు తగ్గినవంటే మనము నీళ్ళు వదలుకోవడానికి వీలుంటుంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో లక్షలాది ఎకరాలలో నారు పోసుకోవడానికి వీలుంటుంది. ఆ జిల్లాలలో రెండవ పంటకుగాను ప్రతి సంవత్సరం 50 వేల నుంచి లక్ష ఎకరముల వరకు అదనంగా నీరు సరఫరా చేస్తున్నాము. గోదావరి నదిలో నీళ్లు తగ్గిపోయి, పంటలు చెడిపోయే పరిస్థితి రావచ్చు. ఈ మధ్య గడచిన 4 ఏండ్లలో దేవుని దయ వలన ఆ పరిస్థితులు లేవు ఎప్పుడైనా అటువంటి ప్రమాదం వస్తే రెండు తడులు తగ్గిపోయినందువల్ల రెండవ పంట లక్షలాది ఎకరములలో పాడైపోతుంది. అటువంటిది రాకుండా రెండు కాలువల

నీరు తీసుకొని పోతే ఎంత సంతోషిస్తారు తెలంగాణా ప్రజలు. "లక్షల ఎకరాలకు నీరు ఇచ్చాము, మేము కూడా నీళ్ళు దానం చేసినాము" అని ఆనందిస్తారు. ఇచ్చటి ప్రజానీకానికి డెల్టా ప్రాంతములో ఉన్న ప్రజానీకానికి ఉపయోగిస్తుంది కాబట్టి దీనిని మేము చేపట్టబోతున్నాము ఇది ఆంధ్ర ప్రజలయొక్క అభిమతము ఈ అభిమతాన్ని తీర్చే బాధ్యత శాసనసభలో కూర్చొన్న మనది. ఇక శ్రీశైలం ప్రాజక్టు ఉన్నది. విద్యుచ్ఛక్తి లేకపోయినందువల్ల వెనుకబడి ఉన్నామని చాల మంది చెప్పారు. దాని విషయంలో అభిప్రాయ భేదం లేదు. సీలేరు ప్రాజక్టు గురించి ఎవరో ఒకరు మాత్రమే చెప్పారు. సీలేరు ప్రాజక్టు ప్రారంభించే సమయంలో ఒరిస్సాకు మనకు తగాదా రావడంవల్ల నిలచిపోయింది. ఈవిషయం గురించి Planning Commission వారితో మాట్లాడాము. నేను, నరసింగరావుగారు కూడా త్రివేదిగారితో చర్చించాము. ఏమైనా సరే సీలేరు ప్రాజెక్టు ప్రారంభించకపోతే ఎట్లా, మాచ్‌ఖండ్‌నుంచి నీళ్లు క్రిందికివస్తున్నాయి, ఆ నీటిని ఉపయోగించుకొని ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది, Reservoir ఏమీ అవసరంలేదు, మాచ్‌ఖండ్‌లో నుంచి క్రిందికికారుతున్నటువంటి నీటిని ఉపయోగించుకొని లక్ష కిలోవాట్లపవర్ ఉత్పత్తి చేయడానికి వీలవుతుందను కొన్నాము. కాని ఒరిస్సావాళ్లు మాకు కూడా అది సగం ఉన్నదికదా. మన ఇద్దరి మధ్యలో ఆ నది పోతున్నది,కనుక ఆ నీళ్లు వాడుకునే హక్కు కూడ మాకు ఉన్నది, చెల్లమల అనే ప్రాజెక్టుకు మాకు అది కావాలి, మీరు అది కట్టడానికి వీలులేదు అని వాళ్లు ఏదో చెప్పారు. Planning Commission వారి సహకారంతో మొన్ననే Engineers Seminar జరిగినప్పుడు, మనరాష్ట్రపు ఇంజనీర్లు, ఒరిస్సా ఇంజనీర్లు, ఢిల్లీ ఇంజనీర్లు అందరు కలసి ఈవిషయం గురించి ఆలోచించారు. అప్పుడు ఆ ఇంజనీర్లు ఈ విధంగా సలహా ఇచ్చారు: సీలేరు ప్రాజెక్టు కట్టుకోవడంవల్ల చెల్లమల రావటెనా, వద్దా అనే సమస్యలేదు, నీళ్లు దండిగా ఉన్నాయి, మీరు కోరుతున్నది 1400 cusecs of water కదా. ఆనీళ్లు మీరు తీసుకోవచ్చు, ఇంకా 2000 cusecs of water మిగిలిఉంది; కనుక చెల్లమల రావడమా లేదా అనే సమస్య విడానంగా ఆలోచించుకోవడం కోసం, దీనిని నిలుపుకోవలసిన అవసరం లేదు, ఈ ప్రాజెక్టు కట్టుకోడానికి ఎవరికి ఆక్షేపణ లేదు; అని ఆ ఇంజనీర్ల technical సలహా సంఘం చెప్పింది. అది ఒరిస్సా ప్రభుత్వం వారు తప్పకుండా అంగీకరిస్తారని అనుకొంటాను. వారి ఇంజనీర్లుకూడా అందులో ఉండినారు. వారుకూడా దీనివల్ల ఎవరికి ఆక్షేపణలేదని నష్టంలేదని చెప్పారు. కాబట్టి ఒరిస్సా ప్రభుత్వం యొక్క అనుమతి వెంటనే వస్తుందని ఆశిస్తున్నాను. త్రివేదిగారు వెంటనే వారు వ్రాశారు. నేనుకూడా ఒరిస్సా Chief Minister గారికి వ్రాశాను. ఎవరికీ నష్టంలేని విషయం కాబట్టి వెంటనే అనుమతి వస్తుంది. ఈ సంవత్సరమే ఈ

పని ప్రారంభించడానికి పిలవుతుందనే ఆశతో ఉన్నాము ఇక శ్రీశైలం ప్రాజెక్టు అవసరం అనేవిషయం గురించి ఎవరికి ఏమాత్రం సందేహంలేదు. శ్రీకాకుళం మొదలు ఆదిలాబాదువరకు విశాలమైన ఆంధ్రరాష్ట్రంలో ఇది వద్దు అనే ఆంధ్రుడు లేడు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు అనేది గోదావరిపైన బ్రహ్మాండమైన ప్రాజెక్టు. ఇచ్చంపల్లి దగ్గర Reservoir కట్టడంద్వారా మధ్యప్రదేశ్‌లో, బొంబాయిలో చాలా ప్రాంతాన్ని మనము ముంపుడు చేయవలసి వస్తుంది. మనకు ఉన్న ప్రాజెక్టులన్నీ కూడా అటు, ఇటూ borders లో ఉండడం వల్ల, ఇబ్బందులు ఎన్నో కలుగుతున్నాయి ఇది ప్రత్యేకంగా మాది అని చెప్పుకోతగినటువంటి Power Project ఒకటికూడా లేకపోవడంవల్ల, మనకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి ఇచ్చంపల్లి మనకు కావాలి, ఇచ్చంపల్లి power మనము ఎప్పుడైనా వాడుకోవాలి, ఆంధ్రరాష్ట్రానికి అవసరం అది. ఏమీ తగాయిదా లేనటువంటి శ్రీశైలం ప్రాజెక్టును వెంటనే ప్రారంభించుకొందాము, తరువాత ఇచ్చంపల్లి తీసుకొందాము అని ఇంజనీర్లు చెప్పడంవల్ల, ఆప్రాజెక్టు estimates తయారు చేయడం నవంబరు 30 తేదీన ప్రారంభించాము. నాగార్జునసాగర్‌లో Board Meeting కు పోయినప్పుడు అక్కడ కూర్చొని ఇంజనీర్లతో మాట్లాడుతూ ఉంటే, కృష్ణమ్మ తల్లి జలము పొంగిపోతూఉంటే అప్పుడు అనిపించింది మాకు, దీనినిఎందుకు వాడుకోకూడదని. శ్రీశైలం ప్రాజెక్టు ఒకటేనని ఆనాడు మీటింగుకు వచ్చినటువంటి Dr. రావుగారు కానివ్వండి, మన వెంకటకృష్ణయ్యగారు కానివ్వండి, ఇంకా మిగిలిన ఇంజనీర్లు, నరసింహారావుగారు కూడా సలహా ఇచ్చారు. ఆదినమే అక్కడే date fix చేసినాము, శ్రీశైలంకు మనము ఫలానా date పోవాలని. మీరంతా రావాలని వారితో చెప్పి. including Dr. Rao from Delhi, అందరం కలిసిపోదాము అనుకున్నాము. అక్కడ మల్లికార్జునిని చూచి మాకు సహాయం చేయమని అడుగుదాము అని అనుకొన్నాము. వెంటనే, నరసింగరావుగారు హైదరాబాదుకు వస్తూనే, దానికి కావలసిన Executive Engineer ను Assistant Engineers ను, అంటే estimates తయారు చేయడానికి కావలసిన staff ను అంతా వెంటనే sanction చేయడం, వాళ్లనంతా పంపించడము జరిగింది. తరువాత ఫిబ్రవరి 4, 5 తేదీలలో నేను, నరసింగరావుగారు, ఇంజనీర్లతో సహా అక్కడికి పోవడం జరిగింది. కర్నూలు జిల్లా శాసనసభ్యులందరు చాలామంది అక్కడికి వచ్చారు. గుంటూరునుంచి ఇంకా జాలయ్యగారు మొదలైనవారుకూడా అక్కడికి వచ్చారనుకొంటాను, వెంటనే, ఇంకా నాలుగు నెలలైనా కాకముందే estimates అన్నీ తయారుచేసి, borings అన్నీ తీసి, ఈ విషయం గురించి ఢిల్లీలోనే కొందరు ఇంజనీర్లను ఉంచి, Central Power Commission వారి సలహా ప్రకారం అక్కడే వాళ్లు plans తయారుచేయించడం జరిగింది. ఇక్కడే అవి చేస్తే, centre లో వారు కామాలు, ఫుల్‌స్టాపులతో సహా తప్పులుపట్టి వెనుకకు

పంపుతారేమోనని, ఈవిధంగా అవి ఇక్కడికి అక్కడికి తిరగడంలో 2, 3 ఏళ్లు delay అవుతుంది సాధారణంగా, కాబట్టి అలాంటి delays కాకుండా ఉండ డానికి గాను మన ఇంజనీర్లను అక్కడే పెట్టి plans తయారు చేయించడం జరిగింది. They are in the Press Office now. అది తయారవుతూనే, నేను, నరసింగ రావుగారు ఢిల్లీకి తీసుకొనిపోయి అక్కడఉన్న వారికి పంపించి, examination కు ఇచ్చి, ఆ కార్యక్రమాన్ని అంతా మూడవ ప్రణాళికలో చేర్పించాలని ఆశ. ఈనాడు ప్రారంభిస్తామనిగాని, ప్రారంభించాలనిగాని కాదు ఇప్పుడు మనం చేసిన కృషి అంతా next year ఎప్పుడో ఆ ప్రణాళిక తయారు చేసేటప్పుడు, దీన్ని చేర్పించుకోవాలని యుంటుంది, ఈ విషయంలో ఎలాటి ఆక్షేపణ ఢిల్లీ ప్రభుత్వానికి ఉండదని నేను ఆశిస్తున్నాను. Power విషయంలో మైసూరులో per capita ఎంత ఉందో, మద్రాసులో per capita ఎంత ఉందో, దాంట్లో సగమైన మనకు లేకపోవడం వల్ల, ఢిల్లీ ప్రభుత్వము power project ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వడం లేదు అనడానికిసాహసించదు. తప్పకుండా ఇస్తారు Incidental గా అది irrigation కు కూడా ఉపయోగపడేటట్లు మేము plan వేశాము! పూర్వము సిద్దేశ్వరం ప్రాజెక్టు ఒకటే ఉండినది. సిద్దేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో అయిదారు లక్షల ఎకరాలు బాగుపడతాయి. కర్నూలు, కడప, అనంతపురం, జిల్లాలకు ఉపయోగ పడుతుంది. అనంతపురంజిల్లా అంతా చాలా మెట్ట ప్రదేశము గనుక దానికి ఏ ప్రాజెక్టు అంత ఉపయోగపడదు. తరువాత నెల్లూరులో, పెన్నపైన సోమశిల ప్రాజెక్టు ద్వారా నీరు సరఫరా చేయడానికి వీలవుతుంది. సిద్దేశ్వరంప్రాజెక్టు ఈ కార్యక్రమాలను సాధిస్తుందని అనుకొన్నాము. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు కడుతున్నాము కాబట్టి సిద్దేశ్వరం ప్రాజెక్టుకు డబ్బు ఖర్చుపెట్టకుండా, ఈ సిద్దేశ్వరం ప్రాజెక్టు irrigation కు ఏ ఉపయోగాలను ఇవ్వగలుగుతుందో, ఆ ఉపయోగాలనే శ్రీశైలం ద్వారా, కొంచెం Reservoir ఎత్తు చేయడంవల్ల ఉపయోగించడానికి వీలవుతుంది. చిన్న Reservoir ఇక్కడ కట్టే బదులు, పెద్దది పైన కడితే, నీరు same quantity ఉంటుందని నాకు ఇంజనీర్లు సలహా ఇవ్వడంవల్ల, సిద్దేశ్వరం ఇప్పుడు వద్దని అనుకున్నాము. అదే ఉపయోగాన్ని, అదే ఫలితాన్ని రాయలసీమలో ఉన్నటువంటి ప్రాంతానికి, నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాజెక్టులాంటి ప్రాంతానికి కూడా ఇవ్వడానికి వీలు అయ్యేటట్లుగా ఈ శ్రీశైలం ప్రాజెక్టుకు estimates వేసినాము. ఇది కట్టాలి, నాగార్జునసాగర్ work విషయము నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. అక్కడ పని ఏ విధంగా జరుగుతూంది అంటే, మనం, ఆంధ్రులు గర్వించ దగినట్లుగా జరుగుతూ ఉందని మాత్రం చెప్పుతున్నాను. బయటనుంచి వచ్చిన పెద్ద పెద్ద ఇంజనీర్లు, technical people అక్కడికి వచ్చి దానిని గురించి ఇచ్చిన అభిప్రాయాన్ని, నాకు రహస్యంగా ఇచ్చిన అభిప్రాయాన్ని, దాన్ని గురించి

వ్రాసిన notes ను ఢిల్లీలో చెప్పడంతో అక్కడి ఆంధ్రులు గర్విస్తారు. ఇంతకు అక్కడ ఉన్నవారంతా మన ఇంజనీర్లే, అమెరికానుంచో లేక మరొక చోటనుంచో మనం ఇంజనీర్లను తెచ్చుకోలేదు. ఈ ఆంధ్రప్రదేశ్ లో పుట్టి పెరిగిన ఇంజనీర్లే ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని ఇంత జాగ్రత్తగా చేస్తున్నారు అంటే మన మంతా నిజంగా గర్వింపదగిన విషయము డబ్బు హెచ్చుగా లేక పోవడంవల్ల, మేము అనుకొన్నంత చురుకుగా జరగలేదు. అక్కడికి, plan లో ఏర్పాటుచేసిన డబ్బుకన్నా నాలుగుకోట్లు హెచ్చుగా ఖర్చుపెడుతున్నాము. ఇంక హెచ్చు డబ్బుంటె, సవ్యంగా ఖర్చు పెట్టడానికి అవకాశాలు ఉన్నాయి అక్కడ మంచి ఇంజనీర్లు ఉన్నాయి, కూలీలు ఉన్నారు, ఓవర్సీర్లు ఉన్నారు, అందరున్నారు. ఆ పని కూడా చాలా బాగా జరుగుతూ ఉన్నది. ఈమధ్య గాడ్గిల్ కమిటీ వచ్చింది. అదిఏమి కమిటియో, అధ్యక్ష మహాశయా, నాకింత వరకు తెలియదు గవర్నరు ఆయనే ఈ కమిటీ అధ్యక్షులు అయనే, మరి ఆయన politician కూడా, ఒక ఆయననే మూడిటిలోకి ముడత జుట్టారు ఢిల్లీ ప్రభుత్వంవారు ఆ విధంగా ఎందుకు పెట్టారో, మరి మనుష్యులు తక్కువైనారనో మరేమో అర్థం కావడం లేదు. వారు ఇక్కడికి వచ్చినప్పుడు వారిని చూచే మహాభాగ్యం నాకు కలగలేదు నేను వేరే పనిమీద ఉండినాను. వారు ఏదో శ్రీశైలం ఎత్తుచేయాలని, నాగార్జునసాగర్ తగ్గించాలని సలహా ఇచ్చినారట, ఇప్పుడు నా constituency ఏర్పాటుచేశారు. చిత్తూరు జిల్లాలో కాళహస్తి పుత్తూరు కలిపినామన్నారు, double constituency చేశారు. Map లో చూస్తే రెండు కలిసే ఉన్నాయి, బాగానే ఉంది, కాని కాళహస్తి నుంచి పుత్తూరికి, అంటే నా నియోజకవర్గములోనే ఒక area నుంచి ఇంకొక area కు పోవాలంటే 3, 4 constituencies దాటవలసి యుంటుంది దారిలో రామకృష్ణరాజుగారిని దర్శనంచేసి, నాదముని రెడ్డిగారికి నమస్కారాలు పెట్టి, వెంకటేశ్వర్లుకు దండం పెడితేగాని అప్రక్క చేరుకోలేను ఒక constituency లోనే ఇవన్నీ, ఇంత మంది ఉన్నారు. నాకు మధ్యలో అడ్డము. Map లో చూస్తే మట్టుకు బాగానే రెండూ దగ్గర దగ్గరే అనుకొని ఉన్నట్లు కన్పిస్తుంది దాంట్లో ఈ ఇబ్బందులు మధ్యలో వచ్చేటట్టువంటి కొండలు ఇవన్నీ కన్పడవు. చైనా, ఇండియా అనుకొని ఉన్నట్లు, map లో అవి రెండు అనుకొని ఉన్నట్లే కన్పడుతుంది. ఆ విధంగానే శ్రీశైలం ప్రాజెక్టు ఎత్తు పెంచితే, ఏమిగతి అవుతుంది దాని వలన ఎక్కడ ఏమేమి మునిగి పోతాయి, ఎన్ని కొండలు మునిగి పోతాయి అనే అభిప్రాయం వారి కేమైనా ఉన్నదా? ఇక్కడ కూర్చోవడము, లెక్కలు వేయడం, ఇది ఇంక ఎత్తు అయితే, ఇంత అవుతుంది, ఇన్ని నీళ్ళు నిలుస్తాయి, రెండవది ఇంత తగ్గిస్తే, ఇన్ని నీళ్ళు నిలుస్తాయి, నష్టమేమీ లేదు, రెండూ సరిపోయినాయి. ఈ నాలుగణాలు, ఈ నాలుగణాలు కలిపితే అర్ధరూపాయి అవుతుంది. రెండు అర్ధరూపాయలు కలిపితే ఒక రూపాయి అవుతుంది,నాలుగణాలు లేదు, అర్ధ

రూపాయా లేదు, లెక్కలు మాత్రం సరిగానే ఉన్నాయి, అన్నట్లు ఈ విధంగా చెప్పినారని పత్రికలలో పడింది ఇప్పటికే శ్రీశైలంవల్ల, 60, 70 గ్రామాలు, అలంపూరు, అక్కడ ఉన్న దేవాలయాలతో సహా ఊరుతూ ఉంటాయి, కర్నూలు రైల్వే బ్రిడ్జి క్రింద 3, 4 అడుగుల వరకు నీళ్లు ఉంటాయి— అంటే ఇప్పుడు మేము estimates వేసుకొన్న height కే, ఇక ఏ అయిదు అడుగులో ఎత్తు ఎక్కిస్తే, కర్నూలుపైన పది అడుగులు నీళ్ళు ఉంటాయి, ఏదైనా సాధ్యా సాధ్యాలు ఆలోచిస్తేకదా ? ఇన్ని కోట్లు ఖర్చుపెట్టి కట్టిన K. C. Canal, లక్షల కొలది ఎకరాలకు నీళ్ళు సరఫరా చేస్తున్నటువంటి canal నీళ్ళలో ఉంటుంది. నదీగర్భంలో ఉంటుంది. canal గా ఉండదు, నదీగర్భములో ఉంటుంది. ఇలాంటి దేదో వాళ్ళు recommend చేశారు వారు ఏదో తెలిసో, తెలియకనో ఏదో recommend చేస్తే, సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా ఆ విధంగా చేయడ మేనా ? ఆంధ్రులు ఎప్పుడు కూడా భయపడకూడదని చెప్పుతున్నాను ఆంధ్రులకు ఆంధ్రప్రదేశ్‌కు, ఏది మంచిది, ఏది శ్రేయస్కరం అనేది మనకు, మన ప్రజలకు, తెలియకుండా, బయటి వారికి ఎవరికో తెలుస్తుందా ? ఆంధ్ర ప్రజలపైన ఉన్నటు వంటి ప్రేమ, ఇక్కడి వారికి గాక, బయట ప్రజలెవరో వచ్చి కలగచేసుకొని పోవడం ఎందుకో ? ఆంధ్రదేశంలో ప్రజానీకానికి, ఎక్కడ ప్రాజక్టు ఎంత కడితే, మంచిది అనేది ఆంధ్రప్రజానీకానికి, వారి ప్రతినిధులైన మాకు, మన ఇంజనీర్లకు తెలియకపోతె, ఎక్కడ నుంచో వచ్చి maps చూచి figures వేసేవాళ్ళకు తెలుస్తుందా ? ఏదో ఎవరో వ్రాస్తారు, వ్రాసుకొంటూ ఉంటారు అప్పుడప్పుడు వస్తూ ఉంటాయి ఇలాంటి విషయాల్పులు, కాని మన పనులేమో జరిగిపోతూ ఉంటాయి. నాగార్జునసాగర్ ఎత్తు మామూలుగానే ఉంటుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎత్తు ఇంతే ఉండాలి, ఎక్కువ ఉండడానికి లేదు. మనము పోతున్నాము, ముందుకు జరిగి పోతున్నాము. ఎవరో ఏదో చెప్పారుకదా అని మనసులో మాత్రం ఏలాంటి భావము కలిగించుకోవద్దని మీ ద్వారా ఈ వేదికపైన ఆంధ్ర ప్రజానీకానికి విన్న వించు కొంటున్నాను అవి రెండు జరగాలి, జరుగుతాయి. ఆ రెంటినీ తొందరగా ముగించుకోడానికి కావలసిన ప్రయత్నాలు మాత్రం మన మంతా చేయాలి. దీనిలో పార్టీ భేదాలు లేవు. కమ్యూనిస్టులా, democrates, కాంగ్రెసా అని కాదు ఆంధ్ర ప్రజానీకం కొరకు కట్టుకొంటున్నాము ఇవి. కనుక వీటికి అందరు సహాయం చేయండని కోరుతున్నాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : ఈ మార్పుకు ఏమి కారణమని వారు చెప్పారో సెలవిస్తారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఆ విధంగా చేస్తే ఆరుకోట్లు ఖర్చు తగ్గుతుందని చెప్పారు. వాళ్లు ఏవో లెక్కలు వేసుకొని చెప్పారు కాని వాళ్లు ఇతర consi-

derations తీసుకోలేదు దీనివల్ల ఆరుకోట్లు తగ్గుతుంది, మరి అంతే water కూడా నిలుపుకోడానికి వీలవుతుందని చెప్పారు, కాని కర్నూలుపట్టణం గతి ఏమవుతుందో K. C Canal ఏమవుతుందో, వాటి నష్టానికి ఎంత compensation కావలసి ఉంటుందో అదేదీ వారు యోచించలేదు. మధ్యలో నన్ను (Interruption) డిస్టర్బ్ చేయవద్దు. చివర అడిగితే అన్నింటికి సమాధానము చెబుతాను. నేను నోట్సుకూడ రిఫరు చేయకుండ మాట్లాడుతున్నాను,

ఈ మధ్య ఇక్కడ ఇరిగేషన్ కాన్ఫరెన్సు జరిగినపుడు అన్ని స్టేట్సునుంచీ చీఫ్ ఇంజనీర్సు వచ్చారు. దానికి నన్ను ప్రారంభోత్సవము జరపమని కోరారు. అప్పుడు వారికి చెప్పాను. గోదావరినది పైభాగములో నీరు ఎక్కడా ఉండదు. ఎండిపోతుంది. శబరినది కలిసిన తరువాత గోదావరినది బ్రహ్మాండంగా ప్రవహించి దేశాన్ని ముంచివేస్తోంది. అప్పుడు ఆ నదిని కంట్రోలు చేయలేక పోతున్నాము. ఆ సమావేశమునకు ఆల్ ఇండియా ఇంజనీర్సు వచ్చినారు, కాబట్టి ఆ నీటిని ఏమి చేయాలో చెప్పమని అడిగాను. విపరీతముగా నీరు ప్రవహించి రాజమండ్రి, పశ్చిమ గోదావరియే కాదు, ఆ ప్రాంతమంతటినీ ముంచివేస్తోంది. ఆ నీరు సర్ప్లస్‌గా ఉన్నది. ఆ ప్రాంతమును రక్షింపడానికి నిపుణులైనవారు సలహా చెప్పాలి - అని అడిగాను.

"This is the question I am posing before you" అని చెప్పాను. కృష్ణానదిలో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్సు పూర్తయిన తరువాత నీరు ఉండదు. బెజవాడలో కాశేశ్వరరావుగారికి త్రాగడానికి నీరు లేకుండ చేస్తున్నామేమోనని భయముగా వున్నది, ఈ రెండు ప్రాజెక్ట్సు పూర్తి అయితే కృష్ణలో మిగిలేనీరు ఉండదనుకుంటాను.

There is no much water left to be let down to the sea, even in floods.

కృష్ణకు యిప్పుడు వరద వస్తున్నది. 16, 17 వరకు ఆనకట్టపైన నీరు ఉన్నదని రిపోర్టు చదివాను. చుట్టూ ఉన్న గుడిసెలు పడిపోయి ఉంటాయి. కొన్ని పల్లెలలో ప్రవేశించి ప్రమాదము చేస్తుంది. నాగార్జునసాగరు పూర్తిఅయి, శ్రీశైలం ప్రాజెక్టు రానున్న నాలుగయిదేండ్లలో పూర్తి చేసుకుంటే కృష్ణలో సర్ప్లస్ నీరు ఉండదు. ఎప్పటికైనా పులిచింతల కట్టుకొనుటకు అక్కడ ఉన్న ట్రిబ్యూటరీసు నుంచి నీరు తీసుకొంటే తప్ప కృష్ణలో మిగిలే నీరు ఉండదు. నా

ఉపన్యాసాన్ని వ్యాఖ్యానిస్తూ కృష్ణానది నీరు యివ్వడానికి వీలవుతుందని అన్నా నని 'కృష్ణ నీరు యిస్తామని సంజీవరెడ్డి ఎక్కడో చెప్పినట్లు'—అని వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రసంగించారు. కృష్ణనీరు దానము చేయుటకు లేదు. కృష్ణా పెన్నారు ప్రాజెక్టు ఎప్పుడో పోయింది దానిని మరచిపోయాము కూడ శ్రీశైలం ప్రాజెక్టు పేరు పెట్టడముతో ఆ ప్రాజెక్టు సంగతి మరచిపోయాము. కృష్ణలో నీరే ఉంటే దానిని వాడుకొనుటకు కావలసినంత భూమి మనకు ఉన్నది. నాగార్జునసాగరు వంటి ప్రాజెక్టుకట్టి నీరు ఎక్కువగా యుంటే కాలవలు యింకా పొడుగుగాత్రవ్వి, నెల్లూరు జిల్లాలో యింకా కొంతదూరము పోదాము, యింకా మార్కాపురం పోదాము; అక్కడ నాగార్జునసాగరువల్ల 2 వేల ఎకరాలు సాగుఅవుతుందని అంటున్నారు, వీలయితే యింకా 20 వేల ఎకరాలకు నీరు తీసుకుపోదాము పంపింగ్ స్కీమ్సు పెట్టుకొందాము. మన ఆంధ్ర ప్రదేశ్ కు కట్టుకొంటున్న ప్రాజెక్టుకే యీనీరు సరిపోతుంది గాని ఒక చుక్కనీరు బయటికి పోవడానికిలేదు. నేను గడచిన సంవత్సరము, మే 30 తేదీ రామగుండం థర్మల్ స్టేషన్ చూడటానికిపోయాను. అప్పుడు అక్కడ ఉన్న ఇంజనీర్సు నీరుపంపు చేసేబావులు ఉన్నచోటికి తీసుకువెళ్లారు. గోదావరి bed లో ఆ wells ఉన్నవి. అక్కడ గోదావరి నది, పెన్ననది మాదిరి ఒక చుక్కనీరు లేకుండ ఎండిపోయి ఉన్నది. అంత బ్రహ్మాండమయిన గోదావరినది పూర్తిగా ఎండిపోయి ఉంటే ఆశ్చర్యమయింది రెండుమైళ్ల వెడల్పుకలిగి అఖిల క్యూసెక్కుల నీరుపారే గోదావరి అక్కడ చిన్న కాలవ మాదిరి ఎండిపోయి నీటిచుక్క లేకుండ ఉన్నదంటే ఆశ్చర్యము వేసింది. గోదావరిలో శబరి కలిసిన తరువాత దాని ఉధృతంచూడాలి. ఆ నీరును ఎవరైనా తీసుకుపోగలిగితే తీసుకుపోవచ్చును. విమానంలో కానివ్వండి, పంపింగ్ స్కీముల ద్వారా కానివ్వండి, లేక scientific knowledge ద్వారా rivers ఎగిరేట్లు చేస్తారో, ఏమిచేస్తారో — this question I posed to the Engineers. ఎవరు తీసుకుపోతే ఏమి? మాకొంపలు కూలుస్తోంది, మాకొంపలు కూల్చకుండ, ఆ surplus water ను తీసుకొని మమ్ములను రక్షించగలిగితే బాగుంటుంది, You study the problem—అని చెప్పాను. అంతేగాని ఈ కృష్ణనీరు ఎక్కడికో పోతుంది అని కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు కలలుకంటే కవ వచ్చును గాని, అది యిప్పుడు సాధ్యంగాదు. అయినా ఎవరైనా "నీరు మీకు వద్దు, మాకు యివ్వండి" అని అడిగేవారు ఉంటారా? ప్రత్యేకరాష్ట్రము, ప్రత్యేకప్రభుత్వము మనకు ఉన్నప్పుడు—"నీరు మేము తీసుకుపోతాము, మీరు వాడుకోవద్దు" అంటే నిద్రపోతూ ఉంటామా? అలాంటి అపోహాలు పెట్టుకొన వద్దని నేను వారికి సలహా చెబుతున్నాను.

ఇక మిగిలిన మిత్రులందరు చాల సలహాలు యిచ్చారు. 5రి మొంది మాట్లా డారు. సుబ్బారావుగారు ప్రారంభిస్తూ అద్భుతంగా వారి నిహాజధోరణిలో చక్కగా చెప్పారు. తరువాత maiden speech సుబ్బరాజుగారు చేశారు. ఆయన అఖండ

విజయాన్ని సంపాదించుకొని వచ్చారు. సామాన్యమైన విజయముకాదు, కాంగ్రెసు వాళ్ళమైన మేము కూడ ఊహించలేని విజయమును సంపాదించుకుని వచ్చిన యువకుడు, ఉత్సాహవంతుడు సుబ్బరాజు గారు. పెద్దలు, పూజ్యులు అయిన సుబ్బారావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని సుబ్బరాజుగారు ఎంతో able గా బలపరిచారు. మిగిలిన కమ్యూనిస్టు సోదరులు— శంకరయ్యగారు మొదలైనవారు మాట్లాడారు. వారుచెప్పిన ఒకటి రెండు విషయాలకు జనరల్ గా సమాధానము చెబుతాను— "Law and order బాగా ఉన్నది అంటున్నారు, ఎక్కడ ఉన్నది? నల్లగొండ జిల్లాలో ఆయన కొట్టాడు. ఈయన యిక్కడ కొట్టాడు"— అని ఏవో నాలుగయిదు instances చెప్పారు. ఇంత మంది కొడితే యింకా వారి తుపాకుల లైసెన్సు కాన్సిల్ చేయలేదేమని అంటున్నారు కమ్యూనిస్టులు ఇక్కడ బహిరంగంగా కొడతారు కాంగ్రెసు వారు, ఇంటికి వచ్చి చెబుతుంటారు నల్లగొండ జిల్లాలో కాంగ్రెసు యమ్. ఎల్. ఏస్. యిద్దరు ముగ్గురు మాత్రమే ఉన్నారు. వారు లక్ష్మణగారి నాయకత్వాన మా వద్దకు వచ్చి— "ఇది కాంగ్రెసు ప్రభుత్వమేనా? వీధులలో కాంగ్రెసు వారిని తన్నుతూంటే రక్షణ లేదు, మమ్ములను ఊరిలోకి enter కానివ్వకుండ తంతున్నారు, 90% కమ్యూనిస్టు లున్నారు, మేము 10% ఉన్నాము, మా కేమీ రక్షణ లేదా! న్యాయం చేయండి మాకు" అని వారు ఇంటికి వచ్చి అడుగుతారు కాంగ్రెసు వారు బహిరంగంగా తిట్టడం సాధ్యంగాదు. Therefore their complaints are conveyed to me in the office. అయితే రెండు పక్షాలు complaint చేస్తున్నాయి కాబట్టి అక్కడ అఫీసర్సు నిష్పక్షపాతంగా పోతున్నారని నేను అనుకొన్నాను. It is a clear proof of it. కాని కమ్యూనిస్టులు — "దుర్మార్గము జరిగినది, మమ్ములను తన్నుతున్నారు, తుపాకులను గుంజుకొనలేదు" అంటున్నారు తుపాకులను ఉంచబట్టే, తంతారేమోనని భయముతో ఉన్నారు తుపాకులకు తీసుకొంటే వెంటనే పోయి తన్ని వచ్చును— అని వారి కున్నట్లున్నది. తుపాకులను తీసుకొనుటకు, లైసెన్సులు కాన్సిల్ చేయుటకు ఏదైనా కారణము ఉండవద్దా? తుపాకిని misuse చేశారనో, లేక ఇంకే దైనాకారణము ఉంటే తప్పకుండ లైసెన్సు కాన్సిల్ చేస్తాము. అదేమి లేకుండ "మేము తన్నడానికి అవకాశము లేదు, ఆ తుపాకి తీసుకో, మేము పోయి తన్ని వస్తాము" అంటే యీ ప్రభుత్వము ఎట్లా నడుస్తుంది? నల్లగొండజిల్లాలో వారి రాజ్యమే. కమ్యూనిస్టుపార్టీ మెంబర్సే ఉన్నారు— కాంగ్రెసుపార్టీ మెంబర్సు ముగ్గురేనని చెప్పాను— అక్కడ జరిగిన పంచాయితీ ఎలక్షనులలో కాంగ్రెసు వారు నిలబడి అఖండ విజయము సంపాదించుకో గలిగినారంటే నేను ప్రత్యేకంగా అక్కడ ఉన్న కాంగ్రెసు కార్యకర్తలను, మిగిలిన వారిని, అభినందిస్తున్నాను— పంచాయితీ ఎలెక్షన్సులో ఏమి అల్లరులు జరిగాయి? ఎక్కడో దెబ్బలాడు కుంటాడు.

ఉద్రేకాలు వచ్చినప్పుడు జరగవా ? ఇక్కడ అసెంబ్లీలోనే ఉద్రేకాలు వస్తే కుస్తీలు పట్టేటంత ఉపన్యాసాలు చేస్తామే ? ఆ పల్లెటూళ్ళలో ఎలెక్షన్సు జరుగుతుంటే కొంచెం ఘాటుగా అనుకోవటంగాని, తీసుకోనడంగాని జరిగితే పెద్ద Law and order — break అయినదంటే ఎట్లా ? ఏమీ break కాలేదు. నేను I. G. P. కి స్తే కొన్ని incidents యిచ్చారు. అడిగిన మెంబర్సు లేరు కాబట్టి నేను చెప్పుట లేదు. నల్లగొండ జిల్లాలో జయప్రదముగా ఎన్నికలు జరిపించుకోవడం చాల అభినందనీయమైన విషయం.

ఇంకొక పాయింట్ చెప్పారు. ఎన్నికలు జరిగిన పంచాయితీలకు వెంటనే ఎన్నికలు జరిపించమన్నారు చాల పంచాయితీలలో ఎన్నికలు జరిగాయి. అక్కడక్కడా కొన్ని చోట్ల జరగలేదు. తెలంగాణాలో చాలచోట్ల జరగలేదు. జరిగినవి కొద్దిగా మాత్రమే ఉన్నవి. పంచాయితీలు లేని ప్రతి గ్రామములోను ఎలక్షన్సు జరపమని ఆర్డరులేశాము. అవి జరుపుతున్నారు, వాటిలో ఓడిపోయాము కాబట్టి జరిపిన వాటలో జరపమంటే ప్రైము ఎక్కడ ఉన్నది nomination పద్ధతి ఉండకూడదని, ఎలెక్టెడ్ రిప్రెజెంట్ టివ్స్ రావాలని అనుకొంటున్నప్పుడు పంచాయితీ సమితులు రానివ్వండి. నూతనంగా ఎలెక్షన్సు జరపుదాము. అసలు పంచాయితీలే లేని గ్రామాలకు ముందు ఎన్నికలు జరుపుకొని, తరువాత పంచాయితీలు ఉన్న గ్రామాలకు ఎన్నికలు జరుపుకొందాము. ఇది నేను వారికి ఇస్తున్న సలహా ధరలు పెరిగిపోతున్నాయని చెప్పారు. "కేరళ" అనే బండను మాకు కట్టకపోతే యీ ధరలు పెరగవలసిన అవసరము ఉండేదికాదు. ఎంతో కాలం ఆ "కేరళ" అనే బండను మోసాము. ఇక మీదనైన అక్కడినుండి కొంత రిలీఫ్ వస్తుందేమో చూడాలి మనకు సెపరేట్ జోన్ చేయమని మూడేండ్లనుండి ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాము. "సర్ ప్లస్ స్టేట్ అయిన మీరుకూడ సెపరేట్ జోన్ అడిగితే, లోటురాష్ట్రమైన కేరళను ఎవరు మోయాలి ? " అని పంత్ గారు నన్ను పిలిచి రహస్యంగా అడిగితే నేను సమాధానం చెప్పలేకపోయాను. భారత దేశమంతా ఒకటేనని, దేశాన్ని సమిష్టిగా బాగుచేయాలని మనం ఉపన్యాసాలు చేస్తూ, సర్ ప్లస్ ఉన్న ఆంధ్రరాష్ట్రం తనకు సెపరేట్ జోన్ కావాలని కోరితే, కేరళ రాష్ట్రాన్ని ఎవరు మోయాలి అని అడిగారు. దీనికి నేను యీమధ్య ఒక సలహా చెప్పాను. "కేరళకు ఇవ్వవద్దని నేను చెప్పను; కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఉన్నా, ఏ ప్రభుత్వం ఉన్నా- వారిని పోషించవలసిన బాధ్యత భారత దేశానిది. ఏడు లక్షల టన్నులు మేము సరఫరా చేయటానికి సిద్ధంగా ఉన్నాము. మాకు సెపరేట్ జోన్ పెట్టండి" అని కోరాము. ఇక్కడ ప్రయిసెస్‌ను కంట్రోల్ చేయాలనే మా ఉద్దేశము. విపరీతంగా ధరలు పెరగకూడదు. రైతులకుకూడ నష్టము రాకూడదు. రైతులకు సవ్యమైన ధర అందాలి; ఈ మధ్యవారు తీసుకు పోతున్న లాభమంతా ఇటు రైతులకయినా అందాలి, లేదా అటు కన్స్యూమర్స్

కైనా అందాలి అంతేగాని మధ్య ఎవరికో విపరీతమైన లాభం అందకూడదనే ఉద్దేశంతో మాకు సెపరేట్ జోన్ చేయండని కోరాము. 'మా రాష్ట్రంలో కూడ లోటు ప్రాంతాలుఉన్నాయి. హైదరాబాదు సికింద్రాబాదు పట్టణాలు ఉన్నాయి. ఆ పట్టణాలలో పంటలు పండవు ఆ పట్టణాలకు ధాన్యం పల్లెటూళ్ళనుండి రావాలి ఇలాంటివాటికి మాకు ఒక లక్షటన్నులు ఇవ్వండి' అని చెప్పాను. ఈ రానున్న రెండుమూడు మాసాలలో మన సూచనను కేంద్రప్రభుత్వంవారు అంగీకరిస్తారని నేను ఆశిస్తూ ఉన్నాను. వారు సుముఖంగా ఉన్నారని అనుకొంటున్నాను ఇంకో రెండు నెలలుకాగానే క్రొత్తపంట వస్తుంది. సాధారణంగా ఆగష్టు, సెప్టెంబరు నెలలో ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరుగుతాయి. కొత్తపంట అక్టోబరు, నవంబరు నెలలలో వస్తుంది. కాబట్టి. ఈలోపున ఆహార సమస్య గురించి ఆందోళన లేవద్దని ప్రతిపక్షాలవారిని ప్రార్థిస్తున్నాను. ఇప్పుడు ధాన్యం ఉన్నది! కాని, ఇప్పుడు ధరలు ఎక్కువగా ఉన్నాయి మేము ధాన్యం ప్రొక్యూర్ చేయటానికి చూస్తున్నాము. వాటిని చౌకడిపోల ద్వారా సికింద్రాబాదు హైదరాబాదు పట్టణాలలో సప్లయి చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నవి అందరము కలిసి ఏమి చేయాలన్నది ఆలోచిద్దాము. అంతేగాని, ప్రజలలో ఉద్రేకాన్ని రెచ్చగొట్టవద్దని కోరుతున్నాను. ఆకలితో మాడుతున్నవాడికి ఉద్రేకాన్ని పోయవద్దని నేను మిత్రులకు తెలియజేస్తున్నాను.

మిత్రులు కాకాని వెంకటరత్నంగారు మాట్లాడారు. వారు ఇప్పుడు ఇక్కడఉన్నాకూడ నేను సమాధానం చెప్పదలంచుకోలేదు వారు వాడిన భాష ఎవరికి లాభమో నాకు అర్థంకాలేదు. వారు ఉపయోగపడే మాట చెబితే నేను సమాధానం చెప్పవచ్చును. అవినీతి, బంధుప్రీతి—అంటూ ఏవేవో చెప్పారు. నాకు ఎవరు బంధువులు? మీరంతా నాకు బంధువులు కారా? మూడుకోట్ల మంది పిల్లలు చేరటానికే కదా కళాశాలలు పెడుతున్నది—వారికోసమే కదా యీ మెడికల్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు పెడుతున్నది — అన్ని కాలేజీలలో నేను పోయి చేరుతున్నానా? ఫలానావారికి సీటు ఇవ్వమనిగాని, ఫలానావారికి ఇవ్వవద్దనిగాని, ఫలానావారికి ఉద్యోగం ఇవ్వమనిగాని, ఫలానవారికి ఉద్యోగం యివ్వవద్దని గాని కాలేజీల కమిటీ మెంబర్సుకుగాని, సర్వీసు కమీషన్ మెంబర్సుకు గాని నేను ఎప్పుడూ చెప్పలేదని సగర్వంగా యీ వేదికమీదనుండి చెప్పుకొంటున్నాను. సర్వీసు కమీషన్ మెంబర్సు ఉద్యోగాలను నియమించే అధికారం ప్రభుత్వం ఏర్పరచిన వారేనని మీకు తెలుసు. సీట్సుకొరకు ఏర్పాటుచేసే కాలేజీ కమిటీలలో వేసిన మెంబర్సును ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందనికూడ తమకు తెలుసు. ఈ సంజీవరెడ్డి ఫలానా విషయంలో కాలేజీలో సీట్లు ఇవ్వమనిగాని. ఉద్యోగాలు ఇవ్వమనిగాని కోరినట్లు యీ మెంబర్సుగాని, పాస్ట్ మెంబర్సుగాని చెప్పినట్లయితే, 24 గంటలలో సంజీవరెడ్డి అధికారంలోనుండి బయటకు రాగలను

అని మాత్రం చెబుతున్నాను. అందుకు ఏమీ సందేహంలేదు. నేను తద్వారా ఎంతోమంది మిత్రులకు చెడ్డ అనిపించుకొన్నాను; నేను ఎం. ఎల్. ఏ. అయిన తర్వాత, మంత్రినయిన తర్వాత ఉన్నట్లే మిత్రులేకాదు-చిన్ననాటినుండి నాకు ఆప్తులుగా ఉన్న మిత్రులు కూడ "నాకు యీ సహాకారము కావాలని" కోరి నప్పుడు నేను చేయలేకపోతే, సిగ్గుతో తలవంచుకొన్నాను గాని, పొరపాటు మాత్రం చేయలేదు, నాకూ మిత్రులు ఉన్నారు. నేనూ పల్లెటూళ్లో పెరిగిన వాడినే అలాంటి మిత్రులకు ఇబ్బంది కలిగినప్పటికీ నాప్రిన్సిపుల్‌ను దాటకుండా ఉండాలనే ఆశతోనే నేను ఉంటున్నాను. మేము శాశ్వతంగా ఇక్కడ ఉండ బోయేదిలేదు. ఇంకా రెండేళ్లకు — నెక్స్ట్ గవర్నమెంటుకు యీ స్టాండర్డ్స్ అందజేసిపోవాలి. మనం యీ లెవెల్ ఆఫ్ స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేసి, పోయినట్లయితే తరువాత వచ్చే గవర్నమెంట్ కూడ దానిని నేర్చుకొని, ఆ స్టాండర్డ్స్‌ను మెయిన్‌టెయిన్ చేస్తుంది. మనమే పొరపాటు పద్ధతులు, దుర్మార్గమైన పద్ధతులు చేసిపెడితే, తరువాత వాళ్లుకూడ అంతకన్నా పదింతలు దుర్మార్గంగా చేస్తారు. ఎప్పుడో ఎలిమెంటరీస్కూల్‌లో నేర్చుకొన్న శాసను-బంధుప్రీతి, అవినీతి-అని అంటూ మాట్లాడితే నేను ఏమి సమాధానం చెప్పను? సమాధానం చెప్పకుండా ఉంటేనే మంచిదని భావిస్తున్నాను. వారి లెవెల్‌లోనే నన్నుకూడ చూసుకోవటం విచారకరము.

శ్రీరాజగోపాలనాయుడుగారు (వారే స్వతంత్రపార్టీకి ఇక్కడ లీడర్ ఏమో తెలియదు) స్వతంత్రపార్టీ తరఫున ఇక్కడ రిప్రజెంట్ చేస్తున్నారు ఆ సంగతి- అధ్యక్షా, మీరే యీ హౌస్‌లో ఎనౌన్సుచేశారు స్వతంత్రపార్టీవారికి దేశంలో స్లోగన్ దొరికింది. అది ఏమిటంటే, — కో-ఆపరేటివ్ ఫార్మింగ్, నాగపూర్ తీర్మానము. దీనిని ఒక పెనుభూతంగా రైతాంగానికి చెప్పటానికి చూస్తున్నారు, దీనిని నాగపూర్‌లో పాస్‌చేయక పూర్వం కో-ఆపరేటివ్ ఫార్మింగ్ అన్నదానిని మనమెప్పుడూ అనుకోలేదా? నాగపూర్ తీర్మానం చేసేముందు కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ కో-ఆపరేటివ్ ఫార్మింగ్ గురించి అనుకోలేదా? 1957 ఎన్నికలలో రంగాగారు నిలిచినపుడు, కో-ఆపరేటివ్ ఫార్మింగ్ విషయం ఎక్కడాలేదా అని అడుగుతున్నాను. మన సెకండ్ ప్లాన్ వ్రాసుకొన్నప్పుడు—ఈ విషయం అందులో లేదా? మనం ప్లానులో వ్రాసుకొన్నాము. ప్లానులో వ్రాసుకోకముందే, కాంగ్రెసుపార్టీయొక్క 1947 ఎన్నికల మేనిఫెస్టోలో, 52 మేనిఫెస్టోలో, 57 మేనిఫెస్టోలో ఏమి వ్రాయబడి ఉన్నదో చదివి వినిపిస్తాను.

I am going to read extracts from the Congress Election Manifesto of 1945 :

"The Reforms of the land system which is so urgently needed India in involves the removal of intermediaries

between the peasant and the State. The right of such intermediaries should therefore be acquired on payment of equitable compensation. Individual farmer or peasant proprietorship should continue. Progressive agricultural as well as creation of new social values and incentives require some system of co-operative farming suited to Indian conditions అన్నాకి idea అంతా vague గా ఉండె నేను 1945 menifesto సంగతి చెబుతున్నాను.

'as well as creation of new social values and incentives require some system of co-operative farming suited to Indian conditions' 'Any such change can however be made only with the goodwill and agreement of the peasantry concerned.' 'Goodwill and agreement of the peasantry concerned'.— అని clear గా ఉంది.

'It is desirable therefore that experimental co operative farms should be organised with State help in various parts of India. There should also be large set of farms of demonstrative and experimental purpose'. అని ఈ 1945 ఎలక్షన్ మేనిఫెస్టోలో ఉంది. మేనిఫెస్టోలు ఎప్పుడూ ఉంటాయి. ఇవి ఎవరూ దాచి పెట్టేవి కావు ఇవి ఈ నాడు ఎవరూ సృష్టించినవి కావు. వీటిని లక్షల సంఖ్యలో దేశం అంతా పంచిపెట్టాము.

I shall now read extracts from the election manifesto of 1951 :

"Increased agricultural production is absolutely essential for putting our national economy on a firm basis. Small and uneconomic holdings stand in the way of rapid advance in agricultural production. The line of advance should therefore be co-operative farming with the objective of making the whole or a substantial part of a village and unit of co-operative management' (a whole or part of it.) It is not as though the village is going to be compelled for making a whole or subtantial part of it an unit of co-operative management."

Now I shall read out to you the extracts from Congress Election Manifesto of 1957. Please mark

it is of 1957— the election where Sri Rangaji contested as a Congress candidate in Tenali constituency and secured votes.

"On the land all intermediaries must be progressively removed so that land is owned by the cultivator himself. The principle of ceiling on land has been accepted and should be progressively introduced so as to bring about a better distribution of land. Mechanised agriculture may be useful in some areas, but in view of the manpower available and often not fully used it is desirable to encourage intensified methods of cultivation on a co-operative basis."

Consistent గా వ్రాస్తున్నాం మనం. ఈ నాడు ఏదో క్రొత్తగా discovery అయి నాగపూర్ తీర్మానం చేసి co-operative farming మంచిది అని అనడం కాదు. పోనీయండి, ఇదంతా కాంగ్రెసు వాళ్ళు వ్రాసుకున్నది. ఈనాడు నేను అచ్చు వేసి తీసుకురాలేదు. 1956 లో అచ్చు వేసినది.

I am reading from the Second Five-Year Plan Report, Chapter IX, Para 52. The Heading of the Chapter is

CO-OPERATIVE FARMING :

There is a general agreement that co-operative farming should be developed as rapidly as possible. The practical achievements in this field are however meagre. The main task during the Second Five Year-plan is to take such essential steps as will provide sound foundations for the development of co-operative farming, so that, over a period of 10 years or so, a substantial proportion of agricultural lands are cultivated on co-operative lines. Targets for co-operative farming to be achieved during the Second Five-Year plan are proposed to be determined in the course of the first year of the plan after discussing with individual States and reviewing the developments and experiences gained so far. These targets will be related closely to and dovetailed with the targets of agricultural production and the programmes of national extension and community project areas.

Consistent గా ఉన్నాం మనం. 1945 లో, 51 లో, 57 లో ఇన్ని రోజులు నుంచి చూడలేదా స్వతంత్రపార్టీవారు. ఇప్పుడు ఎట్లా discovery చేశారు? కోపం వచ్చినప్పుడు ఏదో ఒక కారణం కనుక్కోవాలి. బైటికిపోవటానికి అని అనుకుంటే ఎట్లా? పోదలచుకుంటే పోవచ్చు. నాకేమి ఆక్షేపణ లెదు. మేము పోమని చెప్పము. లక్షణంగా మీ పెద్దలయొక్క ఆశీర్వాదం సహాకారంకావాలి. వారందరు మాకు ఉండాలి. వారందరి సహాకారాన్ని మేము ఆపేక్షిస్తున్నాం. కాని ఎప్పటినుంచో వస్తున్న దానిని మరుగుపరుస్తామంటే మరుగుపడుతుందా? Election manifesto లు లక్షలమంది ప్రజానీకానికి పంచిపెట్టాము. వారి దగ్గర ఉన్నాయి. ఈ election manifesto ల మీదనే గదా మనం ఓట్లు అడిగింది. ఈ పొద్దు ఎవరిపైనో అభాండంవేసి పోదలచుకుంటే ఇంతకుమించి చెప్పడం మంచిది కాదు. పెద్దలు రంగాగారు మొదలైన వారంతా వెళ్ళిపోయారు. రాజగోపాల నాయుడుగారు మొదలైనవారు కూడ రాజీనామా యివ్వదలచుకున్నారు. Is it good loyalty to the leader? అది వాళ్ల personal loyalty. party loyalty కాదు. అది ఎప్పుడూకూడ లోపించే ఉన్నది. అంతకుమించి నాకు చెప్పాల్సిన అవసరంలేదు. దయచేసి వారిని పునరాలోచించుకోమని చెపుతున్నాను. Election manifesto లు Planning Commission అటు ఉండనివ్వండి. జవహార్‌లాల్ నెహ్రూగారు ఒక మాట చెప్పారు. The moment there is the element of compulsion in the Co-operative farming, it ceases to be Co-operative. బలవంతంగా రైతులను తెచ్చి కూడగట్టి వ్యవసాయం చేయిస్తే cooperation ఎక్కడనుంచి వస్తుంది? అది రష్యన్ కమ్యూనిష్టు సిస్టమో, చైనా కమ్యూనిస్టు సిస్టమో అవుతుంది. అటువంటిది భారతదేశంలో సాధ్యంకాదు. సాధ్యం కానివ్వము అని చెపుతున్నాను. నేను కూడ ఒక రైతును. వ్యవసాయం చేసుకునే రైతును. రైతు నాయకుడిని మాత్రం కాను. కాని చెపుతున్నాను సాధ్యంకాదు అని. ఆవిధంగా చేయము. చేయదలచుకోలేదు. ఆంధ్రదేశంలో ఎవరికి అలాంటి అనుమానం ఉండాల్సిన అవసరంలేదు. ప్రతివాళ్లు tractor లు పెట్టుకోలేరు. పేదవాళ్లు ఒక ఎకరం ఉన్న వాళ్ళు, 4 ఎకరాలు ఉన్నవాళ్ళు, 10 ఎకరాలువున్నవాళ్ళు, 10 మంది కలిసి ఒక బావిత్రవ్వుకుంటాం. మాకు 10 ఎకరాలు ఉన్నది. అర్ధ ఎకరం వున్నది. 4 ఎకరాలు ఉన్నది అంతా కలిపి 25 ఎకరాలు అవుతుంది. ఒక్క బావి త్రవ్వుకుంటాం 4 వేలు అప్పు యివ్వండి. మేము cooperative క్రింద ఉన్నాం. అంటే ఏమిటితప్పు? శాశ్వతంగా అక్కడే ఉండాల్సిన అవసరంలేదు. 4 ఏళ్ళ తరువాత వాళ్లకు ఏదైన యిబ్బంది వచ్చి అయ్యా, నేను ఆ cooperative society లో ఉండను బైటకి పోదలచుకొన్నాను. అంటే లక్షణంగా పోవచ్చు. Is it compulsion? ఈనాడు బ్యాంకుతో ఒక share కొన్నాననుకోండి. ఇంకొకరు ఇంకొక share కొంటారు. కొన్నంత మాత్రాన శాశ్వతంగా ఉండాలనా? నాకు యిష్టంలేకపోతే అమ్మేస్తాను.

వెళ్ళిపోతాను. ఆ liberty కూడ ఉన్నది. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ చేయదు. ఢిల్లీ ప్రభుత్వంయొక్క సిద్ధాంతం కూడ యిదే. నేను హామీ యిస్తున్నాను ఆంధ్రదేశంలో ఉన్న రైతాంగానికి ఎవరైనా యిందుకు భిన్నంగా, వ్యతిరేకంగా చెపితే మాత్రం మోసపోవద్దు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతవరకు మాత్రం దీనిని సాధ్యం కానివ్వము. "we will be responsible for that" అని మాత్రం చెప్పుతున్నాను.

హరిశ్చంద్ర ప్రసాద్ గారు, యింకా మిగిలిన మిత్రులందరూ కూడ చాల constructive suggestions యిచ్చారు Prohibition న్ను కలపడంవల్ల Police department లో కూడ demoralization వచ్చింది, అన్నారు. అవకాశాలు ఉన్నాయి demoralization రావడానికి వారు ఒక్కరేకాదు. మిగిలిన మిత్రులు కూడ చెప్పారు. "Prohibition" యివ్వడం వల్లనే demoralisation వచ్చింది" అని Opportunity ఎక్కువగా ఉన్నది; ఇంకా tempting గా ఉన్నది. ఎవరైన ఖూనీ కేసులో ఒక Constable కో Sub-Inspector కో లంచం యిస్తే effected party వాడు వచ్చి D. S. P. తో complaint చేస్తాడు. "అయ్యా, ఈ కేసులో లంచం పుచ్చుకొని, నాకు అపకారం చేస్తున్నాడు" అలా చెప్పే party వాళ్ళు వేరే ఉన్నారు. Prohibition లో అలా కాదు. తయారు చేసినవాడు యిస్తాడు, వీడు పుచ్చుకుంటాడు, వీడి మీద ఎవరు complaint చేస్తారు, ఎవరూ చేయరు. "వీడిమీద చెప్పేది ఎందుకు? కొంపకో గింపకో నిప్పుపెడతాడు ఈ రౌడి" అని మిగిలిన పెద్ద మనుష్యులు తప్పుకుంటారు. ఈవిధంగా opportunities ఎక్కువగా ఉన్నాయి. మనం ఎన్నో చట్టాలు చేస్తూవుంటాం. ఒక్కొక్క చట్టం చేసినప్పుడల్లా ఒక్కొక్క Police Department ప్రత్యేకంగా పెట్టగలమా? అది అంత మంచి పద్ధతి కాదేమో ననుకుంటాను. ఏమైన study చేయవలసిన పాయింటే ఇవన్నీ slow గా study చేయాలి. మంచిది అనుకుంటే యింకొక కమిటీని వేసి examine చేయాలి. శాసనసభ్యులు గాని, ఉద్యోగస్థులు గాని, I. G. P., Chief Secretary మొదలైన వారందరు, అనుభవం ఉన్న వారు study చేయవచ్చు దీనిని గురించి ఏమీ నష్టంలేదు. మంచిది అనుకుంటే చేయవచ్చు.

"Standard of education is falling" అన్నారు. అది అందరికీ తెలిసిన విషయమే. ఈ మధ్య selection committee లో ఉన్నారు, Industries కు సంబంధించిన Officer ను select చేయు సందర్భంలో కొంతమంది graduates ను, M. As. ను interview చేశారు వారికి బాగా అనుభవం అయినట్లున్నది. తగ్గిన మాట నిజం. System of education బాగా లేదని రామకృష్ణరావుగారు యింకా కొంతమంది మిత్రులు చెప్పారు. బాగా లేదని అందరికీ తెలుసు.

కాని ఏది మంచిదో చెప్పలేక పోతున్నాం. Basic education అనుకున్నాం. అది sick అయిపోయింది - give up కాలేదు కాని అంత encouragement లేదు Basic education అని చెప్పి, school కు వచ్చి నూలు వడకండి, పాకీ పని చేయండి అంటే చాలమంది పిల్లలను పంపడంలేదు. కొత్త education ఏదో పెట్టాం. అది అంత బాగా అభివృద్ధి కాలేదు. ఇప్పుడు యింకేదో system పెట్టాం. Pre-University అన్నాం 11th class అన్నాం. నాకే తెలియడం లేదు. మా పిల్లవాడిని అడిగితే last time 7th class లో ఉన్నాను నాయనా, యిప్పుడు 10th class అన్నాడు. ఒకటే తూరి మూడు class లు ఎట్లాగురా అంటే "వాళ్ళు మార్చినారు నేను pass కాలేదు" అన్నాడు. ఈ మార్పు వల్ల ఏకదమ్ 10వ class కు వచ్చినాడు, ఈ విధంగా ఏమి మారుతున్నాయో నాకేమీ తెలియలేదు The reforms are there no doubt. కాని ఏది, ఎందుకు మంచిదో కూడ తెలియకుండా బాధ పడుతున్నాం. విద్యా వేత్తలు ఏదైనా చెప్తితే administrative గా మనం implement చేయగలమేగాని మనం special గా చేయగలిగిందేమీ లేదు Standards పడిపోయినాయి అనే దానికి నేను అంగీకరిస్తున్నాను. All India problem యిది మన రాష్ట్రానికి సంబంధించినది మాత్రమే కాదు.

పరిశ్రమల గురించి ఏదో చెప్పారు. పరిశ్రమలకు separate committee ఉన్నది అందులో హరిశ్చంద్రప్రసాద్ గారిని కూడ ఒక member గా వేస్తున్నాము. మంచి అనుభవం సంపాదించారు. వారి అనుభవాన్ని కూడ తప్పకుండా ఉపయోగించుకుంటాము. Sri P. N. Appa Rao గారు, దొరగారు మొదలైన వారు కోర్టువిషయాల గురించి చెప్పారు. నేను Chief Justice గారితో మాట్లాడాను. Perhaps I am not going out any secret to them here. జిల్లా ఉన్న తరువాత Sessions Court ఉండడం మంచిది. ఇంతకు ముందు accomodation లేకపోవడం వల్ల allow చేయలేదు ఇప్పుడు Collector Office కొత్తగా కట్టుకున్నాం. Collector గారు అందులోకి వెళ్ళిపోయారు. ఇది వరకు Collector Office గా ఉన్న building ఖాళీ గా ఉన్నది. దానిలో Sessions Court పెడితే బాగుంటుందేమోనని నేను మాట్లాడడం జరిగింది. వారు కూడ అంగీకరించారు. కాని పేపర్లు కొంచెం క్రిందికి పైకి పోవడం కొంత delay అవుతోందేమో చూచి తొందరగా పని జరిగేటట్లు చేస్తాము.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ గారు ప్రత్యేకంగా వారు, పంచాయితీ ఎన్నికల్లో గెలవడానికిగాను 22 మైళ్ళ దూరంలో ఉన్న గ్రామాన్ని తెచ్చి ఈ గ్రామంతో కలిపారు అన్నారు. అది note చేసుకుని తెప్పించాము. మనుష్యులు పోయే దారిలో అయితే పది మైళ్ళు. కారు రోడ్డులోనే పోవాలంటే 22 మైళ్ళు

అవుతుంది. 220 మైళ్ళు కూడ కావచ్చు. పోనీ అదేమైన పెద్ద గ్రామమా అంటే 40 తాండా గుడిసెలు ఉన్నాయి. ఒక పంచాయితీని ఏర్పాటు చేయాలంటే 1000 పైన 5000 లోపు జనభా ఉండాలి. 40 బంజార గుడిసెలు ఉన్నాయి వాళ్ళను ఎక్కడనో అక్కడ కలపాలిగదా అని I. G L. A. గారు ఇక్కడ కలిపారు. అంతే 40 గుడిసెలలో 70, 80 ఓట్లు ఉంటే ఉండవచ్చు. Hamlet మాదిరిది చిన్న గ్రామం అది యిక్కడ కలిపారు. ఇక్కడ కాదు. యింకొక చోట కలపాలి అని I. G. L. A గారితో చెప్పితే అక్కడే కలిపేవాడు. దీనిలో వచ్చిన ప్రమాదం ఏమిటి ? ఆ 40 గుడిసెలలో ఉన్న ఓట్లతో ప్రభుత్వం ఉండడమా, ఊడడమా ? అనే ప్రమాదం ఏదైనా సంభవిస్తుందా ? Is it an instance to be qouted in Legislative Assembly ? If we are defeated, we are defeated— ఓడిపోతే చివరి దాకా ఓడిపోయామనే ఒప్పుకోవాలి ఒకానొక కాలంలో మేమూ ఓడిపోయాము. ఎల్లకాలం గెలుస్తూనే ఉంటామా ? ఒక తూరి ఓడిపోతాము. ఒక తూరి గెలుస్తాము. ఓడిపోయిన దానికి యిలాంటి వన్నీ ఎక్స్‌క్యూజులా ? ఎక్కడ ఏ ఊరు చేర్చారు ? ఎవరి తుపాకి తై సెన్సు కొట్టేయలేదు. ఈ silly excuses చెప్పుకోవడం మరచిపోవాలి. If we are defeated, we are defected. విశాలాంధ్ర వచ్చిన తరువాత రెండేళ్ళపాటు Bye-elections అన్నిటిలో ఓడిపోయాం, ఏమిటి ? ఏమి చేస్తున్నాం ? What are the mistakes ? ఎందుకు ఓడిపోతున్నాం ? ఎందుకు ప్రజలు మన పైన కోపంగా ఉన్నారు ? అని We have to search within ourselves. దేవుడి దయవల్ల ప్రజల యొక్క ప్రేమ ఉండడం వల్ల అనుకున్న దాని కన్నా అధికంగానే గెలుస్తూ వచ్చాము. **There must be somthing radically wrong with us if people are aganist us.**

ఇక్క వోటర్సును ఎవరో చేర్చారనో, ఏదో అన్నారు ఒక వూరిలో. ఒక చిన్న సంఘటన పేర్కొంటాను — కాంగ్రెసు వారికి జరిగిన అన్యాయమునకు సంబంధించి అధ్యక్ష మహాశయా ! యిది కాంగ్రెసు ప్రభుత్వమేగదా ! కర్నూలు జిల్లాలో ఒక పంచాయితీకి ఎలక్షన్సు జరుగుతున్నవి ప్రొద్దున్నే ఎలక్షన్సు రాత్రికి తహసిల్దారు వద్దకు పోయి కమ్యూనిస్టు సోదరులు 22 మందిని క్రొత్తవాళ్ళను చేర్పించారు. వోటర్లుగా ఉన్న వారిని చేర్పిస్తే మాకేమీ ఆక్షేపణ లేదు. కాని 16, 17 ఏళ్ళగల మైనర్ల కుర్రవాళ్ళను చేర్పించారు. ఆ 22 మందితో సహా ఓటు చేస్తే మూడు ఓట్లతో గెలిచారు. కర్నూలు జిల్లాలో మొన్న జరిగిన విషయమిది. కాంగ్రెసు ప్రభుత్వమే— నేను ముఖ్యమంత్రిని— Twenty two voters were included the privous night తహసిల్దారుగారు వారిపైన ప్రత్యేకమైన అభిమానంతో ఎందుకు చేశారో— పాపం ! అందులో దాదాపు అందరూ మైనర్లే. వారిని కూడా ఓటు చేయనిస్తే 3 ఓట్లతో గెలిచారు. ఇలాంటి పొరపాట్లు కాంగ్రెసు

తరఫునగాని, కమ్యూనిస్టు తరఫునగాని— పొరపాట్లు జరిగిన వేమో నాకు తెలియదు. If the hon. Member brings it to my notice or to the notice of the Collector or the concerned offices they will certainly enquire. ఏమి ! ఆ పంచాయితీలో తప్పుడుతనంగా నాలుగు ఓట్లు చేర్చి గెలవాలని ఉందా ? ఓడిపోతే ఏమి ప్రమాదం వస్తుంది ? ఒక పంచాయితీలో పోతుంది. లేకపోతే ఒక బ్లాకు సమితి ఎవరిచేతికో వస్తుంది అనుకోండి. అక్కడ మేమేమీ nominators పెట్టకుండా బ్లాకు సమితిలో ఎవరు elected representative అయితే వారినేరానివ్వండని ధైర్యంగా అంటున్నామే ! ఈ ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని ఆంధ్ర రాష్ట్రములో మనం ముందుగా నిరూపించాలి— decentralisation ను నిరూపించాలనే ఉద్దేశంతో మనం సాహసంగా ముందుకే పోతున్నామే ! ఇంత ధైర్యంగా ముందుకు పోతున్నప్పుడు— ఒక పంచాయితీలో పోతే, మేము నలుగురు ఓటర్లను దొంగతనంగా చేర్పించుకొనే దౌర్భాగ్యం ఏమి వచ్చింది అంటాను. ఆ ఉద్దేశం లేదు మాకు. చేస్తున్నాం— యింకా ముందుకు పోవాలనే. ప్రజానీకానికి ఎక్కువ ఖర్చు పెట్టే అవకాశాలు యిచ్చి, వారు తమకు యిష్టమైన వారిని ఎన్నుకో నివ్వండని, యీ పద్ధతిలో పోతున్న మేము— మేము అంటే మంత్రులే కాదు. బయట ఉన్న కాంగ్రెసు వారమంతా కూడా— కాంగ్రెసువారు ఓడిపోతే యీ అధికారాలు వారికెలా వస్తాయి.

తరువాత గున్నయ్యగారు, లక్ష్మణదాసుగారు మిగిలిన మిత్రులు మాట్లాడారు. అధ్యక్షా, లక్ష్మణదాసుగారు, గున్నయ్యగారు యిద్దరూ ఒకే constituency నుంచి వస్తారు. కాని వారికి ఒకటే కోపం. రిటైరు అవుతున్న తహసిల్దారును అక్కడ పెట్టారు రిటైరు అయే వాళ్లందరినీ వేర్వే జిల్లాకు మార్చమని, ప్రతి జిల్లాలోను రిటైరయే తహసిల్దార్లు ఉంటారు. గుమస్తాలుగా ప్రారంభిస్తారు, రెవిన్యూ ఇనస్పెక్టర్లు అవుతారు. సబ్-మ్యాజిస్ట్రేట్సుగా అవుతుండే వారు మునుపు. ఇపుడు డెప్యూటీ తహసిల్దారు అవుతారు, తహసిల్దారయి రిటైరవుతారు. రిటైరయే తహసిల్దారు వుంటే అతన్ని ఏమి చెయ్యాలి ? If he is bad he is to be punished. There is no doubt about it. అంత callous గా ఉండి, ప్రజల యొక్క అభివృద్ధినే మరచి, కలెక్టరుగారు famine అనుకుంటే, అట్లా అనుకోని తహసిల్దారు ఎవరైనా ఉంటే the collector will certainly take care of him. రిటైరవుతున్నాడు అంటే – ఏమి చెయ్యాలి ? రిటైరవుతాడు. కావాలి. అది బ్రహ్మాండమైన విషయం కాదు. లక్ష్మణదాసువంటి senior congress-man, whip of the party—ఏమైనా అటువంటివి జరుగుతూ ఉంటే ఆ విషయాలు సీనియర్ ఆఫీషియల్స్ దృష్టికి తీసుకరావచ్చును. ఇదేమీ బ్రహ్మాండమైన విషయం కాదు. ఆ తహసిల్దారు వచ్చి సంతర్పణ చేయమని

ఏమీ కోరడంలేదు. ప్రజలకు సంబంధించిన విషయాలు— famine విషయంగాని, ఫోడ్డ విషయం కానివ్వండి— they must go to the higher authorities. 'నాకు యిక్కడ యీ రోడ్లు కావాలి చూడు— యీ తహసిల్దారు యీ పని చెయ్యలేదు తన విద్యుక్త ధర్మాన్ని ఆయిన మరచిపోయినాడు' అని చెప్పి ఆ పనులన్నీ పై అధికారులద్వారా చేయించుకోవాలి. లక్ష్మణదాసుగారు చేయించుకోగలరని నాకు తెలుసు.

మీడియం ప్రాజక్టు మొదలైన విషయాలు యిద్దరు సభ్యులు చెప్పారు. ఇంకా చాలా విషయాలున్నవి నేను సమాధానం చెప్పవలసినవి.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డిగారు democracy ని గురించి చక్కటి ఉపన్యాసం చేశారు. చాలా బాగుంది నేను రూంలోకి పోయినా కూడా మరచిపోకుండా స్విచ్ వేసుకొని వింటూనే ఉన్నాను. శ్రీతిమ్మారెడ్డిగారు అద్భుతంగా అన్నిను ఖ్య విషయాలనూ చెప్పారు.

చెన్నారెడ్డిగారు తెలిపిన విషయాలకు నేను అప్పుడే సమాధానం చెప్పాను. పరిశులకు లోబడి స్కూల్సు open చేయాలి అన్నారు. అడిగిన చోటల్లా హైస్కూలు పెట్టాలి అన్నారు. కాని దీని వలన కొన్ని defficulties వస్తాయి. గ్రామాలలో కక్షలు ఉన్నప్పుడు రెండు స్కూల్సు పెట్టుకుంటాము, లేక ప్రక్క ప్రక్కనే ఉన్న హామ్లెట్ లో ఒకటి గ్రామంలో ఒకటి పెట్టుకుంటాము, అంటారు స్కూల్సు ప్రజలకు ఉపయోగపడే విధంగా పెట్టుకోవాలి ఎవరో యిద్దరు రెడ్లకు తగాదావచ్చి చెరొక స్కూలు పెట్టుకుంటామంటే ప్రభుత్వం దానిని ప్రోత్సహించాలా? ఆ locality లో అవసరమా, లేదా! అక్కడ ఎంత మంది పిల్లలు ఉన్నారు! ఒక హైస్కూలు ఉంది గదా! ప్రక్క ఊరిలో మళ్ళీ ఒక హైస్కూలు యిక్కడ పెట్టడం వలన ఏమి లాభం? ఈ మొదలైన విషయాలన్నీ చూడాలి. 'ఇక్కడ పెడితే మంచిది' అని అనుకునే discretion ప్రభుత్వానికి— ఆఫీసర్సుకు ఉండాలి. ఎవరి conditions ప్రకారమో— అయిదువేలు యివ్వమంటే అయిదువేలు యిచ్చారు కాబట్టి వెంటనే స్కూలు open చెయ్య అంటే— యింకా గవర్నమెంటు ఎందుకు! వారే ఆ అయిదువేలు ఖర్చుపెట్టి స్కూలు పెట్టుకో వచ్చును. మధ్య మన permission ఎందుకు! It is not so. We must regularise it. ఎంత population కు ఒక school ఉండాలి, ఈ ఊరిలో ఎంత జనసంఖ్య ఉంది, యిక్కడ స్కూలు పెట్టడం అవసరమా, లేక ప్రక్క ఊరిలో పెట్టడం మంచిదా, ఈ మొదలైన విషయాలన్నీ ఆలోచించే అధికారం ప్రభుత్వానికి ఉండాలిగాని, ఉండకూడదని చెప్పడం బాగాలేదు.

ఇంక బ్లాక్సు రాష్ట్రంలో దీని తరువాత యిది, దీని తరువాత యిది అని అంతా యిప్పుడే announce చేయండి అన్నారు, చెన్నారెడ్డిగారుకూడా planning minister యే గదా ఒకప్పుడు. అప్పుడే వారు విభజించివుంటే బాగుండేది గదా! మాకు యే బాధవచ్చేది గాదు. అప్పుడు మాత్రం తానే చెయ్యాలి అన్నీ—యిప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్లానింగ్ మినిష్టర్ కాబట్టి 'నువ్వు వుండడానికి వీల్లేదు' అనే విధానము బాగాలేదు. రామాచార్లుగారు చెప్పినట్లు contiguity చూడాలి, అప్పుడప్పుడు అవసరమైతే కొంచెం కుప్పిగంతులు వేస్తూ పోవాలిమరి శ్రీరామాచార్లుగారి నియోజకవర్గంలోని కల్యాణదుర్గానికి last year యిచ్చాము. అక్కడ కొంచెం కుప్పిగంతు వేయవలసివచ్చింది. మధ్యలో మైసూరు బార్డరు అడ్డం వచ్చింది, అయినా గంతులేసి వచ్చి నియోజకవర్గములో దిగితిమి. అప్పుడప్పుడు ఆవిధముగా చేయవలసివస్తుంది. దేనికైనా కొంత option ఉండాలి. ఇంతకూ ఎవరికి వచ్చిన నష్టమేమి ఉంది చెప్పండి? రెండేళ్ళలో అందరికీ వస్తాయిగదా! ఎవరినీ తీసి వేయడానికికాదు. రెండుమూడేళ్లలో— the whole country is going to be covered by these blocks. తొందరపడి ఎవరూ వానిని గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డిని చూడవలసిన అవసరం లేదు," నీ యిష్టం వచ్చిన బ్లాకు యిచ్చుకోవయ్యా, ఈ తూరి కాకపోతే మారొక తూరివస్తుంది మాకు". అది అనాలి గాని 'నీకు అధికారం ఉండ కూడదు. అంతా ఒక్కసారే చెయ్యి' అంటే—ఏ గవర్నమెంటూ surrender చేయదు తనకున్న అవకాశాన్ని.

ఇక—"గవర్నరుగారికి రీజియనల్ కమిటీ అధికారాలు యిచ్చినాము. ఏదో రీజియనల్ కమిటీలో పాస్ చేసిపంపించాము. అది ఏమి చేస్తారో చూడాలి. మంత్రివర్గాన్ని ఆలోచించి చేస్తారో, లేక స్వంతంగా చేస్తారో"—అని అన్నారు. అది ఇంజనీరింగ్ కాలేజీ విషయం అనుకుంటాను.

అధ్యక్షా, మహాశయా! ఈ వేదికనుండి నేను చెప్పాను అదివం, "ఒక ఇంజనీరింగ్ కాలేజీ వరంగల్లులో పెడదామయ్యా! Central Engineering College తిరుపతిలో పెడదాం. దీనిలో మద్రాసువారికి, మైసూరువారికి, కేరళ వారికి అందరికీ సీట్లు ఉంటాయి. అక్కడయితే అందరికీ మధ్యగా ఉంటుంది. అక్కడ పెడదాం. అది Central College గా వుంటుంది. ఇక్కడ, వరంగల్లులో స్వంతంగా మనకొరకు ఒకటి పెట్టుకుందాం" అని నేను చెబితే నామైన ఏవేవో అభాండాలు వేశారు. అంతేకాదు. నాయుమండి శాసనసభ్యులు సంతకాలు చేసి పంపించారు. ఇక్కడ, వరంగల్లులో State College యిస్తామంటూంటే— అవసరంలేదు, Central College యిక్కడనే కావాలి అని వ్రాత పూర్వకంగా

యిచ్చారు. నా దగ్గర యింకా వుంది ఆ కాగితం. ఒక్క కె. వి. రంగారెడ్డి గారే దనుద్దుకున్నారు ఆ రహస్యం. "Central College యిక్కడవుంటే మన కేమి లాభం? మన college గనుక యిక్కడవుంటే నూటికి నూరసీట్లు మనకే ఉంటాయి. ఈ సెంట్రల్ కాలేజీ ఇక్కడవుంటే మనకొచ్చే గౌరవమేమిటి?" అన్నా రాయన. కాని 'రంగారెడ్డిగారూ, మీరు మాట్లాడకండి. నూరుసుంది సంతకాలు చేసి పంపించారు' అన్నాను. అందులో సుందరయ్యగారు మొదలైన పెద్దలంతా చేశారు సుందరయ్యగారిని నేను అడిగాను. 'ఏమయ్యా నువ్వుకూడా చేశావు.' అంటే 'ఏమోనప్పా, వారు చెయ్యమంటే చేశాను' అన్నారు. ఏదో ఆ రకంగా పోయింది. ఇప్పుడు నామైన మళ్ళీ ఆక్షేపణలు వేస్తే ఏమి లాభం చెప్పండి. "తెలుగు వాళ్ళకు వుండకూడదు యిక్కడ. మనకే వుండాలి అన్నిసీట్లు. ఎవరూ రావడానికి వీల్లేదు. కేరళనుండి స్టూడెంట్సు రావచ్చు, మద్రాసునుండి రావచ్చు, కాశ్మీరునుండి రావచ్చు, All India College కాబట్టి; కాని విజయవాడనుండి గాని, అనంతపూర్ నుండి గాని రావడానికిలేదు. ఏమిటిది? ఇదీ ఒక రాష్ట్రమేనా? మనం ఎట్లా కలిసివుంటాము? ఎవరో, దూరంగావున్న వారికి అవకాశంవుంది గాని, యిక్కడి ఆంధ్రుడికిలేదు అంటే—అంటుకే శ్రీమతి అమ్మన్న రాజాగారు ఒక దినం అడిగారు. 'ఏమండీ, ఆంధ్రులకు రీజియనల్ కమిటీ లేదా ? ఏమిటీఘోరం? మాకుకూడా రీజియనల్ కమిటీ పెట్టించండి" అని అడిగారామె. ఈ Regional Committee వుంటే, యివన్నీ జరుగుతూవుంటే వారికికూడా protection కావాలిగామరి. ఏదైనా తెలంగాణానుండి తెలుగువాళ్ళు తీసుకొని పోతుంటే రక్షించుకోనడానికే రీజయనల్ కమిటీగాని, 'మీకు ఏమీవద్దు, అన్నీ మాకే యివ్వండి' అంటే—యిది ఏమి సబబో, ఏ పెద్దమనిషి ఒప్పుకుంటారో నాకు తెలియదు. అందులో అది Central College శ్రీచెన్నారెడ్డిగారు వుత్తర్వు, సంజీవ రెడ్డి వుత్తర్వు చెల్లదక్కడ ఢిల్లీ ప్రభుత్వం ఖర్చుపెట్టి నడుపుతున్నది. మనంకూడ ఒకరినో, ఇద్దరినో మెంబర్సును పంపితే సంపవచ్చును. Board of Governors అని వేస్తారువారు. ఆ Board of Governors యీవూరిలో వుండరు. మద్రాసు, కేరళ, మిగతా రాష్ట్రాలలోని ఆఫీసర్లు యందులో వుంటారు. వాళ్ళు కూర్చొని select చేయాలి. అలాంటప్పుడు గవర్నరుగారు యిది న్యాయంకాదని అనుకుంటే దాంట్లో ఏమి తప్పు వుంది? గవర్నరుగారు న్యాయం చేస్తారు. అందులో న్యాయానికి యీాయన చాలా పేరుపొందిన వ్యక్తి. తప్పకుండాన్యాయం చేస్తారు. నాకు అనుకూలంగా చేయలేదు కాబట్టి న్యాయంకాదని శ్రీచెన్నారెడ్డిగారు అంటే నేనేమీ సమాధానం చెప్పలేను.

గదా ! మే మెక్కడనో ఆకాశం మీద బ్రతుకుతూ ఉంటే మాకు ప్రజలు తెలియక పోవచ్చు. 'goodwill of the people' complete గా పోయి ఉంటే శ్రీ సుబ్బరాజుగారు యిక్కడికి వచ్చి ఉండేవారు కాదు. మన డాక్టర్ అచ్యుత రామయ్యగారు యిక్కడికి వచ్చేవారే కాదు. పాపం, వారు రాక రాక ఒక తూరి వచ్చి యీ విధంగా ఆసుకోసడం పొరబాటు.

శ్రీ రాజలింగంగారు చెప్పిన దానికి నేను యిక్కడ చెప్పనక్కరలేదు. వారు, నేను చర్చించుకుంటాము. ఇదేమీ తగాదా విషయంకాదు. Services విషయంలో రూల్సు ఎట్లా ఉండాలి అనే విషయం.

శ్రీ సుదర్శన రావుగారు, గోపాల కృష్ణయ్యగారు, కృష్ణమాచారిగారు, ఇంకా చాలమంది చాల విషయాలు చెప్పారు. ఇప్పుడు నాకు ఎంతో time లేదు, లేకపోతే, అన్ని points కు సమాధానం చెప్పేవాడను.

శ్రీ జేజి కేశవరెడ్డిగారు వరంగల్ బ్యాంక్ విషయంలో చెప్పారు. వారు election లో ఓడిపోయి వచ్చిన తరువాత ఇంకా కోపంపోలేదు. ఎలక్షనుకు పోటీ చేసి, కష్టపడ్డారు. ఇదివరకు ఉన్నవారే ప్రసిడెంటుగా ఉండాలని చూచారు. అక్కడ ఓడిపోయి వచ్చి ఆ కోపమంతా నా పైన చూపిస్తే ఏమి లాభం ? ఎలక్షనులో వారు గెలిచి ఉంటే నేను ఇంకా ఎక్కువ సంతోషించి ఉండేవాడను. ఓడిపోయి, ఆ కోపాన్ని ఉద్రేకంతో ఉపన్యాసం ద్వారా నా మీద చూపిస్తే ఏమీ లాభం లేదు. మళ్ళా ప్రయత్నం చేసి గెలవమని మాత్రం చెబుతున్నాను.

శ్రీ నివాసరావుగారు తగిన సమాధానం ఇస్తుంటారు. అది అప్పుడప్పుడు ఉపయోగిస్తూ ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు సాధారణంగా చాల జాగ్రత్తగా మాట్లాడుతారు. ఈ సారి కొంచెం పొరబాటు పడ్డారు. "ఆఫీసరు కూడ రికమండ్ చేయకపోయినా ఒక పడిపోతున్న కంపెనీ వారికి లక్ష రూపాల అప్పు ఇచ్చారు" అన్నారు వారు. రహస్యంగానైనా నాకు వివరంగా చెబితే సరైన information తెప్పించి సమాధానం చెప్పుతానని వారితో నిన్ననే చెప్పాను. అయన తిరిగి ఇంత వరకు నాకు ఏమి ఇవ్వలేదు. ఎవరికిచ్చారో పేరు కూడ చెప్పలేదు. ఆఫీసరులు ఎవ్వరూ recommend చేయక ఎట్లా ఇస్తాము ? ఇండస్ట్రీస్ కు లోన్సు ఇవ్వడానికి ఒక కమిటీ ఉన్నది. ఒక కేసులో కమిటీ రికమెండ్ చేసింది. మరొక సందర్భంలో ఇండస్ట్రీస్ డైరెక్టరుగారు రికమెండ్ చేశారు. ఈ మధ్య మనం ఇస్తున్న అప్పులు చూస్తుంటే అప్పులకు అసలుకు కొంచెం కొంచెం వడ్డీ పెరుగుతూనే ఉంది. అప్పుడు వెళ్ళి తగ్గి [illegible]. వడ్డీ పెరుగుతోంది, [illegible] అప్పు పెరుగుతున్నది, అప్పు తగ్గుతుంది.

కాబట్టి ఇచ్చిన అప్పులు తిరిగిరావని క్రింది వారందరూ recommend చేసినా నేను reject చేశాను. నాకు తెలియకుండా మిగిలిన మంత్రులెవ్వరు అప్పునివ్వరు. ఇప్పుడు చిన్న పరిశ్రమలకు మంత్రి శ్రీ భగవంతరావుగారు. I do not think that it is so easily possible that if nobody recommended Government would give a loan. Committee recommend చేసి, ఆఫీసరులు recommend చేసి routine గా జరుగుతూంటే జరగాలే కాని అందరూ ఇవ్వవద్దు అంటే చుండూరు వెంకటరెడ్డిగారికి అప్పు ఇవ్వాలనే ఆపేక్ష నాకు ఎందుకు? Of all the people, I have nothing in common with Sri Chunduru Venkata Reddy, He is not a Congressman.

శ్రీ వెంకటేశ్వర్లుగారు తిరిగి నాకు ఇంతవరకు ఏమీ ఇవ్వలేదు. కాని వారి ఉద్దేశ మేమంటే... వీరిపైన బురద చల్లుదాము; అంతా కడుక్కుంటే కొంచెమైనా మెత్తుకోకుండా ఉంటుందా అని.

ఇక శ్రీఅచ్యుతరామయ్యగారు maiden speech చేశారు. వారు చాలా చక్కగా మాట్లాడారు. కాని 'loyalists' అనే పదం తీసేయాలన్నారు. ఎవరు loyalists? మనమంతా మన దేశానికి Loyalists- గవర్నమెంటు సర్వెంటు. N. G O అయినా మరెవరైనా గవర్నమెంటుకు loyal గానే ఉండాలి.

ఇంక, శ్రీఫెర్నాండజ్‌గారు, శ్రీ పి. వి. రాజేశ్వరరావుగారు మాట్లాడారు. శ్రీరామాచారిగారు 2, 3, ముఖ్యవిషయాలు చెప్పారు. అనంతపురం బార్డరు మైసూరుతో కలిసియున్నది. అక్కడ చెరువులలోని నీరు తగ్గిపోతున్నది; కొద్ది రోజులలో ప్రమాదం ఏర్పడుతుంది అని వారు చెప్పారు. మైసూరు ప్రభుత్వంతో వెంటనే సమాధానానికి రావాలని వారుకోరినారు. వారుచెప్పినది నిజమే. మేము ఈ విషయము ముందుగానే ఆలోచించాము. సంప్రదింపుల కోసం నేను, శ్రీ నరసింగరావుగారు బెంగుళూరు వెళ్లాము. నేను ఇతర పనులవల్ల వెంటనే తిరిగి రావలసివచ్చింది. శ్రీ నరసింగరావుగారు అక్కడవుండి అనంతపురం జిల్లాలోని చెరువులు, నీటిసరఫరా మున్నగు విషయాలు వారితో చర్చించారు. అక్కడి Chief Engineers, ఇక్కడి Chief Engineers కూడా యీ విషయమును బాగా study చేస్తామన్నారు. ఎక్కడైనా ప్రమాదాలుంటే మేము ఇద్దరం study చేసి మళ్ళీ మీటింగునాటికి ఒక రిపోర్టు ఇస్తామని చెప్పారు. ఆ రిపోర్టు చేరిన తరువాత మనం ఆలోచించవలసియున్నది. పైభాగంలో మైసూరు వారున్నారు. క్రింది భాగంలో మనం ఉన్నాము. వారి దయాదాక్షిణ్యాల మీద మనం ఉండవలసియున్నది. లేకపోతే తగాదా పెట్టుకోవలసివస్తుంది. తగాదాలు లేకుండానే సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారితో

స్నేహంగా వుండి యీ కార్యాన్ని సాధించుకొంటే మనకు లాభం ఉంటుందని కోరుతాను. లేకపోతే (ఢిల్లీకి) కేంద్రమునకు complaint ఇవ్వడం, కోర్టులలో దావాలు వేయడం మున్నగు పద్ధతులు వస్తాయి తగాదాలు పెట్టుకోవాలంటే ఇవన్నీ మార్గాలే కదా! తగాదాలు తెచ్చుకోవడం పెద్ద పనేమి కాదు; సులభంగానే తగాదాలు వస్తాయి. కాని, స్నేహపూరితంగానే యీ కార్యక్రమాన్ని సాధించుకోడానికి వీలుంటుందేమోనని ఆలోచిస్తున్నాము. కల్యాణదుర్గంలో విద్యుచ్ఛక్తి diesel set పెట్టారు. Diesel set కు బదులు line వేస్తే మంచిది అన్నారు. అయితే allotment ఎంత ఉందో చూడాలి. రెండింటికీ ఒకే ఖర్చయ్యేటప్పుడు diesel set కు 2 లక్షలు ఎందుకు ఖర్చుచేస్తున్నారో నాకు తెలియదు I hope the Irrigation Minister will make a note of this and give the necessary information to Sri Ramachary. 'నీరా సారాగా మారుతోంది' అని బ్రహ్మాండంగా ఏదో ప్రమాదం వచ్చినట్లుగా complaints వస్తున్నాయి. "నీరా త్రాగితే నష్టం ఏమిటి" అని శ్రీ రామాచారి గారన్నారు. ప్రభుత్వంలో ఉండి, ప్రజలను రక్షించవలసిన మనం కల్లుదుకాణాలు పెట్టకూడదు కాని, ఎవరో నీరాపాపు పెడితే మరెవరో, కొందరువెళ్ళి త్రాగితే ఏమి ప్రమాదం వచ్చింది ? ఈ విషయం శ్రీ రామాచారిగారు సాహసంగా చెప్ప గలిగినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. నీరా త్రాగాడని గోరంతను కొండంతలు చేయడం ఎందుకు ? కొంప అంతా మునిగిపోయినట్లు, దేశానికంతకూ ప్రమాదం వచ్చినట్లు ప్రచారం చేయడం ఎందుకు? నీరా త్రాగుతున్నారు, నిజమే. ఒక గంట ఆలస్యమైనది, పులిసింది అనుకోండి త్రాగితే ఏమి ? దొంగసారా త్రాగడంకన్నా Law break చేయడంకన్నా కల్లు అంగళ్లు తెరిస్తే, త్రాగి వీధిలో తందనాలాడి తగాదాలు పెట్టుకోవడం కన్నా నీరా త్రాగినారని గౌరవంగా చెప్పుకోడం మేలుకదా ! పెద్ద ప్రమాదం ఏమి వచ్చింది? I am really happy శ్రీ రామాచారిగారు real point ను విశదీకరించారు.

"గవర్నరుగారు తెలుగులో మాట్లాడకపోవడం విచారకరం " అని శ్రీ గంగారెడ్డి గారన్నారు. తెలుగులో మాట్లాడాలంటే గవర్నరుగారు తెలుగువారై ఉండాలికదా! గవర్నరుగారు తెలుగువారు కాకుండా ఉంటేనే తెలంగాణ - ఆంధ్ర......అనేవి వచ్చినప్పుడు ఇద్దరికీ common friend గా తగుసలహా ఇవ్వ గలుగుతారు. తెలుగువారే గవర్నరుగా కావాలని ఎందుకు కోరుకోవాలి? బయటి వారే గవర్నరుగా వస్తే బాగుంటుందని నా ఉద్దేశం. అందులోను, మన గవర్నరు గారు ఋషివంటి మనిషి. న్యాయానికి ఒక్క అంగుళంకూడ ప్రక్కకు తప్పకుండా పోవాలని ప్రయత్నించే మనిషి.

హరిజనులకిస్తున్న scholarships తగ్గించారని శ్రీ మహేంద్రనాథ్ గారు చెప్పారు. వారి ఆదాయాలతో నిమిత్తం లేకుండా ప్రతివారికీ scholarships

ఇవ్వాలంటె ఎట్లా? పెనుబాటు పెరుగుకోదాని? ఎక్కువ లేదు అంటే ఇవ్వవచ్చు కాని; వేయి రూపాయల ఆదాయం వచ్చేవారికి కొడుకైనా సరే పరిమితమైనది కాబట్టి scholarship ఇవ్వాలంటె ఎట్లా? పెద్ద ఉద్యోగంలో ఉన్నవారి పిల్లలకు, కలెక్టరు పిల్లలకు, Mill owners పిల్లలకు—వారు హరిజనులైతే కాబట్టి scholarships ఇవ్వమనడం న్యాయం కాదు. Poor people కు సహాయం చేయాలనేది మన సిద్ధాంతం. అందువల్లనే 300 రూపాయల లోపు ఆదాయం తెచ్చుకొనే వారి పిల్లలను విద్యార్థులను—హరిజనులైనా ఎవరైనా — scholarships ఇవ్వాలని నిర్ణయించాము. హరిజనులమని పేరు పెట్టుకొని scholarships పొందాలనిచూస్తే హరిజనుల పైన ఉన్న sympathy పోగొట్టుకొంటారని నేను చెబుతున్నాను. ప్రభుత్వం పేదవారికే సహాయం చేస్తుంది కాని, ధనవంతులకు కాదు. తెలంగాణాలో పొరపాటు స్థితి ఉంటే దానిని మనం సరిద్దాం. 300 రూపాయల లోపు income వచ్చేవారికి—వారు ఏ కమ్యూనిటీ వారైనా సరే—నిదానంగా యీ సహాయం ఇవ్వాలనేది ప్రభుత్వోద్దేశం. ధనవంతులు, 100 ఎకరాల భూమి ఉన్నటువంటివారు ప్రభుత్వం పేద హరిజనులకిచ్చే సహాయం తీసుకోవడం వల్ల హరిజనులకే నష్టం వస్తుంది కదా! హరిజనుల scholarships కోసం కొంత fund allot చేస్తాము. అందులోనుంచి ధనవంతులు కొంతమంది కలిసి ఏ 4 వేల రూపాయలో తీసుకుంటే ఆ హరిజనులనుంచి లాక్కొన్నట్లు కాదా? పేద హరిజనులకోసం ఖర్చు చేయవలసిన డబ్బును ధనవంతులకోసం ఖర్చుపెట్టడం ద్వారా పేదహరిజనులకు ద్రోహం చేసినవారమే అవుతాము. ఇప్పుడు చేసినది చాలా న్యాయమైన మార్పు. చాలా అత్యవసరమనుకొని అట్లాచేశాను. ఈ విషయం గురించి చాలమంది శాసనసభ్యులు వచ్చి నాకు చెప్పారు కాని ఇది న్యాయమని నాకు తోచినది. కనుక దీనిని మార్చడానికి వీలులేదు. మార్చదలచుకోలేదు. పేద హరిజనులకు సహాయం చేయాలనే అందరి అభిప్రాయంకూడ.

శ్రీ విశ్వేశ్వరరావుగారు బెజవాడ మున్సిపాలిటీకి notice ఇచ్చారని ఏదో చెప్పారు. ('Challenge' అన్నారనుకోండి నాకు ఇప్పుడు ఆయనతో తగాదా ఎందుకు?) మునిసిపాలిటీ విషయం ఏమి చేయాలి? అందులో ఒక పార్టీలేదు, మెజారిటీ ఉండదు, budget కాని, ఒక్క తీర్మానంగాని pass కాదు సమావేశమయినప్పుడల్లా యుద్ధమే. ఆమున్సిపాలిటీని supersede చేయడంవల్ల నాకేమైనా గౌరవం ఉందా? ఈ ప్రభుత్వానికేమైనా ఘనతవస్తుందా? ఈవిషయం నేను చైర్మన్‌గారిని అడిగినాను. Supersede చేయాలనే ఉద్దేశం మాకు లేదు. కాని అక్కడ ఒక్క తీర్మానంకూడ pass కాదాయెను. కొట్లాడుకోవడం, లేచిపోవడం మాత్రమే జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితులలో ఆ మున్సిపాలిటీని ఏవిధంగా [illegible]ంచమంటారో చెప్పండి అని డిపార్టుమెంటువారు వచ్చి అడిగితే కలవంతం [illegible] విచారణపూర్వకంగా పెట్టినాను, దీనికేమైనా

మార్గం ఉంటే చెప్పమని నేను చైర్మనుగారిని అడిగాను ఆయనేమీ కమ్యూనిస్టు చైర్మను కాదు. ఆయన ఇరుపక్షాలవారి మధ్య పడుతున్న బాధ ఇంత అంత కాదు. ఈ పదవి త్వరగా పోతే మేలు అని వారే అనుకోవాలి "బాబూ నన్ను రక్షించు" అని కోరుకోవలసిన పరిస్థితి వచ్చింది, దానికి challenge అంటే ఏమి లాభం!

బుడమేరు స్కీము..... పాతవి ఎన్నో తెచ్చి లేవనెత్తారు శ్రీ [illegible] రెడ్డి గారు మాట్లాడుతూ మెడికల్ ఆఫీసర్లు తక్కువగా ఉన్నారని వారు పల్లెటూళ్లలో ఉండాలని చెప్పారు. దానిని ఎవరమూ కాదనము. శ్రీ రంగయ్యగారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు, పోలిటెక్నికులు ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. చాలా సంతోషం.

ఇక వరదల విషయం. ఈ విషయమై పశ్చిమ గోదావరిజిల్లా శాసన సభ్యులందరూ మాట్లాడారు. అక్కడకు నేనే పోయి ఉండవలసినది. ఆ దినం నేను ఢిల్లీలో ఉన్నాను. ఉధృతంగా వరదలు వచ్చినాయని ఢిల్లీలో పత్రికలలో చదువుకున్నాను. వస్తూనే నేను శ్రీ రంగారెడ్డిగారు మాట్లాడుకున్నాము. ఆదినం గవర్నరుగారి ప్రసంగం ఆ రోజు నుంచి నేటి వరకు నేను మీమధ్య కూర్చుని చర్చకు సమాధానం చెప్పవలసి ఉంది. అదీ కాక అందరము వదలిపెట్టుకొని పోయి చేసేది ఏమి ఉంది? శ్రీ రంగారెడ్డిగారు వెళ్లారు, [illegible] ఒక రోజులో రాగలరని అనుకున్నాము. రెండు రోజులుండి వస్తామని అన్నారు. [illegible] అంతా detailed గా study చేసి వచ్చారు. ఏమైనా చేసేది వెంటనే జరగాలని మా ఉద్దేశం. ఇక్కడకు వచ్చి కూర్చుని రిపోర్టుల కోసం wait చేస్తూ రిపోర్టులు వచ్చిన తరువాత ఉత్తరువులు చేయాలని మా ఉద్దేశం కాదు. On the spot ఎవరైనా పోయి చేయాలని మా ఉద్దేశం. గవర్నరుగారి ఉపన్యాసంవల్ల అందరము పోలేకపోయాము. మా అందరి తరఫున రంగారెడ్డిగారు పోయారు; చూచి వచ్చారు. రేపు [illegible] తేదీన [illegible] వారి అనుమతి అయితే ఇక్కడ డిబేటు చేసుకుంటాము. ఇచ్చిన relief గురించి చెబుతాము. ఇంకా ఏమైన ఇవ్వాలంటే ఇస్తాము. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా ఉండకపోతే ఎప్పుడుంటాము; అండగా ఉండడానికి [illegible] ఏమీ లేదు. తప్పకుండా relief ఇస్తాము. శ్రీమతి అమ్మన్నరాజాగారు మొదలైనవారందరు చెప్పారు. ఈ విషయమై వారికి నేను హామీ ఇస్తున్నాను. Partition వల్ల వచ్చే సమస్యలను గురించి శ్రీ రంగనాథ ముదలియార్ గారు చెప్పారు. సమస్యలు చాలా ఉన్నాయి. రంగనాథ ముదలియార్ గారు చెప్పినట్లు సానుభూతితో రెండు రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఈ సమస్యలను పరిష్కరించుకోగలరనే నా ఉద్దేశం. తగాదాలు వస్తాయి, రాకుండా పోతాయా? అంత మాత్రంచేతనే తగాదాలను ఉధృతంగా పెంచుకోకుండా సమస్యలను పరిష్కరించుకోవాలి. [illegible] తిరుత్తణి పోతుందనే విచారం [illegible]. కొంత భాగం పోవలసివచ్చింది. [illegible] చెప్పారు. మనకు కూడా కొంత వస్తోంది. [illegible] మనకు వస్తోంది. వస్తోందనే సంతోషమూ లేదు. [illegible] ఒక్కటే విచారం [illegible]

తోంది. ఈ ఊరుపోతేపోయె; రంగనాథ ముదలియార్ గారివంటి మనిషి పోతున్నాడనే నాకు విచారము. ఇంతకు పూర్వము ఆయన నాకు కొద్దిగా తెలుసును. కాని ఈ అయిదేండ్లలో వారితో పరిచయం ఏర్పడింది. వారినిగురించి ప్రత్యేకంగా చెప్పడం బాగా ఉండదు. We are sending a first-class gentleman to Madras. He is an asset to Madras. మా ప్రాంతమైన తిరుత్తని లాభంగా ఉండకపోవచ్చును కాని-we are contributing the best man of the district. ఆయన ఎంతో పెద్దమనిషి. వనిపించుకొన్నారు. అందరితో స్నేహంగా ఉంటూ......ఆకర్షణ మనిషిలో. నాదగ్గరకు ఎప్పుడూ ఈ పని కావాలని రాలేదు. ఆయనను చూస్తేనే సంతోషం కలిగేటట్లు ఎప్పుడైనా వచ్చి, once in six months, అయిదు నిమిషాలు... that is enough; అంత attractive గా ఉన్నారు. ఇటువంటి వారిని మన రాష్ట్రంనుంచి మద్రాసు పంపాలంటే కష్టంగానే ఉంది. వారు చిత్తూరులో లాయరు. 'మీరు చిత్తూరులోనే ఉండండి. ఈ రాష్ట్రంమీదే; మరల ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు రావాలి, అని నేను వారిని కోరుతున్నాను. ఆవిధంగా చేయండి.

శ్రీ పి. రామాచార్యులు: మరొకరెవరైనా పోయేవాడుంటే పంపిస్తాము.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: తగాదాలు వస్తాయి. వారి పేర్లు చెబితే. చాలా మంది ఉన్నారు పంపాలంటే.

శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు చెప్పారు — 'మాకు కాలేజీలున్నాయి; హైస్కూల్సు 'దండి' గా ఉన్నాయి; పోలిటెక్నికలు వంటివి కావాలి' అన్నారు. I entirely agree with him. ప్రభుత్వం ఆధోరణిలోనే పోతుంది. ఎవరైనా ఆర్ట్సు కాలేజీలు పెడదామంటే encourage చేయడంలేదు. ఎందుకు ఈ ఆర్ట్సు కాలేజీలు; ఏమి లాభం? ప్రతిజిల్లాకు ఒక పోలిటెక్నికును పెట్టాలనే నిశ్చయానికి వచ్చాము. కాని ఎవరికి ముందు వస్తుందంటారా, 'మేము contribution ఇస్తాము; ఈ రెండు లక్షలు యిస్తాము; పెట్టండి" అని ఎవరు అంటారో వారికి ముందు ఇస్తాము, కడప జిల్లా ధనవంతమైన జిల్లా కాదు. శ్రీకాకుళం జిల్లాలో సగం average rainfall — comparatively poor district. ఆజిల్లాలోని ప్రొద్దుటూరులో పోలిటెక్నికు పెట్టాలంటే విద్యామంత్రిగారు చెప్పలుపిండి మూడులక్షలు వసూలుచేశారు జిల్లాకు ఒక పోలిటెక్నికును పెట్టాలనే నిశ్చయానికివచ్చినప్పటికి, కొంచెం ఉత్సాహంగా ముందుకువచ్చి, 'మేము కూడాకొంత contribute చేస్తాం' అన్నవారికి ముందువస్తాయి, నిజాంబాదులో ఒకటి పెడుతున్నాము. రాజాసాహెబ్ వనపర్తి కొంత ఆస్తి contribute చేస్తున్నారు; కాబట్టి అక్కడ పెట్టాలని నిశ్చయించుకున్నాము. ఎక్కడనుంచి అయితే encouragement వస్తుందో అక్కడ పనిజరుగుతుంది. అది న్యాయం, it is fair. [illegible] దొరగారు అనుకుంటే పెద్ద పనికాదు. శ్రీకాకుళం జిల్లా పక్షన

అందరు అష్ కొని ప్రయత్నం చేస్తే, next Juneలో we can start a Polytechnic for Srikakulam. It is not at all difficult. Let us make an attempt now about it. శ్రీకోదండరామిరెడ్డిగారు మాట్లాడుతూ, 'సోమశిల ప్రాజెక్టు రాదు లెండి; కావలి కనుపూరు కాలువనైనా ఇవ్వండి' అన్నారు. సోమశిల ప్రాజెక్టురాదని ఎందుకంటారు? ఏదీరాదని మన మనస్సులో ఉండకూడదు. Let us make an attempt. ఇప్పుడు—తక్షణమే—ఈ దినమే రావాలంటే రాకపోవచ్చును. ఎందుకు రాదు సోమశిల ప్రాజెక్టు; అదీ సాధిస్తాం. శ్రీశైలం ప్రాజెక్టు రావడమే తటస్థిస్తే కృష్ణ నీరు పెన్నారులో కలిస్తే, సోమశిల ప్రాజెక్టు రాకుండా ఎక్కడకు పోతుంది? అదీ వస్తుంది. అన్నీ మన generation లోనే, మనమే, సాధించాలంటే కాదు. We are building the nation for the future. మనం కట్టే నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాని స్థాపించే కళాశాలలు కాని—వీటి ఫలితం మనకే ఉంటుందని కాదు. We are building up for the future. సోమశిల ప్రాజెక్టు వస్తుంది – as a part of Srisailam project it will be implemented. కావలి - కనుపూరు కాలువ గురించి ఎందుకు బాధ; రాదని ఎందుకు అనుకుంటారు? అధ్యక్ష మహాశయా, మీకు తెలుసును. దీనిని మన ప్రభుత్వం recommend చేసి పంపినదని. 'This is part of the Nagarjunasagar project; దీనిని అందు తీసి కొనండి; ఎపుడో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, 15 సంవత్సరాలు తరువాత, తీసుకుంటామంటే ఏమిలాభం; నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఖర్చుచేసే డబ్బులోనే దీనికి ఇవ్వండి, అని నాగార్జునసాగర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వం recommend చేసి పంపాము. ఇప్పుడే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు డబ్బు చాలడంలేదు; ఇదికూడా ఖర్చుచేస్తే ఎట్లా అంటున్నారు. Luckily for us ఇపుడు శ్రీగోపాలరెడ్డిగారు ఆర్థికమంత్రిగా ఢిల్లీలో ఉన్నారు. శ్రీకోదండరామరెడ్డి గారు, నెల్లూరునుంచి వచ్చిన శ్రీసుబ్బారెడ్డిగారు, ఇతర శాసనసభ్యులు ఈవిషయంలో ఏకగ్రీవంగా ఉన్నారు. ప్రభుత్వం సంపూర్ణమైన సహకారం ఇస్తుంది. కలిసి పని చేసి వీలైనంత త్వరలో సాధించుకోవాలే కాని ఎట్లా వస్తుంది, ఇంకా రాలేదే, వస్తుందా-ఇలాంటి అనుమానాలు పెట్టుకుంటే ఏమీ చేయలేము. ధైర్యంగా ఉత్సాహంగా ఉండాలని నెల్లూరు శాసనసభ్యులకు చెబుతున్నాను. శ్రీవెంగళరావు నాయుడుగారు ఒక గ్రామంకూడా electrify కాలేదన్నారు. విద్యుచ్ఛక్తి మంత్రిగారు ఇక్కడ కనబడడంలేదు. తప్పకుండా శ్రీవెంగళరావునాయుడుగారి అభిప్రాయాన్ని వారి ఒకటిరెండు గ్రామాలనైనా electrify చేయడం న్యాయం అని నా ఉద్దేశం. ఇంత వేగంలో electrification జరుగుతుంటే, తెలంగాణా రోడ్ల వెంబడి విద్యుచ్ఛక్తి వేగంగా పోతుంటే, శ్రీవెంగళరావునాయుడుగారి నియోజక వర్గానికి రాలేదంటే నేను కూడా విచారపడుతున్నాను. చిత్తూరులో ఒక పాలీ

చెక్కికు కావాలట! అన్నీ తిరుపతిలోనేనా అంటున్నారు, ఢిల్లీలో పెడితే ఆంధ్ర రాష్ట్రంలో లేదు అంటారు. ఆంధ్రరాష్ట్రంలో పెడితే రాయలసీమలో లేదు; తెలంగాణాలోలేదు; సర్కారులోలేదు అంటారు. ఆయన ఊరిప్రక్కన—ఆయన ఇంటి ప్రక్కనేనండి; కోపంవచ్చి ఎగిరితే అక్కడకు పోయి పడతాడు—40 మైళ్ళలో అన్నీ తీసుకుపోయి పెడుతుంటే మాఊరిలోలేదు అంటాడు ఏమి చేసేది? Wher is the limit ? ఇండియా, Province region — ఆంధ్ర, తెలంగాణా, సర్కార్లు అని – తరువాత జిల్లా, తాలూకా, ఊరు! తిరుపతిలోనే అన్నీ పెట్టే బదులు చిత్తూరులో పెట్టకూడాదా అని; ఇంతే ఆయన అనేది. విశ్వవిద్యాలయం ఉన్నచోట ఇటువంటివి development కావలసి ఉంటుంది, తిరుపతి చిత్తూరులో భాగమే ప్రక్కనేఉంది. శ్రీచెంగలరావునాయుడుగారు కానిచిత్తూరు జిల్లాకుచెందిన ఇతర శాసనసభ్యులు కాని ఇదే ధోరణిని తీసుకుంటే తిరుపతికి damage చేసిన వారవుతారు; తిరుపతి విశ్వవిద్యాలయానికి damage చేసిన వారవుతారు. ఎంత పిచ్చిగా చెప్పాడో చూడండి! తిరుపతి డబ్బు అంతా రాష్ట్రానికంతకూ రావాలట! రాష్ట్రానికంతకూ వెడితే చిత్తూరుకు ఎట్లా వెడుతుంది; శ్రీకాకుళం ఎందుకు పోకూడదు? ఆదిలాబాదుకు ఎందుకు పోకూడదు? ఆయనకు తోచనేలేదు. చిత్తూరుకు కావాలని ఈ argument పెడితే ఈ argument ఎంత wide గా పోతుందో, తిరుపతికే రాకుండా పోవచ్చునని శ్రీచెంగల్రావునాయుడుగారికీ తోచలేదు. ఆయన ఇలాంటి పొరపాటు argument నే పెడుతూంటాడు.

శ్రీలక్ష్మణదాసుగారు వంశధారా ప్రాజెక్టు విషయం, ఇంకా ఇతర విషయాలుచెప్పారు. కనీసం బరాజ్ అయినా కట్టండి అన్నారు I think— మా ఆలోచనకూడా ఆ విధంగానే ఉంది. ప్రాజెక్టు కట్టడం ఆలస్య మవుతుందేమో; రిజర్వాయరు కట్టేలోపల సింగడివద్దనో గొట్టవద్దనో బరాజ్ నైనా కట్టకంటే మంచిదేమో చీఫ్ ఇంజనీరుగారితో చర్చించాము. P. W. D. మంత్రిగారు ఆలోచించి ప్లానింగ్ కమీషన్ వారి అనుమతితీసికొని ఏమైనా చేయడానికి వీలైతేచేస్తారు. ఇంకా చాలా విషయాలు చెప్పారు. శ్రీమతి అమ్మన్నరాజాగారు rebellious rivers ను control చేయాలన్నారు. రివర్సే కాదండి, మనుష్యులు కూడా rebellious గా ఉంటారు; కొన్నాళ్లకి control అవుతారు. చిన్నతనంలో ఉండే rebellious nature నాకు యిప్పుడు ఉందంటారా? నేను చిన్నప్పుడు చదువుకుంటూ ఉండే రోజులలో కొంచెం అల్లరిగా ఉంటిని, మిద్దెపైనుంచి పడ్డాను, తుపాకితో కాల్చుకున్నాను. ఎప్పుడో చచ్చిపోవలసినది - అన్నీ accidents జరిగినాయి నా life లో అప్పుడున్నంత ఓపిక యిప్పుడుందా? గంటన్నర సేపయి నిలుచునేసరికే అప్పుడే కాళ్ళు నొప్పుతున్నాయి. ఆ rebellion పోయింది, అంతా పోయింది. Cool down అయిపోయాము. కాబట్టి rivers కూడా అంతే. కృష్ణానది ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కడుతున్నాం. శ్రీశైలం ప్రాజెక్టుకి

rebellion ఏముంది పాపం — బయటికి పోవడానికి దారిలేకపోతే rebellion ఎక్కడుంటుంది? Therefore every river is going to be controlled. వాటిని హద్దులో పెట్టేస్తాం. మనకు ఉపయోగపడేటట్లు పెట్టేసుకుంటాము. అది మన ఆశయం. తప్పకుండా అలాగే చేసుకుంటాం. దానికి సందేహం లేదు. There are no two opinions about it. But it takes time. మనుష్యులు ఎట్లా పెద్దవాళ్ళయి వయస్సుమీరి, grow అయి, అనుభవమైన తరువాత control లోకి వస్తారో ఆ విధముగానే rivers కూడా కొంచెం, కొంచెం control లోకి వస్తాయి. Drainage schemes తీసుకోండిఅన్నారు. దాని గురించి కూడా శ్రీ కళా వెంకటరావుగారు చెబుతూ ఉండేవారు: "Brother, కావలసివస్తే drainage schemes కి ఎకరానికి ఒక రూపాయి చేసుకో. మాకు drainage కి మొత్తం allot చెయ్యి. Drainage tax ని drainage కే ఖర్చు పెట్టాలి. ఇంకొక పనికి ఖర్చు పెట్టకూడదు. అప్పుడు రైతులు సంతోషంగా యిస్తారు" అని ప్రతి తూరి చెబుతూ ఉండేవారు. పాపం వారి కలాంటి ఉద్దేశాలు చాలాఉండేవి. మేముసాహసించి యేమీ అనలేకపోతున్నాము. అది ఉండనీ, లేకపోనీ drainage schemes తీసుకుంటున్నాము. ఉప్పుటేరు drainage schemes కి 60 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నాము కదా! బుడమేరు bunds వేయడానికి కూడా అంతే ఖర్చు పెడుతున్నాము. ఈ తూరి ఎర్రకాలువపైన reservoir sanction చేశాము. తమ్మిలేరుకూడా కొంచె రగా తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. ప్లానింగు కమీషనువారు ఇవ్వకుండా యేమి చేస్తారు? ఎర్రకాలువ, తమ్మిలేరు, బుడమేరు, ఉప్పుటేరు స్కీములు పూర్తిచేస్తే వరదబాధలు తగ్గిపోతాయి. ఉప్పుటేరు sanction చేస్తేనే లాభం లేదు; బుడమేరు sanction చేస్తేనే లాభంలేదు; ఎర్రకాలువ యీ తూరి sanction చేశాము; అంతలోపలనే యేమీలాభం లేదు — Sanction చేసినవి పూర్తికావాలి. We have to suffer this agony for another four or five years. That is the outer limit and I am sure we are going to give relief to the flood-affected areas. ఇక, Medical Colleges లో 50% సీట్లు స్త్రీలకు కావాలన్నారు. ఎన్నాళ్లుగా Medical Colleges లో చదివిస్తున్నామో యిప్పుడు నాకు 8 మంది లేడీ డాక్టర్లు కావాలంటే దొరకడంలేదు, అధ్యక్షులవారూ. Sanctioned places అన్నిటిలో Woman Medical Officers లేకపోవడంవల్ల ఖాళీగా ఉన్నాయి, ఎంతమందికైనా reservation యివ్వవచ్చు కాని అయ్యనగారే answer చేశారు, అధ్యక్షా, మహాశయా. He has not only demanded something but also answered it. ఆడవాళ్లకు seats యిస్తే పెళ్లి చేసుకొని వెళ్లిపోతారని వారే చెప్పారు. పెళ్లిచేసుకొని వెళ్లిపోకపోయినా

చదువుకొని pass అయిన తరువాత కూడా వారికి కష్టమే It is very difficult for them unless they marry a doctor. డాక్టరు పరీక్ష ప్యాసయిన ఒక అమ్మాయి ఒక Advocate ను పెళ్లి చేసుకుంటే Advocate హైదరాబాదులో ఉంటాడు. అందరూ హైదరాబాదులో ఉంటామంటే మాగతి యేమికావాలి? కాబట్టి ఎక్కడికో పోవాల్సి, ఒక డాక్టరు యొక్క భర్త కలెక్టరుగా ఉంటాడు. ఆయన పోయినట్లల్లా ఆమె పోవలసినదే కదా. పాపం! ఇలాంటి యిబ్బందులన్నీ వాళ్లకున్నాయి పాపం. It is not as though they have no difficulties. They have their own problems. అవి ఎట్లా solve చేయాలనేది తోడదము లేదు కిందట ఉపన్యాసము నేను శ్రీ నచార్ గారు కర్నూలుకు పోయినప్పుడు girls college లో నేను Fundamental గా చెప్పాను. Teaching and medicine should be the monopoly of girls. అంతేగాని మిగిలిన ఉద్యోగాలకు రావడం మంచిది కాదు చక్కటి అమ్మాయిలు 'I beg to submit', 'I beg to submit' అంటూ files ఊరికే వ్రాస్తూపోతూంటే నాకంతో విచారముగా ఉంటుందని చెప్పాను కర్నూలు కాలేజీలో.

Legislators' Hostel గురించి చెప్పారు. పోస్టు పెద్దలు. లక్ష మందికి ప్రతినిధులు. వారంతా కష్టపడుతూ ఉంటే మాకేమైనా సంతోషంగా ఉందా. House Committee లో పెట్టి యేమేమి కావాలో report యివ్వండి. దానికి లక్ష రూపాయలలో పదివేలో యివ్వడం ప్రమాదం యేముంది? Why don't they do that Concrete గా మాకిది కావాలని రిపోర్టు యివ్వండి. House Committee ఉంది అధ్యక్షులవారికి గూ. Let them sit and give me a report in ten days. I assure you that I will take steps before the end of this month ఇంకేం? వారిని నల్లులకు, చీమలకు, దోమలకు వాడేసి పని చేయాలని కాదు. నాకు concrete గా proposals కావాలి ఊరికే ఉపన్యాసము చేస్తిరి. "బాగుండాలి" అని వారంటే, "అయ్యో బాగుండాలనే" అని నేను అంటాను. వారూ, మేము వెళ్లిపోతాము మళ్లీ వారక్కడకు పోయి తిట్టు అంటూ ఉంటారు. మేము యిళ్లకు పోతాము. అట్లా కాకుండా Let the House Committee sit and propose 'These are the improvements which are necessary for the Members' I will see that orders are issued at least in August.

మిస్టర్ స్పీకర్: రిపోర్టు పంపో, యిచ్చారు.

శ్రీ యన్. సంజీవరెడ్డి: నాకు తెలియదు చేసింకా చూడలేదు, ఎవరూ చెప్పని ఒక విషయం శ్రీ బాగారెడ్డిగారు చెప్పారు మిగిలిన వారికి ధైర్యము చాలక చెప్పలేదని నా ఉద్దేశము. N. G. Os. విషయములో యేమంటే

యేమో ? ఏం, న్యాయమని తోచినప్పుడు కూడా అనడానికి చాలా సంకోచిస్తున్నారు. చాలమందికి అది న్యాయమని తెలుసును తెలిసినా కూడా సంకోచిస్తున్నారు. ఒక్క శ్రీ భాగారెడ్డిగారు మాత్రమే చెప్పారు. మన రాష్ట్రానికి వచ్చే మొత్తంలో 50 percent of the amount salaries క్రింద యిస్తున్నారు. What is the percentage of the people ? 1% . One percent of the people are taking 50%. పన్నులిస్తున్న రైతాంగానికి పల్లెటూరివారికి తెలియదుగాని తెలిస్తే పని ఖ్యామం తిని మొదలుకొని క్రిందివరకు రాళ్లతో కొడతారు, 320 లక్షలమంది ప్రజానీకం రాష్ట్రము లో ఉంటే ఒక లక్ష మందో రెండులక్షల మందో చదువుకునేవాళ్ళని మనం అనుకొని యిక్కడవచ్చే రాబడిలో సగం మొత్తాన్ని పంచేసుకుంటే—కమ్యూనిస్టులు మామూలుగా "I. C S. వారికి ఎందుకిస్తారు ? I A. S. వారి కెందుకిస్తారు ?" అని ఉపన్యాసములుచేస్తూ ఉంటారు, అధ్యక్ష మహాశయా I. C. S. లు ఎంతమంది ఉన్నారు ? 8 మంది ఉన్నారు. I A. S. లు ఎంతమంది ఉన్నారు ? Maximum 150 మంది ఉంటే ఉండవచ్చు. I. A. S. Collector అయితే ఆయన జీతం ఎనిమిది వందల రూపాయలే. అదికూడా communist standard కి లోపలనే ఉంది వేయి రూపాయలో రెండువేల రూపాయలో అయితే ఫరవాలేదని వారే ఒప్పుకున్నారు. ఆ standard లోపలనే ఉంది. The new I.A.S. scales are not so very tempting. చక్కగా హోటలు పెట్టి వ్యాపారం చేసుకోగలిగిన తెలివి ఉన్నవాడు ఎవడూ I. A. S ఉద్యోగానికిరాడు. "అదెందుకయ్యా, తగాదాలేకుండా యిక్కడ ఉందాము" అని secretariat లోకి రావాలిగాని ఆర్థికంగా గిట్టదు; ఏదో service motto తోనో వస్తే రావాలి తప్ప యిప్పుడు మనం యిస్తున్న scales of pay కి no man with any desire for money will be tempted to come into it. ఏమి మిగులుతుంది ? 800 రూపాయలు కలెక్టరుకిస్తే యీ high cost of life లో యేమీ మిగిలించుకోలేడు. కాబట్టి వాళ్ళమైన కాదు. Cheap popularity కి మంత్రుల జీతాలు 500 రూపాయలు చేసుకోమంటున్నారు. 500 రూపాయల చొప్పున 11 మంది తగ్గించుకుంటే నాలుగువేల రూపాయలో అయిదువేల రూపాయలో మిగులవచ్చు, అది కాదు. ఏమయినా కానివ్వండి scales of pay కి 50% of the revenue పోతున్నది. ఎవరేమి అడిగినా డబ్బు లేదంటాము. కాలువ రిపేరు చేయమంటే డబ్బులేదంటాము. విద్యుచ్ఛక్తి యియ్యవయ్యా అంటే డబ్బు లేదంటాము. Thermal station పెడితే రాయదుర్గమునుండి లైను వేస్తే ఎన్నో ఊర్లకి విద్యుచ్ఛక్తి వస్తుందని అడిగితే allotment లేదని శ్రీ రామాచార్యులు గారికి సమాధానము చెబుతాము. ఇవన్నీ చెప్పుకుంటూ, చెప్పుకుంటూ, చెప్పుకుంటూపోయి 50% of the

amount for a couple of lakhs of people in the state is something unimaginable. ప్రజలకు తెలియదు; అమాయకులుగా ఉన్నారు. ఇంకా పాపం చదువుసంధ్యలు లేవు. వారికి లక్ష అంటే యేమిటో కోటి అంటే యేమిటో తెలియదు. They do not know the differenc between a lakh and a crore. అలాంటి వారున్నారు కాబట్టి అమాయకమైన ప్రజానీకంపైన మనం ఏదో చేయగలుగుతున్నామే కాని — In the democracy if they know the truth, the naked truth they will drive us out, all of us. "మీ రాజ్యమూ వద్దు. మీ పరిపాలనా వద్దు. మీ గుమాస్తాలు వద్దు. మీరు వద్దు మేము బ్రతుకుతుంటాము బాబూ మమ్మల్ని విడిచి పెట్టండి" అని సమాధానం చెబుతారు. ఆ naked truth శ్రీ బాగారెడ్డిగారు చెప్పినందుకు ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను. He has the courage to say that and I am glad about it. ఇక శ్రీ రంగనాథ మొదలియారు గారిని అప్పుడే అభినందించాను శ్రీ వెంకటరెడ్డిగారు చెప్పారు. శ్రీ పేట బాపయ్యగారు, శ్రీ మౌలానాసాహెబుగారు ముఖ్యమైన విషయాలు చెప్పారు అవన్నీ note చేసుకున్నాను. ఏమయినా ఉంటే యిప్పుడే కాదు కదా ఎప్పుడుచెప్పినా వింటాను, చేయడానికి సిద్ధంగా ఉన్నాను. చేయాలనే మీ ఆపేక్ష. అందుకే targets పెట్టుకున్నాము మళ్ళా శాసన సభ్యులుగా ఉంటామో ఉండమో తెలియదాయె. " ఈ 2½ years లో what is our achievement? ఏమి చేస్తాం యీ 2½ years లో" అనే ధోరణిలో పోతున్నాము. నాకు తెలుసున, చాలామంది శాసనసభ్యులు ఆ ఆశతో ముందుకు పోతున్నారు. ఏమయినా చేసినామనిపించాలని శ్రీ మౌలానాసాహెబుగారి ఆదుర్దాచూస్తే అర్థం అవుతుంది. "నేను శాసనసభ్యున్ని అయినాక యేమీ చేయలేదండి, ఉదయగిరి వెనుకబడి ఉంది" అంటారు దానికన్న వెనుకబడి ఉన్నారు ఆయన. శాసనసభ్యు లందరూ ఆ ఉత్సాహముతోనే ఉన్నారు. వారి సహకారం ఉంటే తప్పకుండా చేస్తాము. చేయాలనే మా ఆపేక్ష కూడా. After all as Sri Ramacharulu said Listory will judge us. తరువాత ఎవరైనా చంద్రశేఖరుడు వ్రాస్తే మనం ఏదయినా చేసామా, లేదా ఆయన వ్రాస్తాడు. We will do our duty. దేవుని స్మరించుకుని శక్తి వంచన లేకుండా పనిచేస్తాము. Let us do something for the coming generation. వారందరి సహకారం ఉండాలి. ఇలాంటప్పుడు కమ్యూనిస్టులు యిక్కడ లేకపోవడం నాకు మరీ విచారం రేపు వస్తారు కదా, ఏదో మరచిపోదాం. ఏదో కలమాదిరిగా వచ్చింది. వెళ్ళిపోయింది. కేరళలో ఏదో అయినదంటే యిక్కడ కావలసిన అవసరము లేదు మరొక పర్యాయము మహందరము సఖ్యతతో రాష్ట్రంలో మన కార్యక్రమాన్ని జయప్రదముగా జరిగించుకోవాలని ఆశిస్తూ గవర్నరుగారిని అభినందిస్తూ శ్రీ

సుబ్బారావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ సుబ్బరాజుగారు బలపరచిన దానిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుతూ శలవు పుచ్చుకుంటున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు : అధ్యక్షా, నేను తహశీల్దారుగారి విషయం 6 మాసాలుగా పై అధికారులకు తెలియజేసి instances యిచ్చి చెప్పిన తరువాతనే శాసనసభలో చెప్పాను. గత అయిదు సంవత్సరాలలో నేను ఎప్పుడూ శాసన సభలో అధికారుల మీద చెప్పలేదు. మితిమీరిన తరువాత, జిల్లా అధికారులు కూడా చర్య తీసుకొనని కారణంచేత చెప్పాను.

మిస్టర్ స్పీకర్ : నా opinion యిది. శాసనసభలోకి సభ్యులు వ్యక్తిగా అధికారి ప్రసక్తి తీసుకురాకూడదు. మంత్రులకు చెప్పుకోవాలి. మంత్రులు వినక పోతే అప్పుడైనా 'దుర్మార్గుడు' అని executive side న ఒక వ్యక్తిని గురించి చెప్పినా నేను ఊరుకున్నాను. It is not proper. ఒక officer లంచం తీసుకున్నాడంటే కలెక్టరు గారికో రెవిన్యూబోర్డు వారికో చెప్పాలి. There is nothing wrong in it.

సవరణలు ప్రతిపాదించిన వారెవరూ లేరు. అందుచేత సవరణలన్నీ వీగి పోయినట్లు ఎంచడమైనది. ఇక అసలు తీర్మానం vote కు పెడుతున్నాను.

Mr. Speaker: The question is:

"That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in this session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 27th July, 1959."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ : ఎల్లుండి సోమవారమునాడు ఉదయము 8-30 గంటలకు మనము కలుసుకుందాము. అప్పుడు flood relief మీద చర్చకు అంగీకరించాము.

(The House then adjourned.)